ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 02.04.2025 | సంపుటి : 11 సంచిక : 253 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
JANAMSAKSHI TV
జనంసాక్షి tv

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# హలో బీసీ.. చలో ఢిల్లీ..

నేడు జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల మహాధర్నా

## ఢిల్లీకి బయల్దేరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


### ఆయన వెంట పీసీసీ చీఫ్, మంత్రుల బృందం పయనం



- కేంద్ర మంత్రులు, జాతీయ పార్టీ నేతలను కలవనున్న రాష్ట్ర నేతలు
- బీసీ రిజర్వేషన్ల పెంపు చట్టానికి మద్దతు తెలపాలని విన్నపం
- 12 బీసీ సంఘాలతో పాటు హాజరుకానున్న అఖిలపక్ష పార్టీలు

హైదరాబాద్(జనంసాక్షి) విద్య, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ)కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే రెండు బిల్లులకు ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. వీటిని పార్లమెంట్లో ఆమోదించి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో మహాధర్నా చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. వారితో రాష్ట్ర మంత్రులు, బీసీ వర్గాలకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులు, ఎంపీల అఖిలపక్ష బృందం కూడా ఉంది. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర 12 బీసీ సంఘాలు

మిగతా 2లో..



జంతర్ మంతర్ వద్ద నిరసనలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మంత్రులు పొన్నం కొండా సురేఖ, ప్రభుత్వవిప్ ఆది శ్రీను, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు

# ఆ భూములు మావే..



**న్యాయపరంగా దక్కాయి • లేకుంటే ఆ 400 ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేవి**

కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజలు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయి

- ఇది ప్రభుత్వ,ప్రజల విజయం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- విద్యార్థుల ముసుగులో భారాస వ్యక్తుల అరాచకం: మంత్రి పొంగులేటి
- హెచ్‌సీయూ భూమి.. ఒక్క అడుగు కూడా ప్రభుత్వం తీసుకోదు : శ్రీధర్‌బాబు
- కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై మీడియా సమావేశంలో మంత్రుల వెల్లడి



హైదరాబాద్(జనంసాక్షి): అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో అడ్డగోలుగా వ్యవహరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని.. పదేళ్లు పాలించిన భారాస ఎలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. "హెచ్‌సీయూ నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి

మిగతా 2లో..

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై

## సీఎం సమీక్ష

మంత్రులతో చర్చించిన రేవంత్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చర్చించారు.

మిగతా 2లో..

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

నిరసనలకు దిగిన విద్యార్థులు

పలు పార్టీలు ఆందోళనల నేపథ్యంలో అధికారుల పటిష్ట భద్రత

వార్త 2లో

## సీఎం రేవంత్‌ది బుల్డోజర్ల పాలన..

దానికి హెచ్‌సీయూ భూముల వ్యవహారమే నిదర్శనం: కేటీఆర్

వార్త 2లో

కాంగ్రెస్ అరాచకానికి

## ఇది పరాకాష్ట

హెచ్‌సీయూ భూముల్లో ప్రభుత్వం విధ్వంసం

ఆ స్థలంపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి

కేంద్రమంత్రి బండిసంజయ్ వార్త 2లో

పార్లమెంట్‌లో 'హెచ్‌సీయూ' వివాదం ప్రస్తావించిన తెలంగాణ భాజపా ఎంపీలు

నేడు మావోయిస్టు నేత

## రేణుక అంత్యక్రియలు

కడివెండిలో విషాదఛాయలు

స్వగ్రామంలోనే అంత్యక్రియలు

విషణ్ణ వదనాలతో వీడ్కోలు పలకనున్న గ్రామస్తులు

**జనగామ(జనంసాక్షి):** మావోయిస్టు నాయకురాలు రేణుక అలియాస్ చైతు మృతితో జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో విషాదఛాయలు అలుముకున్నాయి. చత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన రేణుక అలియాస్ భాను అలియాస్ సరస్వత్రి అలియాస్ మిడ్కో మరణించిన విషయం విదితమే. సోమవారం ఉదయం పోలీసులకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో రేణుక మరణించారు. దీంతో ఆమె మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు కుటుంబ సభ్యులు హుటాహుటిన చత్తీస్‌గఢ్‌కు వెళ్లారు. నేడు కడవెండి గ్రామంలో ఉదయం 11 గంటలకు అంత్యక్రియలు జరుగుతాయని

మిగతా 2లో..



# టారీఫ్‌లపై తగ్గేదిలేదు

స్పష్టం చేసిన ట్రంప్ • నేటి నుంచి పలుదేశాలపై మోత

భారత్‌లపై ప్రతీకార సుంకాలకు సరైన సమయమిదే: వైట్‌హౌస్



**వాషింగ్టన్(జనంసాక్షి):** ప్రతీకార సుంకాల విధింపు వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కీలక ప్రకటన చేసే సమయంలో వాణిజ్య భాగస్వాముల పట్ల తాను మరింత దయతో వ్యవహరిస్తానని ప్రకటించారాయన. అయితే కచ్చితంగా ఎలాంటి పరస్పర సుంకాలు విధించబడ తాయనేది మాత్రం మంగళవారం రాత్రికల్లా లేదంటే బుధవారం పొద్దునే ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. జనవరిలో అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ట్రంప్ తన అధికారాన్ని ఇష్టానుసారం ఉపయోగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరిపే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాల విధింపు తప్పదని, ఆ నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండబోదని ట్రంప్ ప్రకటించారు. అయితే ట్రంప్ ప్రకటించిన ఆ ప్రతీకార టారిఫ్‌ల డెడ్‌లైన్ ఏప్రిల్ 2 దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి సంస్థల్లో గుబులు, గందరగోళం నెలకొన్నాయి. ఏయే రంగాలపై ఎంతెంత వేస్తారు, ఏయే రంగాలను వదిలేస్తారు అనే అంశా లపై చర్చ నడుస్తోంది. అయితే..తాజాగా.. "మీరు రెండు రోజుల్లో చూడబోతున్నారు.. మేం చాలా దయతో ఉంటాం" అని ఆయన

మిగతా 2లో..

## అమెరికా మాపై దాడి చేస్తే 'అణు'విధ్వంసమే..

ట్రంప్ హెచ్చరికలకు దీటుగా స్పందించిన ఇరాన్

**టెహ్రాన్(జనంసాక్షి):** అణ్వాయుధాల ఒప్పందం విషయంలో అమెరికా ఇరాన్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అగ్రరాజ్యం తమపై దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి

మిగతా 2లో..





కేంద్ర విధానాలతో

## దేశం అగాధంలోకి..

కేంద్ర ప్రభుత్వంపై సోనియా విమర్శలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రస్తుత ప్రభుత్వ మూడు అంశాల ఎజెండా విద్యా రంగంలో వినాశకరమైన పరిణామాలకు దారితీస్తోందని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ విమర్శించారు. సెంట్రలైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ అనే మూడు సి... లు దేశ విద్యా

మిగతా 2లో..

# రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

పేదల ఆత్మగౌరవం పెంచేలా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమం

ఇది సాహసోపేత నిర్ణయం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ఆదాయం సమకూరుస్తున్న సీఎంల ఫోటోలు చాలా పెట్టాలి

మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు మంత్రి కౌంటర్



**నల్లగొండ(జనంసాక్షి):** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు–, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో..

# త్వరలోనే భారత్‌కు వెళ్తా..

నా అంతరిక్ష అనుభవాలు అక్కడి ప్రజలతో పంచుకుంటా..

యాత్ర అనంతరం తొలిసారి మీడియా ముందుకు సునీతా విలియమ్స్

తమ మిషన్ విజయవంతం కావడంలో నాసా కృషి ఎనలేనిదని వ్యాఖ్య



**వాషింగ్టన్(జనంసాక్షి):** భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్‌లు దాదాపు 9 నెలల అనంతరం మార్చి 19న వారు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సుల్‌లో భూమిపై అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. వీరితో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు సైతం వాహకనౌకలో వచ్చారు. దీంతో వీరందరినీ నాసా సిబ్బంది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. 12 రోజుల అనంతరం తొలిసారి వారు బాహ్య ప్రపంచం ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సునీతా, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. తనకు ఇప్పుడు బాగానే ఉందని సునీతా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. అవకాశం వస్తే మళ్లీ స్టార్ లైనర్‌లో ఐఎస్‌ఎస్‌కు వెళ్తామని, అది చాలా సామర్థ్యం గల వాహకనౌక అని సునీతా అన్నారు. అయితే అందులో కొన్ని సాంకేతిక సమస్యలు ఉన్నాయని వాటిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మరో వ్యోమగామి విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్, నాసా కట్టుబడి ఉన్నందున స్టార్‌లైనర్‌లో ఏర్పడ్డ సమస్యలను పరిష్కస్తామని

మిగతా 2లో..



## చైనాలో ఎగిరే ట్యాక్సీలు..

డ్రాగన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..

**బీజింగ్(జనంసాక్షి):** ఎగిరే ట్యాక్సీల విషయంలో చైనా కీలక ముందడుగు వేసింది. పైలట్ అవసరం లేని ఫ్లయింగ్ ట్యాక్సీలను కమర్షియల్‌గా వినియోగించేందుకు అక్కడి సివిల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా అనుమతిచ్చింది. ఈహ్యాంగ్ హెూల్డింగ్స్, హెఫీహే ఎయిర్‌లైనస్ సంస్థలకు ఈ మేరకు ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అర్బన్ ఏరియాల్లో పర్యటక స్థలాల సందర్శనకు ప్రయాణికుల డ్రోన్లను వినియోగించుకునేందుకు అనుమతించినట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో పేర్కొంది. ఏదైనా కంపెనీ కార్యకలాపాలు ప్రారంభించాలంటే ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్

మిగతా 2లో..

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేందప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై

మిగతా 2లో..

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

బాణసంచా కర్మాగారంలో పేలుడు.. • 18మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు



**అహ్మదాబాద్(జనంసాక్షి):** గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బనస్కంతా జిల్లాలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మరణించారు. ఐదుగురికి గాయాలైనట్లు పోలీసులు

మిగతా 2లో..

లిఫ్ట్ ఇస్తానని నమ్మించి..

## జర్మనీ యువతిపై సామూహిక అత్యాచారం

దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఒక నిందితుడు అదుపులోకి

హైదరాబాద్‌లో ఘటన

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు

మిగతా 2లో..

# ఆ భూములు మావే..

అమ్ముకునేందుకు ప్రయత్నిస్తోందని ప్రచారం చేస్తున్నారు. 13-1-2024 వరకు ఈ 400 ఎకరాలు హెచ్‌సీయూ పరిధిలోనే ఉందని వర్సిటీ భావిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం ఉన్న సమయంలో ఈ 400 ఎకరాలను వర్సిటీ నుంచి తీసుకొని ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించారు. ఆ 400 ఎకరాలకు బదలాయింపుగా వర్సిటీకి ఆనుకొని మరోవైపు ఉన్న 397 ఎకరాలు వర్సిటీకి కేటాయించారు. దానికి సంబంధించి ఆనాడు రెవెన్యూ అధికారులు, వర్సిటీ యాజమాన్యం కలిసి సంతకం చేసిన రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. రాష్ట్ర ప్రజలు, వర్సిటీ విద్యార్థులకు ఈ విషయాలు తెలియాల్సిన అవసరం ఉంది. ఈ రికార్డులకు సంబంధించిన పత్రాలను మీడియాకు అందిస్తాం. ఈ అంశంలో కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజలు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయి""బదలాయింపులో భూమి దక్కించుకున్న వర్సిటీ బాగుంది. మరి ఓ ఫ్రాడ్ సంస్థకు కేటాయించిన ఆ 400 ఎకరాలు పరిస్థితి ఏంటి? అదంతా ప్రజల ఆస్తి. ప్రజలకే దక్కాలని ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 21-11-2006లో వైఎస్ఆర్ నాయకత్వంలో ప్రైవేటు సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపును రద్దు చేసింది. మాకు ఇప్పటికే గత ప్రభుత్వం రాసి ఇచ్చింది.. ఇప్పుడు మీరు రద్దు చేస్తే ఎలా అని ఆ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. ఇది ప్రజల ఆస్తి.. ప్రజలకే ఉండాలనే నిర్ణయంతో ఆనాటి నుంచి పోరాడుతూ వస్తున్నాం. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. పదేళ్ల భారాస పాలనలో ఏనాడూ ఆ భూములను వెనక్కి తెచ్చుకోవాలని ప్రయత్నాలు చేయలేదు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.వేల కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికే చెందేలా పోరాటం చేయాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. తెలంగాణ ప్రజల ఆస్తిని తిరిగి తెచ్చుకున్నాం. ఆ తర్వాతే టీజీఐఐసీ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఇది అభినందించాల్సిన విషయం" "ఈ 400 ఎకరాలను కాపాడి.. అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు లభించేలా ఒక కార్యాచరణ రూపొందించి ముందుకెళ్తున్నాం. హైటెక్ సిటీ, హైటెక్ సిటీ ఫేజ్-2, నాలెడ్జ్ సిటీ వంటి వాటి ద్వారానే ఉపాధి పెరిగింది. అదే విధంగా యువతకు భారీ ఉపాధి అవకాశాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అప్పట్లో ఈ భూములను గాలికొదిలేశారు.. ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు. హైదరాబాద్ అభివృద్ధి జరగాలి. సంపద సృష్టించాలి. ఉపాధి పెరగాలి. మేం పట్టించుకోకపోతే ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేది. 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయం.. రాష్ట్ర ప్రజల విజయం" అని భట్టి పేర్కొన్నారు.

### హెచ్‌సీయూ భూమి.. ఒక్క అడుగు కూడా ప్రభుత్వం తీసుకోదు: మంత్రి శ్రీధర్‌బాబు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు."వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తే.. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం""గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దు" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

### విద్యార్థుల ముసుగులో భారాస వ్యక్తుల అరాచకం: మంత్రి పొంగులేటి

హెచ్‌సీయూ భూఅంశంపై రాద్ధాంతం చేస్తోన్నవారికి హైరైజ్ బిల్డింగులకు అనుమతి ఇచ్చేటప్పుడు పర్యావరణం గుర్తుకురాలేదా? అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ భూముల్లోని జంతువులు, పక్షులకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. జంతువులు చనిపోయినట్లు సోషల్‌మీడియాలో చూపుతున్న చిత్రాలు పాతవని స్పష్టం చేశారు. "మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులే. అక్కడి బండరాళ్లు, చెరువులకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం. విద్యార్థుల ముసుగులో భారాస వ్యక్తులు అరాచకం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సీఎం రేవంత్ సమీక్ష

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో సీఎం సమీక్షించారు. ఈ అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి సాయంత్రం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వేసిన వ్యాజ్యాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందినది లేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్నారు.కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హెచ్‌సీయూని సందర్శించేందుకు బయల్దేరిన భాజపా నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. హెచ్‌సీయూ సందర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

## హలో బీసీ.. చలో ఢిల్లీ..

బీసీల పోరు గర్జన పేరుతో ఈ మహాధర్నాను నిర్వహించనున్నారు. ఈ మహాధర్నాకు రావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్, వామపక్షాలు, టీజేఎస్‌తోపాటు బీజేపీ నేతలను బీసీ సంఘాల ప్రతినిధులు ఆహ్వానించారు. దీంతో పలు పార్టీలలో బీసీ నాయకులు ఈ ధర్నాలో పాల్గొనేందుకు ఢిల్లీ బాట పట్టారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఏప్రిల్ 2, 3వ తేదీల్లో జాతీయ స్థాయి మద్దతును సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన లక్ష్యంగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే నేడు బీసీ సంఘాలు నిర్వహించనున్న మహా ధర్నాలో పాల్గొననున్నారు. అదేవిధంగా పార్లమెంట్‌లో నేడు వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనున్న సందర్భంగా తెలంగాణ ఎంపిలకు సిఎం రేవంత్‌రెడ్డి సంఘీభావం తెలిపే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మహాధర్నా అనంతరం కేంద్రమంత్రులు, జాతీయపార్టీ నేతలను కలిసి బిసి రిజర్వేషన్‌ల పెంపు చట్టానికి మద్ధతు తెలపాలని తెలంగాణ మంత్రుల బృందం విజ్ఞప్తి చేయనుంది. కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి బీసీ బిల్లులను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశంపై మద్దతు ఇవ్వాలని కోరే అవకాశం ఉంది.

## కేంద్ర విధానాలతో దేశం అగాథంలోకి..

విధానాన్ని శాసిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దంలో అధికారాన్ని కేంద్రీకరించడం, విద్యను వ్యాపారంగా చేయడం, పాఠ్యపుస్తకాలు, పాఠ్యాంశాలు మతతత్వం చేయడం వారికి తెలిసిన పక్రియ అని సోనియా విమర్శించారు. తాజాగా ఒక పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె దేశంలోని పలు అంశాలపై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గత 11 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వ పనితీరు కేంద్రీకరణ దిశగా సాగుతోందని, అత్యంత హానికరమైన పరిణామాలు విద్యా రంగంలోనే ఉన్నాయని సోనియా అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా మంత్రులతో కూడిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశం 2019 సెప్టెంబర్ నుండి ఇప్పటివరకూ జరుపలేదన్నారు.జాతీయ విద్యా విధానం 2020 అమలుపై రాష్ట్ర ప్రభుత్వాలతో కనీసం ఒక్కసారైనా చర్చలు జరిపారా అని ఆమె నిలదీశారు. విద్య కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి అంశమైనా కేంద్ర ప్రభుత్వం ఒంటరి పోకడలకు పోతోందని విమర్శించారు. విద్యావ్యవస్థ ద్వారా చిన్నారుల్లో విద్వేషాన్ని పెంచడమనే ఆరెస్సెస్, బీజేపీ సుదీర్ఘ కాంక్షను ఇప్పుడు నెరవేర్చుకుంటున్నారని ఆమె అన్నారు. మహాత్మా గాంధీ హత్యోదంతాన్ని, మొగలుల పాలనా విషయాలను పుస్తకాల నుంచి ఎందుకు తొలగించారన్నారు. తగిన నైపుణ్యాలు లేకపోయినా ప్రతిష్ఠాత్మక యూనివర్సిటీల్లో వారి సిద్ధాంతాలకు అనుగుణంగా ఉన్నవారికే కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని సోనియా ఆక్షేపించారు. విద్యావ్యవస్థపై సాగుతున్న ఈ మారణహోమం వెంటనే ఆగిపోవాలని సోనియా తన వ్యాసంలో కోరుకున్నారు.

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోకసభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోకసభ ముందుకు వక్ఫ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేందప్రభుత్వం 2024లో వక్ఫ బిల్లును లోకసభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోకసభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోకసభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోకసభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువుగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

వెల్లడించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీసా పారిశ్రామిక ప్రాంతంలోని ఓ కర్మాగారంలో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు (%దీశ్రీఖర్%) ధాటికి ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు, వారి కుటుంబసభ్యులు కూడా చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నారు. కొందరిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్యాక్టరీ యజమాని ప్రస్తుతం పరారీలో ఉన్నారని, అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

## జార్ఖండ్‌లో రెండు గూడ్స్ రైళ్ల ఢీ

### ముగ్గురు లోకో పైలట్లు మృతి

**రాంచీ(జనంసాక్షి):**జార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో మంగళవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో లోకో పైలెట్లు ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జరిగింది. ఫరక్కా నుంచి లాల్మాటియాకు వెళ్తున్న గూడ్స్ రైలు బర్హైట్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తర్వాత మంటలు చెలరేగి రెండు ఇంజిన్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో లోకో పైలెట్లు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు సిఐఎస్ఎఫ్ జవాన్లు సైతం గాయపడినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

## హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్(జనంసాక్షి):**కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

## రేవంత్‌ది బుల్డోజర్ల పాలన..

**హైదరాబాద్(జనంసాక్షి):**అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు.

## కాంగ్రెస్ అరాచకానికి ఇది పరాకాష్ట

**హైదరాబాద్(జనంసాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు.

**పార్లమెంట్‌లో 'హెచ్‌సీయూ' వివాదం**

హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని తెలంగాణ భాజపా ఎంపీలు పార్లమెంట్ ఉభయసభల్లో ప్రస్తావించారు. ఎంపీ లక్ష్మణ్ రాజ్యసభ జీరో అవర్‌లో ఈ విషయాన్ని లేవనెత్తారు.400 ఎకరాల హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం టీజీఐఐసీ ద్వారా భూముల అమ్మకానికి సిద్ధమైందని, విశ్వవిద్యాలయానికి కూటాయించిన భూములను కాపాడాలని కోరారు. యూనివర్సిటీకి కేటాయించిన భూములను మార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీలు కోరారు. ఇదే అంశంపై లోకసభ జీరో అవర్‌లోనూ తెలంగాణ ఎంపీలు లేవనెత్తారు.

## నేడు మావోయిస్టు నేత రేణుక అంత్యక్రియలు

వారి కుటుంబ సభ్యులు గుమ్మడవెల్లి సోమయ్య సార్, గుమ్మడవెల్లి లక్ష్మీ నరసయ్య తెలిపారు. రేణుక మరణవార్త విన్న కడవెండి గ్రామస్తులు కంటతడి పెట్టుకుంటున్నారు. ఆమెతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటున్నారు. ఉన్నత చదువులు చదివి విప్లవ బాట పట్టిన ఆమెలో ప్రశ్నించేతత్వం ఎక్కువని స్థానికులు చెబుతున్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

## చైనాలో ఎగిరే ట్యాక్సీలు..

తప్పనిసరి. టైప్ సర్టిఫికెట్, ప్రొడక్షన్ సర్టిఫికెట్, ఎయిర్ వర్తీనెస్ సర్టిఫికెట్ వంటి అనుమతులు అనంతరం ఈ సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు మార్గం సుగమం అయ్యింది. త్వరలోనే ఎయిర్ ట్యాక్సీలు రివ్వున గాల్లోకి ఎగరనున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ నెట్‌వర్క్ వంటి వాటితో పాటు తక్కువ ఎత్తులో ఎగిరే డ్రోన్లు, బ్లింప్స్ (గాలితో నిండిన బెలూన్లు), ఫ్లయింగ్ కార్లను చైనా ప్రమోట్ చేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత విస్తరించడంలో ఇది కూడా కీలక భూమిక పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం ఈ ఎయిర్‌ట్యాక్సీలకు సంబంధించి చైనా జర్నలిస్టు ఒకరు పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది.

## లిఫ్ట్ ఇస్తానని నమ్మించి.. జర్మనీ యువతిపై సామూహిక అత్యాచారం

సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

## టారీఫ్‌లపై తగ్గేదిలేదు..

వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది ఇప్పుడు. కొన్ని దేశా లకు ఊరట దక్కుతుందా? అనే చర్చ మొదలైంది. మరోవైపు టారిఫ్‌లపై బేరసారాలు చేసేందుకు అవకాశం దొరకవచ్చని, కొన్నాళ్లయినా సుంకాలు వాయిదా పడొచ్చేమోనని భారత్ ఇంతకాలం భావిస్తూ వచ్చింది. కానీ, సుంకాల ప్రకటన అనుకున్న తేదీకే ఉంటుందని ట్రంప్ చెప్పడంతో ఆ ఆశలు ఆవిరయ్యాయి. అయితే.. భారత్‌ను ఆయన ప్రత్యేక మిత్రపక్షంగా భావిస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో.. మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌కు ప్రత్యేక ఊరట ఏమైనా దక్కుతుందేమో చూడాలి. అయితే.. భారత ఎగుమతులపై ప్రతీకార టారిఫ్‌లు ఏ స్థాయిలో ఉండొచ్చంటే..పరస్పర సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపు ఉండదని వైట్‌హౌజ్ ప్రతినిధి కరోలిన్ లీవిట్ అంటున్నారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న సుంకాలను ప్రస్తావిస్తూ.. అన్యాయమైన వాణిజ్య పద్ధతులు నిలిపివేయాల్సిన అవసరం ఉందని లీవిట్ అభిప్రాయపడ్డారు.అమెరికన్ ఉత్పత్తుల దిగుమతులపై ఇతర దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని, అవరోధాలు ఏర్పరుస్తున్నాయనేది ట్రంప్ ఆరోపణ. దీని వల్ల 1 లక్ష కోట్ల డాలర్ల మేర వాణిజ్య లోటు ఉంటోందని, దీనితో అమెరికన్ పరిశ్రమలు, వర్కర్లపైనా ప్రతికూల ప్రభావం పడుతోందనేది ఆయన వాదన. అందుకే ప్రతీకార సుంకాల విధింపు తప్పదని అంటున్నారు.మరోవైపు ట్రంప్ నిర్ణయాలు అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారి తీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా చైనా, కెనడా, యూరోపియన్ యూనియన్ నుంచి ప్రతిఘటన తప్పదని అంటున్నారు. మరోవైపు.. ట్రంప్ సుంకాల ప్రకటన చేయకముందే ఆసక్తికర పరిణామం ఒకటి చోటు చేసుకుంది. టారిఫ్ వార్‌ను ఎదుర్కొనేందుకు ఆసియా దేశాలు ఒక అడుగు ముందుకు వేశాయి. దక్షిణ కొరియా-జపాన్-చైనా దేశాలు ప్రాంతీయ వాణిజ్యం ప్రోత్సాహం దిశగా ఒక ఒప్పందం కుదుర్చుకోవడం కోసం ఆదివారం చర్చలు జరిపాయి. భారత్‌పై ప్రతీకారానికి సమయమిదే: వైట్‌హౌస్ భారత్ సహా కీలక వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ప్రతీకార సుంకాలకు సిద్ధమైంది అగ్రరాజ్యం అమెరికా. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఇందులో ఎలాంటి మినహాయింపులు లేవని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు. తాజాగా దీనిపై వైట్‌హౌస్ మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ మాట్లాడారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ 100శాతం సుంకాలు వసూలు చేస్తోందని అన్నారు. ఇతర దేశాలు విధించే అధిక సుంకాల వల్ల అమెరికా ఉత్పత్తులను ఎగుమతి చేయడం అసాధ్యంగా మారుతోందని అన్నారు. అందుకే వాటిపై ప్రతీకార సుంకాలకు ఇదే సరైన సమయమని పేర్కొన్నారు. అమెరికాపై అత్యధిక సుంకాలు వసూలు చేస్తున్న దేశాల జాబితాను కరోలిన్ మీడియాకు చూపించారు. "దురదృష్టవశాత్తూ కొన్ని దేశాలు చాలా కాలంగా మమ్మల్ని టారిఫ్‌ల రూపంలో పీల్చేస్తున్నాయి. అవన్నీ అన్యాయమైన వాణిజ్య విధానాలు. అమెరికా డెయిరీ ఉత్పత్తులపై ఐరోపా సమాఖ్య 50శాతం సుంకాలు వసూలు చేస్తోంది. మా బియ్యంపై జపాన్ 700శాతం, యూఎస్ వ్యవసాయ ఉత్పత్తులపై భారత్ 100 శాతం, మా బటర్, చీజ్‌పై కెనడా 300 శాతం టారిఫ్ వసూలు చేస్తున్నాయి. వీటి వల్ల మా ఉత్పత్తులను ఆయా మార్కెట్లకు పంపించడం అసాధ్యంగా కన్పిస్తోంది. అమెరికన్ల వ్యాపారాలు దెబ్బతింటున్నాయి. అందుకే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు ఇదే సమయం అని భావిస్తున్నాం" అని ఆమె వివరించారు.

**భారత్‌పై ప్రతీకార టారిఫ్‌ల ప్రభావమెంత?**

వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా అధ్యక్షుడు చరిత్రాత్మక మార్పును తీసుకురాబోతున్నారని కరోలిన్ అన్నారు. అమెరికా ప్రజల క్షేమం కోరి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారని, బుధవారం (ఏప్రిల్ 2) నుంచి అమల్లోకి రాబోతున్నాయని తెలిపారు.

## త్వరలోనే భారత్‌కు వెళ్తా..

పేర్కొన్నారు.తమ మిషన్ విజయవంతం కావడానికి సహాయం చేసిన నాసా బృందాలకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. గతంలో తీసుకున్న శిక్షణ మమ్మల్ని ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి భూమిపైకి రావడంలో, పునరావాసం, కొత్త సవాళ్లకు సిద్ధకావడానికి ఎంతో సహాయం చేశాయన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్లు పరుగెత్తానని తెలిపారు. తాను మళ్లీ సాధరణంగా స్థితికి రావడానికి సహాయం చేసిన శిక్షకులకు సునీతా ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందామని పేర్కొన్నారు.ఇక ఐఎస్ఎస్‌లో ఉన్నప్పుడు తన ఆరోగ్యం గురించి చాలా మంది ఆందోళనకు గురైన విషయం తనకు తెలునన్నారు. అయితే తాము ఒక పెద్ద టీమ్ ప్రయత్నంలో భాగమై ఉన్నట్లు తెలిపారు. అంతరిక్షం నుంచి భూమిపైకి వచ్చాక శరీరంలో కొన్ని మార్పులు ఉంటాయని, అందుకు తగ్గట్లు కొన్ని సర్దుబాట్లు అవసరమన్నారు. అయితే తాము కోలుకోవడంలో సహాయ బృందాలు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాము భూమిపై దిగిన దగ్గర నుంచి బలాన్ని తిరిగి పొందడానికి సహాయ బృందాలు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.విల్మోర్ మాట్లాడుతూ.. మానవ అంతరిక్ష యానం దేశాలను ఒక్కతాటిపైకి తెస్తుందని అన్నారు. ఇక స్టార్‌లైనర్‌లో ఏర్పడిన సాంకేతిక సమస్యలు, హీలియం లీకేజీల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్న నాసా, బోయింగ్ టీమ్స్ నిబద్ధతను ఆయన కొనియాడారు. తమకు నాసాపై ఎంతో నమ్మకముందన్నారు. తాము సురక్షితంగా భూమిపైకి చేరడంలో నాసా నిబద్ధతకు సంబంధించి ఇదొక మైలురాయిగా వారు అభివర్ణించారు.గతేడాది జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ప్రణాళిక ప్రకారం వీరు 8 రోజులకే భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వారు అక్కడే చిక్కుకుపోయారు. ఇక వ్యోమగాములు లేకుండానే స్టార్‌లైనర్ కొన్నిరోజులకు భూమిపైకి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే ఉండిపోయారు. అనేక ప్రయత్నాల అనంతరం స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లో వారు ఐఎస్ఎస్ నుంచి సురక్షితంగా భూమిపైకి చేరుకున్నారు.

**అంతరిక్షం నుంచి భారత్ ఎలా కన్పించిందంటే..**

దాదాపు 9 నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయి ఇటీవల సురక్షితంగా పుడమిని చేరిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్ తాజాగా బాహ్య ప్రపంచంలోకి వచ్చారు.నాసా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వీరు.. రోదసిలో తమ అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి భారత్ ఎలా కన్పించిందని మీడియా అడిగిన ప్రశ్నకు సునీత బదులిచ్చారు. చాలా అద్భుతంగా కన్పించిందని తెలిపారు. అంతేకాదు.. త్వరలోనే భారత్‌కు వచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు."భారత్ చాలా అద్భుతంగా ఉంది. మేం హిమాలయాల మీద నుంచి వెళ్లిన ప్రతి సారీ.. ఆ మంచు కొండల అందాలను బుచ్ విల్మోర్ కెమెరాలో బంధించారు. తూర్పు వైపు నుంచి గుజరాత్, ముంబయి వంటి ప్రాంతాల మీదుగా వెళున్నప్పుడు.. తీరం వెంబడి ఉండే మత్స్యకారుల పడవలు మాకు సిగ్నల్‌లాగా పనిచేసేవి. ఇక మొత్తంగా భారత్ నాకు ఎలా కన్పించిందంటే.. పెద్ద నగరాల నుంచి లైట్ల నెట్‌వర్క్ చిన్న నగరాల మీదుగా వెళ్తున్నట్లు కన్పించేది. ఇక హిమాలయాలైతే అత్యద్భుతం" అని సునీతా విలియమ్స్ వివరించారు. ఇక, భారత్‌కు వచ్చే అవకాశాల గురించి ఆమె ప్రస్తావించారు.

## అమెరికా దాడి చేస్తే 'అణు'విధ్వంసమే..

ఉంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై ఖమేనీ సలహాదారుడు అలీ లారిజానీ కీలక వ్యాఖ్యలు చేశారు. అవసరమైతే తాము అణ్వాయుధాల వైపు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. "మేం అణ్వాయుధాల వైపు వెళ్లాలనుకోవడం లేదు. మీరు ఇరాన్ విషయంలో ఏదైనా తప్పు చేస్తే.. దేశాన్ని రక్షించుకోవాల్సిన అత్యవసర పరిస్థితుల్లో వాటిని వినియోగించడంపై దృష్టి పెట్టాల్సి వస్తుంది' అని ఆయన హెచ్చరించారు. ఇంతకు మించి తమకు వేరే అవకాశం లేదన్నారు.ఇరాన్ చుట్టూ ఉన్న ప్రాంతంలో అమెరికన్లకు కనీసం 10 స్థావరాలు.. 50,000 మంది సైనికులు ఉన్నారని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ సీనియర్ కమాండర్ జనరల్ అమిరాలి హాజీజాదే పేర్కొన్నారు. అద్దాలమేడలో కూర్చున్న అధికారులు తమపై రాళ్లు విసిరితే.. అవి తిరిగి వారి మేడలనే కూల్చేసే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి తమపై విమర్శలు చేసే ముందు అగ్రరాజ్యం మరోసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు.ఇరాన్-అమెరికా మధ్య గత కొన్ని రోజులుగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. హూతీ తిరుగుబాటుదారులకు అండగా నిలుస్తున్న టెహ్రాన్‌కు అగ్రరాజ్యం గట్టిగానే హెచ్చరికలు చేసింది. దీనికి ఇరాన్ స్పందిస్తూ.. తన కొత్త భూగర్భ క్షిపణి నగరానికి సంబంధించిన వీడియోను విడుదల చేసింది. ఇందులో ఖైబర్ షేకాన్స్, ఘద్రహస్, సెజ్జిల్స్, హాజ్ ఖాసీమ్స్, పవేహ్ ల్యాండ్ అటాక్ క్షిపణులు ఉన్నాయి. మరోవైపు, ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోసేలా.. అణు ఒప్పందం విషయంలో అగ్రరాజ్యం ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ తిరస్కరించారు. పరోక్ష చర్చలకు మాత్రం దారులు తెరిచే ఉన్నాయని అన్నారు.

# సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

# రంగారెడ్డి నాయకత్వానికి కేబినెట్‌లో అవకాశమివ్వండి

- కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిథ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్ ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## సింగరేణి సిఎంఓగా డాక్టర్ కిరణ్ రాజ్

**(ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా గోదావరిఖని ఏరియా ఆసుపత్రి లో అదనపు సిఎంఓ గా ఉన్న డాక్టర్ కిరణ్ రాజ్ ను యాజమాన్యం నియమించింది. మంగళవారం కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో సిఎంఓగా భాద్యతలు స్వీకరించారు. కిరణ్ రాజ్ పిల్లల వైద్య నిపుణులుగా ఉన్నారు. పని రాక్షసుడిగా ఆయనకు పేరు ఉన్నది. సౌమ్యుడు, అందరితో డౌన్ టు ఎర్త్ గా కలిసి పోయే మనిషిగా ఉంటారు. పట్టుదల, చిత్తశుద్ధి గల కిరణ్ రాజ్ నేతృత్వంలో సింగరేణి వైద్య విభాగం స్ట్రీమ్ లైన్ లోకి వస్తుందని, అవినీతి , అక్రమాల కు అడ్డుకట్ట పడుతుందని, నిజాయితి కి మారు పేరు అయిన సిఎండి ఐఆర్ఎస్ అధికారి ఎన్.బలరాం ఆశయాలకు, ఆకాంక్షలకు భంగం కలగకుండా సిఎంఓ కృషి ఉంటుందని కార్మికులు ఆశిస్తున్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలం ఆపాలి

- నిర్బంధానికి వ్యతిరేకంగానేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలకు సీపీఎం పిలుపు




**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూముల్ని వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేపట్టింది. ఈ రోజు సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు సౌత్, హైదరాబాదు సెంట్రల్ సిటీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. శాంతియుతంగా చేరుకున్న నాయకులు, విద్యార్ధులుపై పోలీసులు దురుసుగా ప్రవర్తించి, అరెస్టులు చేశారు. మహిళా కార్యకర్తల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. పార్టీ ఆధ్వర్యంలో హెచ్‌సీయు ముందు నిరసన కార్యక్రమం తెలియజేయడానికి వెళ్ళిన సీపీఐ(ఎం) నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేసారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జె వెంకటేష్, పి జయలక్ష్మి, ఆర్ ఆరుణజ్యోతి, బి ప్రసాద్, పి ఆశయ్య, ఉడత రవీందర్, అనగంటి వెంకటేష్, కోటా రమేష్, శోభన్‌నాయక్, కాడిగళ్ళ భాస్కర్, శోభన్, జి విఠల్, మీనా, శ్రావణ్‌కుమార్, కవిత, శశికళ, ప్రకాష్‌కారత్, కృష్ణ, జగదీష్, రుద్రకుమార్, స్టాలిన్, శంకర్, తదితరులను అరెస్టు చేశారు. రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లాలు, మండలాల్లో సీపీఐ(ఎం) నాయకులను, కార్యకర్తలు సుమారు 430 మందిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ, పోలీసుల దౌర్జన్యాన్ని వ్యతిరేకిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపును జయప్రదం చేయాలని ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని,వేలం ప్రక్రియను వ్యతిరేకిస్తున్న విద్యార్థుల మీద పెద్దఎత్తున నిర్బంధానికి పాల్పడుతున్నది. యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే చెందాలని, భవిష్యత్ తరాలకు అవసరమని ఆందోళన చేస్తుంటే వారి మీద అక్రమ కేసులు పెట్టి నవీన్ అనే ఎస్ఎఫ్ఐ విద్యార్థిని, మరో విద్యార్థిని జైలుకు పంపించారని, మిగతా విద్యార్థులను అరెస్టులు చేస్తున్నారని, క్లాసులు జరిగే పరిస్థితి లేదని, పోలీసులు లోపలికి వెళ్ళి అక్కడ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని తెలిపారు. 144 సెక్షన్ పెట్టి ఎలాంటి నిరసనలు తెలియజేయకుండా అడ్డుకుంటున్నారు. అక్కడ ఉన్న యూనివర్సిటీ భూములను, అడవులను బుల్డోజర్లను పంపి చదును చేస్తున్నారని, అక్కడ పక్షులు, జంతవులు నివాసం ఉంటున్నాయని, పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి నిర్బంధాల ద్వారా ఈ ఉద్యమాన్ని అణచివేస్తామనుకుంటే మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, అక్కడ 144 సెక్షన్, విద్యార్థుల మీద నమోదు చేసిన అక్రమ కేసులు రద్దు చేసుకోవాలని, రాష్ట్ర వ్యాపితంగా సీపీఐ(ఎం) నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసినటువంటి వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలతో పాటు, ఏడవ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం కొనసాగుతుందని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరసన చేస్తే కూడా తట్టుకోలేని పరిస్థితుల్లో పోలీస్ నిర్బంధాన్ని పెంచడం, అరెస్టులు చేయడం, అరాచకాలకు పాల్పడుతున్నది. ఈ చర్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు.



# రేవంత్‌లోనూ కెసిఆర్ అహంకారం

- భూముల అమ్మకంతోనే పాలన సాగిస్తారా?
- మండిపడ్డ ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**హైదరాబాద్, ఏప్రిల్1(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ భూ విక్రయ విధానంపై ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా సెంట్రల్ యూనివర్శిటీ భూముల అమ్మకంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిపాలన పరిస్థితులను చూస్తుంటే, కేసీఆర్ అహంకారం ఇప్పుడు రేవంత్ రెడ్డిలో కనిపిస్తోందని పాయల్ శంకర్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, నాడు ఎంపీగా ఉన్నప్పుడు 'ప్రభుత్వ భూములు అమ్మకూడదు' అని చెప్పిన రేవంత్ రెడ్డి, నేడు ఏ అధికారంతో భూములను అమ్ముతున్నారని అంటూ నిలదీశారు. వేల ఎకరాల భూములను నాడు కేసీఆర్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఇప్పుడు అదే విధానం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోం దని అన్నారు.. రాష్ట్రాన్ని విశ్వనగరంగా అభివృద్ధి చేయాలంటే భూములను అమ్మడం తప్పనిసరని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. ధరణి పేరుతో కేసీఆర్ భూ దోపిడీ చేశాడు. ఇప్పుడు భూమాత పేరుతో కాంగ్రెస్ భూ దందాకు తెరలేపుతోంది. యూనివర్శిటీ భూములు ప్రభుత్వానివే కాకపోతే, అవి ఎవరివి? విద్యా సంస్థలకు సంబంధించిన భూములను అమ్మకానికి పెట్టడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు. యూనివర్శిటి భూములపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని హెచ్‌సీయూ వెళ్లినప్పుడు పోలీసులు మమ్మల్ని నిర్బంధించడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా అణిచివేత పాలన సాగిస్తారా?' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్శిటీ భూముల అమ్మకంపై రాజ్యసభలో కూడా ప్రస్తావించాం. భూముల లెక్కలు బయటపెట్టే వరకు బీజేపీ పోరాటాన్ని కొనసాగిస్తుంది. ప్రభుత్వం వెంటనే ఈ భూముల విక్రయ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# హామీల అమలులో రేవంత్ విఫలం

- ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్1 (జనంసాక్షి) :** రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

# రాజకీయ లబ్ది కోసం లేనిపోని ఆరోపణలు

- ప్రభుత్వాన్ని అప్రతిష్ట చేసే యత్నాలు
- బిజెపి, బిఆర్ఎస్ ఉమ్మడిగా కుట్రలు
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శలు



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** ఎటువంటి పరిస్థితుల్లోనూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు నష్టం కలిగించే ప్రయత్నం చేయలేదని, భవిష్యత్తులో కూడా చేయబోరని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ప్రతీ విషయాన్ని రాజకీయం చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే కుట్ర బీజేపీ, బీఆర్ఎస్ కలసికట్టుగా చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటు-న్నారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. అభివృద్ధి చెందే రాష్ట్రంలో భూములు ఆదాయ వనరుగా మారాలని ప్రభుత్వం భావిస్తోందని, విద్యార్థులకు ఏమాత్రం నష్టం కలగకుండా ప్రభుత్వ విధానాలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పక్కన ఉన్న సర్వే నెంబర్ 25లో గల 400 ఎకరాల భూమిని సీఎం రేవంత్ రెడ్డి కోర్టులో పోరాటం చేసి సాధించారని అద్దంకి దయాకర్ తెలిపారు. చట్టాలను గౌరవిస్తూ, న్యాయపరమైన మార్గంలోనే భూమిని రాబట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందని చెప్పారు. ఈ భూమిని అభివృద్ధి చేసి రాష్ట్రానికి ఆదాయం తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్, కేటీఆర్ ఈ భూములను వేలం వేసి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించాలని చూశారని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిందని అద్దంకి దయాకర్ గుర్తుచేశారు. అందువల్లే ఈ భూమి ఇప్పటికి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, విద్యార్థులకు నష్టం కలగకుండా రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటు-న్నారని తెలిపారు. 1970లలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఐఈ÷ఖ కోసం 2500 ఎకరాల భూమిని కేటాయించారని అద్దంకి దయాకర్ తెలిపారు. కానీ ఇప్పుడు కొన్ని రాజకీయ పార్టీలు విద్యార్థుల భావోద్వేగాలను రెచ్చగొట్టి తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ విషయాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూస్తున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. విద్యార్థులను సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రభుత్వంపై నెగటివ్ ప్రచారం చేయడమే వారి లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు బ్యాక్‌గ్రౌండ్‌లో జేసీబీలు, వన్యప్రాణులు ఉన్నట్లు- సోషల్ మీడియాలో కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.

# ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** జీవితంలో అనుకున్నది సాధించలేకపోయాను.. ప్రేమలో విఫలమయ్యాను.. నా చావుకు ఎవరు బాధ్యులు కాదంటూ.. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్టేషన్ ఎస్ఐ రూప తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట పట్టణం ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన ఉప్పరపల్లి మహేందర్ (25) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అతడు కేపీహెచ్‌బీ కాలనీ అడ్డగుట్టలో ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఉద్యోగానికి రాజీనామా చేసిన అతను.. పండగకు ఊరెళ్లకుండా అక్కడే ఉండిపోయాడు. సోమవారం హాస్టల్ గది నుంచి బయటికి రాకుండా తలుపులు వేసుకోవడంతో.. అనుమానం వచ్చిన హాస్టల్ నిర్వాహకులు పరిశీలించేసరికి మహేందర్ తాడుతో ఫ్యాన్ కు ఉరేసుకొని కనిపించాడు. హాస్టల్ నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా అక్కడ సూసైడ్ నోట్ లభించింది. మహేందర్ ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించిన పోలీసులు.. మృతదేహాన్ని గాంధీ వైద్యశాలకు తరలించారు.

# చిన్నారి గుండెకు కేటీఆర్ భరోసా.. ఆపరేషన్‌కు సాయం..



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** ఓ పేదింటి బిడ్డ గుండె ఆపరేషన్‌కు సాయం అందించి పేద తల్లిదండ్రులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసాగా నిలిచారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపెల్లికి చెందిన ముక్క బాలరాజు- కల్పనా దంపతులకు భరత్ కుమార్ (5 నెలలు) కుమారుడు జన్మించగా పుట్టుకతోనే బాలుడికి గుండెకు రంధ్రం ఉందని అది చిన్నగా ఉందని మందులతో తగ్గుతుందని వైద్యులు తెలిపారు. మూడు నెలల వయసు వచ్చేసరికి రంధ్రం తగ్గకపోగా సమస్య పెద్దదై శ్వాస ఇబ్బంది ఏర్పడింది. దీంతో గత నెల 7 న హైదరాబాదులోని రెయిన్ బో హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యులు ఆపరేషన్ కోసం రూ. 8 లక్షలు అవుతుందని చెప్పడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇదే సమయంలో బాలుడి తల్లికి బంధువైన అల్మాస్పూర్ కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ములిగే ప్రమోద్ కు తమ పరిస్థితిని తెలిపింది.వెంటనే ప్రమోద్ సదరు సమాచారాన్ని ఎమ్మెల్యే కేటీఆర్‌కు సమాచారాన్ని గత నెల 9న వాట్సాప్ ద్వారా అందజేశాడు. వెంటనే స్పందించిన కేటీఆర్ బాలుడి ఆపరేషన్‌కు సాయం అందించే ఏర్పాటు చేశాడు. బాలుడి ఆపరేషన్ పూర్తవడంతో ఇటీవల బాలుడి కుటుంబం స్వగ్రామం అక్కపెల్లికి చేరుకున్నారు. తమ కుమారుడు ఆపరేషన్ చేయించేందుకు సాయం అందించిన కేటీఆర్‌ను ఎప్పటికీ మరిచిపోలేమని బాలుడి తల్లిదండ్రులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
2 ఏప్రిల్ 2025
తెలంగాణ

# మావోయిస్టులు అమరులవుతున్నారు?

### కాల్పుల్లో గాయపడటం, పట్టుబడటం లేదా లొంగిపోవడం కనిపించడం లేదు ఎందుకు?



ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మృతుల సంఖ్య మీడియాలో వచ్చే వార్తల్లో చూస్తున్నాం. కుంబింగ్ ఆపరేషన్‌లలో మావోయిస్టులు గాయపడరు, లొంగిపోరు లేదా పోలీసు– సైనిక బలగాలు అదుపులోకి తీసుకోరు. వారు నేరుగా మరణిస్తారంతే. వినడానికి విచిత్రంగా లేదు. మీడియాలో వచ్చే ఈ వార్తలు ఎప్పుడూ ఒకే మూసలో ఉంటాయి. "విశ్వస నీయ సమాచారం అందడంతో భద్రతా బలగాలు మావోయిస్టులు ఉన్న ప్రాంతానికి చేరుకున్నాయి. మావోయిస్టులు కాల్పులు జరపడంతో బలగాలు ఎదురు కాల్పులు జరిపాయి. "ఈ కాల్పులలో ఒకరిద్దరు కానిస్టేబుళ్లో, జవానులో లేక ఒక ఎస్ఐ లేక మేజరో గాయపడ్డారనో వార్తతో పాటు ఈ సంఖ్య నలుగురి నుండి ఇరవై మంది వరకు ఉండొచ్చని మీడియా తెలుపు తుంది. ఎన్‌కౌంటర్ జరిగిన తీరు, బలగాల కథనంలో వాస్తవాలు తెలుసు కోవడానికి అడవుల్లోని సంఘటనా స్థలానికి వెళ్లనక్కర్లేదు. పడక్కుర్చీ వ్యూహకర్తలకు అయినా, మీడియా వ్యాఖ్యానాలకయినా నిజం ఏమిటో తెలుసు. బలగాలు చేపట్టిన ఆపరేషన్ మావోయిస్టులను కాల్చి చంపడానికి ఉద్దేశించినదే తప్ప వారిని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించడానికి ఉద్దేశించినవి కావు అనేది బహిరంగ సత్యమే. బలగాలు జరిపిన కాల్పులలో మావోయిస్టులు మరణించడం ద్వారా అమరత్వం అందుకోవాలని తహతహలాడిపోవడానికి వాళ్లేం 'ఫిదయీ'లూ కాదు. శ్రీలంకలోని 'తమిళ ఈలం టైగర్లు' వంటి వారూ కాదు.

ప్రభుత్వం మావోయిస్టు నాయకుల తలలకు రివార్డు ప్రకటిస్తుంది. వారికి రక్షణగా ఉన్న బృందం మాత్రమే చివరి మనిషి, చివరి తుపాకి గుండు వరకు పోరాడాలనే సూత్రాన్ని ఆచరిస్తారు. అలాంటి సీనియర్ నాయకులు వేర్వేరు కారణాలతో చట్టం ముందు లొంగిపోయిన సందర్భాలూ మనం చూశాము. ఇలాంటి నేపథ్యంలో ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్‌కౌంటర్లు అన్నింటా మావోయిస్టు దళ సభ్యులు మృతి చెందడమే తప్ప, పట్టి బంధించినట్లో, గాయపడినట్లో, వారంతట వారే లొంగిపోయినట్లో ఎక్కడా సమాచారం ఉండడం లేదు. గాయపడిన వారికి తగిన వైద్య సదుపాయాలు అందించడం కనీస మానవత్వం కదా. రాజ్యం ఎంత హింసకు పాల్పడుతున్నా జనాన్ని నమ్మించడం కోసమైనా ఇలాంటి ఒకటి, రెండు సంఘటనలను ప్రచారంలో పెట్టిన దాఖలా కూడా లేదు.

'2023 డిసెంబరు నెలలో జరిగిన శాసనసభ ఎన్నికలలో ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఒక సంవత్సరకాలంలోనే 380 మంది నక్సలైట్లను హతమార్చినట్లుగా' కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటులో ప్రకటించారు. సున్నితంగా చెప్పుకోవాలంటే మావోయిస్టుల సంస్థాగత బలంతో పోల్చి చూస్తే ఈ మరణాల సంఖ్య చాలా ఎక్కువ. అమిత్ షా ప్రకటించిన సంఖ్యలో గాయపడిన ఆదివాసుల సంఖ్య వివరాలు లేకపోవడం గమనార్హం. ఇదంతా చూస్తుంటే భద్రతా బలగాలు నైతిక న్యాయ మార్గాన్ని ఉల్లంఘిస్తున్నాయా అనే ప్రశ్న ఎదురవక మానదు.

**నైతిక, న్యాయ మార్గం..**

మధ్య భారతదేశంలో నెలకొన్నది సైనిక ఘర్షణ కాదు. కాబట్టి అంతర్జాతీయ మానవతా చట్టం(ఐహెచ్ఎల్) ఇక్కడ వర్తించదని ఎవరైనా వాదించవచ్చు. వాస్తవానికి ఒకరకంగా చెప్పుకోవాలంటే తిరుగుబాటు పరిస్థితులు ఉన్నాయి. అయితే, ఐహెచ్ఎల్ మార్గదర్శకాలు వర్తించాలంటే మధ్య భారతదేశంలో నెలకొన్న పరిస్థితులు రెండు ప్రమాణాలకు లోబడి ఉండాలి. ఒకటి తీవ్రత, రెండవది సాయుధ గ్రూపులు ఘర్షణతో భాగస్వామిగా ఉండడు. ఐహెచ్ఎల్ మార్గదర్శకాలు వర్తించవు అనుకున్నా అంతర్జాతీయ స్వభావంలేని ఘర్షణలు నెలకొని ఉన్న పరిస్థితులలో జెనీవా కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 3 వర్తిస్తుంది. మన దేశం ఈ ఒప్పందం మీద సంతకాలు కూడా చేసింది. ఆ ఆర్టికల్ ఏం చెబుతుందంటే..

1. గాయపడిన మూలంగానో, నిర్బంధంలోకి తీసుకున్న మూలంగానో ఏ వ్యక్తి అయినా ఘర్షణలో క్రియాశీల పాత్ర పోషించని పరిస్థితులలో ఉంటే అతని పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. అలాంటి వ్యక్తుల పట్ల ఎక్కడైనా, ఎప్పుడైన ఈ దిగువ పేర్కొన్న రీతిలో చర్యలు తీసుకోవడం నిషేధం.
(అ) అటువంటి వ్యక్తిపట్ల, అతని ప్రాణుల పట్ల ఎలాంటి హింసకు పాల్పడరాదు. ముఖ్యంగా ఏ రకంగానూ హత్యకు పాల్పడరాదు.
(ఈ) శిక్షలు విధించి ఉరితియ్యడం తదితర మార్గాల ద్వారా ప్రాణాలు హరించరాదు.
2. గాయపడి, అనారోగ్యంతో ఉన్నవారిని తీసుకువెళ్లి వైద్య సేవలు అందేలా చూడాలి.

ఒప్పంద చట్టాలు వర్తిస్తాయా లేదా అన్నదానితో సంబంధం లేకుండా సంప్రదాయ రీతిలో మానవతా దృక్పథంతో వ్యవహరించడం అవసరం. ఇది అనుల్లంఘనీయ నియమం. "ఇది సాధారణ పౌరులందరికీ వర్తిస్తుంది. ఘర్షణలతో ప్రత్యక్షంగా భాగస్వాములు కాని వారితో పాటు, ఘర్షణలో క్రియాశీల పాత్ర పోషించలేని నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. అధికార శక్తులు ఈ మౌళిక గ్యారంటీని అమలు చెయ్యాలి". ఎమర్జెన్సీ కాలంలో అయినా సరే, దేశం విపత్తును ఎదురుకొం టున్న సమయంలో కూడా ఈ సూత్రాలు అనుల్లంఘనీయాలు. భారతదేశం, అంతర్జాతీయ మానవతా చట్టానికి(ఐహెచ్ఎల్)లోబడి దేశీయ చట్టాలు ఉండేలా చూసుకుంటానని ప్రమాణం చేసింది. సదరు ఒప్పందం లోని ఆర్టికల్ 1 ప్రకారం 'ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఒప్పందాన్ని గౌరవించడా నికి ఉభయ పక్షాలు కట్టుబడి ఉండాలి'. కాబట్టి దేశీయ చట్టాలు హత్యలకు, మానవ హక్కులకు రెండింటికీ వర్తిస్తాయి. సాయుధ ప్రమాదం కానీ తిరుగుబాటుదారులను హతమార్చడం ఏ విధంగానూ అనుమతించదగినది కాదు.ప్రస్తుతం మధ్య భారతదేశంలో కొనసాగుతున్న 'శత్రుసంహార పరంప రలో' గాయపడినవారి, బందీలుగా చిక్కిన వారి వివరాలు వెల్లడించకపోవ డం ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం ఇందుకు జవాబుదారితనం వహించాలి.

**ఫలితాలు చూపాలనే ఒత్తిడి.. చట్టాన్ని చాపచుట్టేస్తుంది..**

అధికార స్థాయిలో సాధ్యమైనంత త్వరగా ఈ 'ఆపరేషన్'ను ముగించాలనే తొందరపాటు నెలకొని ఉన్నది. "నేను బాధ్యతాయుతంగా ఈ సభకు విన్నవించేది ఏంటంటే 2026 మార్చి 21 నాటికి దేశంలో నక్సలిజాన్ని సమూలంగా పెకలించివేస్తాం." అని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో ప్రకటించారు. ఆ గడవు నాటికి ముంచుకు వస్తున్న ఎన్నికలు జాతీయస్థాయిలో గానీ రాష్ట్రాల స్థాయిలోగాని ఏమీ లేవు. అయినా కేంద్ర హోంమంత్రి ఒక 'డెడ్ లైన్' ప్రకటించేశారు. '2026 మార్చి 21 అని గడవు ప్రకటించడం వెనుక ప్రత్యేకమైన సందర్భం ఏమన్నా ఉందా' అని ఈ మధ్య జరిగిన ఇంటర్వ్యూలో అమిత్‌షాను ప్రశ్నించారు. దానికి ఆయన 'కేవలం నమ్మకాలతో, విశ్వాసాలతో నక్సలిజాన్ని నిర్మూలించలేం. ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసిన పని' ఆధారంగా నేను ఆ ప్రకటన చేశాను అని సమాధానం చెప్పారు. పూర్తి చేసిన 'పని'ని– 'తుడిచిపెట్టు, పట్టు సాధించు, నిర్మించు' అని మూడు ముక్కల వ్యూహంగా చాలా తేలిగ్గా వివరించారు. ఆపరేషన్ ఉధృతం చెయ్యడం, కాగితం మీద పడ్డ సిరా చుక్కలా వ్యాపిస్తూ (నక్సల్స్) స్థావరాలను స్వాధీనం చేసుకోవడం(నక్సల్స్‌కు) నిధులు అంద కుండా బిగపట్టడం,(నక్సల్స్, ప్రభావిత ప్రాంతాల్లో) అభివృద్ధికి పట్టం కట్టడం ఇదీ కేంద్రప్రభుత్వ నాలుగు అంచెల వ్యూహం అని పేర్కొన్నారు.

అమిత్ షా పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను బట్టి ఈ నాలుగంచెల వ్యూహం ద్వారా 2026 మార్చి 21 నాటికి దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడానికి కేంద్రప్రభుత్వం కంకణబద్ధురాలై ఉన్నది అని భావించాలి. మొదటి వ్యూహం లో భాగంగా ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాల మీద తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉందని మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. షా మాటల్లోనే చెప్పుకోవాలంటే "ఎవరైతే చేత తుపాకి బట్టి హింసకు బాధ్యులు అయ్యారో వారి మీద నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవాలి. అందుకే మేం భారీ ఎత్తున బలగాలను వినియోగిస్తున్నాం" 2018, 2019 సంవత్సరాలలో కశ్మీర్‌లో చేపట్టిన సైనిక చర్య మూలంగా లొంగిపోయిన ఉగ్రవాదుల సంఖ్య సున్నాగా ఉండడానికి కారణం ఏమిటని ప్రశ్నించినపుడు ఆ ఆపరేషన్ బాధ్యుడిగా ఉన్న సైనిక జనరల్ ఇచ్చిన సమాధానానికి సరిపోలుతా ఉన్నది షా ప్రకటన భారీ ఎత్తున బలగాలను వినియోగించడం అంటే సర్వసాధారణంగా 'అవసరమైన కనీస బలప్రయోగం' చెయ్యడమా లేక 'బలగాలను గరిష్ఠ స్థాయిలో వినియోగించడమా?'

"రెడ్ కారిడార్ (నక్సల్ ప్రభావిత ప్రాంతాల సమాహారం) దేశ భద్రతకు ప్రమాదకరంగా తయారయ్యింది"అని మన్మోహన్ సింగ్ తన ప్రధాని పదవీకాలంలో 'అతి'తో కూడిన ప్రకటనతో కేంద్ర సాయుధ బలగాలకు రంగంలో కాలుమోపడానికి అవకాశం దక్కింది. అయితే 'హింస' గరిష్ఠ స్థాయిలో ఉండడంతో సైన్యం ఈ 'ఆపరేషన్ల'కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా మోహరించిన కేంద్ర సాయుధ బలగాలు కశ్మీర్లో తీవ్ర అణిచివేతకు పాల్పడిన 'రాష్ట్రీయ రైఫిల్స్'కి మాదిరే 'మానవ హక్కుల'ను ఏ మాత్రం లెక్కచెయ్యడం లేదు. ,ఇది ఇప్పటితో, ఇక్కడితో ఆగేదిగా కాదు. ప్రతి ఉగ్రవాది మరణానికి(హత్యకు) నగదు ప్రోత్సాహకాలు ప్రకటించడం మూలంగా విపరీత పోకడలు చోటు చేసుకున్న కారణంగా సైన్యం ఈ పద్ధతికి స్వస్థి పలికింది. అయితే ప్రస్తుతం కేంద్ర సాయుధ బలగాలు. ఖాకీయూనిఫాంతో కలిసి అదే పద్ధతికి తిరిగి ఊపిరులూ దాయి. ఈ 'ఆపరేషన్'లో స్థానిక బలగాల పాత్ర ఎక్కువగా ఉండడంతో నైతిక నియమావళిని సరకు చెయ్యడం లేదనే భావన కలుగుతున్నది. కావాల్సినంత స్వేచ్ఛ ఇవ్వడంతో 'మృత్యు' కౌంటర్ పని జోరుగా సాగుతున్న ది అత్యున్నతాధికారులు బరిలో ముందు ఉండకపోవడం అనే బలహీనత మూలంగా దళాలను హతమార్చే పని నిరాటంకంగా సాగుతున్నది.

నేను మిలిటరీ అకాడమీలో పనిచేస్తున్నప్పుడు శిక్షణా శిబిరానికి కమాండర్‌గా పనిచేసిన బసంత్ పొన్వర్ ఛత్తీస్‌గడ్ పోలీసు బలగాల్లో అనేక తరాలకు శిక్షణ ఇచ్చాడు. ఆయన ఏనాడూ ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేదు, ఇవ్వరు కూడా. మాకు కమాండో శిక్షణ ఇచ్చిన 'రెజిమెంట్ లెజెండ్గా' పేరొందిన సంతోష్ కురూప్ కూడా మహారాష్ట్ర పోలీసులకు కమాండో శిక్షణ ఇచ్చిన వివిధ సందర్భాలలో కూడా ఏనాడూ ఇలాంటి పాఠాలు నేర్పలేదు.

స్వేచ్ఛకు జాగరూకతకు మూల్యం..

ఈ సైనిక చర్యలో క్రింది స్థాయి నుండి అమిత్ షా వరకు గుర్తుంచుకోవా ల్సిన అంశం ఏమిటంటే నిభాయించుకోవాలనే తత్వాన్ని పూర్తిగా వదిలేసిన ఈ 'ఎత్తుగడలు మానవ హక్కులకు తీరని నష్టాన్ని కలిగిస్తాయి. జిల్లా రిజర్వ్ గార్డుల పేరిట స్థానికులను ఈ ఆపరేషన్లో ముందు వరుసలో నిలబెట్టే ఎత్తుగడలను అమిత్ షా శ్లాఘిస్తున్నాడు. కానీ ఇది ఆదివాసీ ప్రజానీకాన్ని ఎంత సంకటంలోకి నెడుతుందో ఆయన గమనింపులో ఉన్నట్లు లేదు. కశ్మీర్లో తీవ్రవాదాన్ని ఎదుర్కోవడానికి 'ఇక్వాన్'లను ఎలా వాడుకున్నది, దాని పర్యవసానాలు ఏమిటో మననం చేసుకోవాలి. అపారమైన ఖనిజ, లవణ నిక్షేపాలు ఉన్న ఆదివాసీ నివాసిత ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా, సాధ్యమైనంత త్వరగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలనే అప్రకటిత లక్ష్యం బహుశా అమిత్ షాను ఈ అనైతిక చర్యలకు ప్రేరేపిస్తూ ఉండవచ్చు. 'రాజ్యం ఈ యుద్ధాన్ని గెలుస్తున్నది' అనే వార్తా శీర్షికలు అమిత్ షాకు అమితానం దాన్ని కలిగించవచ్చు. కానీ ఈ యుద్ధం ఎవరికోసం, ఎవరి మీద సాగిస్తు న్నారు, ఎలా గెలుపు వరిస్తుందనే ప్రశ్నలు ఆలోచనాపరుల నుండి ఎదురవక తప్పదు.ఇవ్వాళ్టి వంతు నిస్సహాయులైన ఆదివాసులది కావచ్చు. రేపు ఇదే భద్రతా బలగాలు ఎవరి మీదయినా ఇలానే విరుచుకుపడొచ్చు. ఇచ్చిన పనిపూర్తి చెయ్యడం, లెక్కా జమాలేనితనం, చట్టపరమైన చర్యల నుండి రక్షణ ఉన్న బలగాలకు అడ్డూ అదుపూ ఏముంటుంది? తస్మాత్ జాగ్రత్త..

**- అలీ అహ్మద్**

అనువాదం: కె సత్యరంజన్



# అమెరికాపై ఇరాన్ కన్నెర్ర!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై ఇరాన్ అధ్యక్షుడు కామేని కన్నెర్ర చేశారు. తాను చెప్పినట్టు వినాలనే విధంగా ఇరాన్ పై ఆజమాయిషి అమెరికా చేస్తే తాము వారితో చర్చించే ప్రసక్తి లేదని స్పష్టం చేయడం జరిగింది. ఇరాన్ ను బ్లాక్ మెయిల్ చేసే విధంగా ట్రంపు వ్యవహారం ఉండడంతో ఇరాన్ ససేమిరా అంటున్నది. ట్రంపు తాను చెప్పినట్టు వినకుంటే మొత్తం ప్రపంచ మ్యాప్ నుంచే ఇరాన్ ను మాయం చేస్తానని ఇటీవల ఒకసారి పేర్కొన్న విషయం విధితమే. ఒక ఇరాన్నే కాదు, మొత్తం యూరోప్ ను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి ప్రస్తుతం ఉంది.

**ఇండియా చైనాతో కలిసి ఉంటే!**

చైనాతో ప్రస్తుతం భారతదేశం వ్యాపార వ్యవహారంలో కొంత గతం కంటే ఎక్కువగానే కలిసిమెలిసి ఉండడం కూడా అమెరికాకు నచ్చడం లేదు. మరోవైపు రష్యాను కూడా బెదిరించే పరిస్థితి వచ్చింది. ఆయిల్ కొనుగోలు రష్యా నుంచి కాకుండా నేరుగా అమెరికా నుంచి కొనుగోలు చేయాలని లోపాయి కారిగా ఇండియాను ట్రంప్ బెదిరించే పరిస్థితి వచ్చింది. 88% ఆయిల్ ను బయట నుంచి ఇండియా కొనుగోలు చేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకుని ట్రంప్ ఎప్పుడు ఇండియాను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అన్నీ దేశాలమీద ప్రతీకార సుంకాలు వేయడానికి సిద్ధం అవుతున్నారు. ఏప్రిల్ 2న మరింత రంగు రెచ్చిపోయే పరిస్థితి కనిపిస్తున్నది. రష్యా పైన 25 నుంచి 50% సుంకం వేయడానికి వెనుకాడ బోమని ఇప్పటికే ట్రంప్ పేర్కొనడం జరిగింది.

**ఇరాన్ అణు సంపత్తిపైన ట్రంప్**

అణు సంపత్తిపై కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆధిపత్యంను చెలాయించే పరిస్థితి ఏర్ప డింది. దీంతో ఇరాన్ ఎట్టి పరిస్థితులలో అమెరికాకు లొంగీ ఉండేది లేదని స్పష్టం చేయడం జరిగిం ది. చర్చలు జరిగినా సమాన స్థాయిలో ఉండాలని ఇరాన్ భావిస్తున్నది. అటు ఇజ్రాయిల్ ప్రధాన మంత్రిపై ఏకపక్ష యుద్ధాన్ని ఆపే పరిస్థితిలో లేడు, ఉక్రైన్– రష్యా యుద్ధం పరిస్థితి అలాగే ఉంది.

**మౌనంగా భారత్ :**

భారతదేశం ఇప్పటివరకు అమెరికాకు సంబంధించి ఎలాంటి ప్రకటన చేయలేదు. చైనాతో ఇటీవల వ్యాపార సంబంధాలను పెంచుకుంటున్న విషయాన్ని గమనించిన అమెరికా అంతర్గతంగా భారతదేశంలో బెదిరింపులను జారీ చేస్తున్నది. ఈ పరిస్థితుల నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎలా బయటపడతారు అనేది ఇంకా తేలలేదు. రోజు రోజుకు అమెరికా హెచ్చరికలు అధ్యక్షుడి పోకిరి చర్యలు మితిమీరిపోతున్నాయి. ప్రపంచం మొత్తానికి తానే తానేషా గా ట్రంప్ భావిస్తున్నాడు. తాను చెప్పిందే వేదం అనే పరిస్థితి నెలకొని ఉన్నది.

**నిరుద్యోగుల్లో ఆందోళన**

ఒకవైపు అమెరికాలో ఉంటున్న భారతీయులతో పాటు ఇతర దేశాల పౌరులపై ఒత్తిళ్లు తీసుకురావడం మరోవైపు చదువుకోడానికి వచ్చిన విద్యార్థులను ఆయా దేశాలకు తిరిగి పంపడానికి ప్రయత్నాలు చేయడం, ఇప్పటికే అక్రమంగా అమెరికాలో ఉంటున్నారని వేలాది మందిని ఆయా దేశాలకు వాపస్ పంపిస్తున్నారు. భారతదేశానికి చెందిన వారిని అయితే అవమానాలకు గురి చేస్తూ చేతులకు, కాళ్లకు, గొలుసులు, బేడీలు వేసి పంపిస్తున్నారు. ఇదంతా కూడా మన ప్రధానమంత్రి ,విదేశాంగ మంత్రి అందరూ చోద్యం చూడడం తప్ప దీనిపై నోరు మెదపడం లేదు. కనీసం ఇలా ఇలా చేస్తారని ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన పాపాన పోవడం లేదు. దేశంలోని నిరుద్యోగుల్లో ఇప్పటికే ఎంతో అసంతృప్తి రాజుకునే పరిస్థితి ఉన్నది.వీరికి తోడు విదేశాల నుంచి ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని వాపస్ పంపడం అది కూడా ఒక పెద్ద భారం అయిపోయింది. ఉన్నవాళ్లకే గతి లేదు విదేశాల నుంచి వెళ్లి వాపస్ వచ్చినవారికి హామీలు ఇచ్చే పరిస్థితి కేంద్రానికి లేదు. దీంతో యువతలో ఆందోళనకర పరిస్థితులు ఏర్పడ్డాయి.

**అఖిల పక్షం ఏది... మోడీజీ.**

ఇంత జరుగుతున్నా ఇప్పటిదాకా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కనీసం విపక్షాలతో అఖిలపక్షం సమావేశాన్ని ఏర్పాటు చేసి అంతర్జాతీయ పరిస్థితులు పైన చర్చించలేదు. కనీసం ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. కనీసం ఒక్క సభ్య దేశం తో కూడా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాగా లేదు. ఇలా ఉంటే నాలుగేళ్ల పాటు ట్రంప్ పరిస్థితి పాలనలో ఎలా ఉంటుందో , అయన విచ్చలవిడితనానికి అడ్డు, అదుపు ఎవరు చేస్తారు. అంతు చిక్కకుండా ఉంది. అంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా భారతదేశం అలర్ట్ కావాలి.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,



2025లో డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అమెరికా అధ్యక్షుడిగా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచం ఒక అనూహ్యమైన ఉద్రిక్తతలోకి నెట్టబడింది. ఆయన ఆడంబరమైన ప్రకటనలు, దూకుడైన విధాన ప్రతిపాదనలు, మరియు సాంప్రదాయేతర దౌత్యపరమైన చర్యలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర స్పందనలను రేకెత్తించాయి. ఇరాన్‌పై దాని అణు ఆయుధ కార్యక్రమం కారణంగా బాంబుల వర్షం కురిపిస్తామని బెదిరించడం నుండి, రష్యాపై భారీ సుంకాలతో హెచ్చరించడం, గ్రీన్‌లాండ్‌ను అమెరికాలో విలీనం చేయాలని ప్రతిపాదించడం, గాజా వంటి సంఘర్షణ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని సూచించడం వరకుట్రంప్ రెండవ పదవీకాలం ప్రపంచ స్థిరత్వాన్ని సవాలు చేసే ఉద్విగ్న ప్రకటనలతో ప్రారంభమైంది. ఈ పరిణామాలతో దేశాలు జీర్ణించుకుంటున్న సమయంలో, అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి... ఐక్యరాష్ట్ర సమితి భద్రతా మండలి ఎందుకు నిశ్శబ్దంగా ఉంది? ప్రపంచ దేశాలు అమెరికా ఏకపక్ష నిర్ణయాలను ఎదుర్కోవడానికి ఏకమవగలవా? ట్రంప్ బెదిరింపులను అవి నిశ్శబ్దంగా సహించాలా?

## ట్రంప్ నియంతృత్వ, ఏకపక్ష బెదిరింపులు

# ప్రపంచ శాంతికి ముప్పు?

జనవరి 2025లో అధికారం చేపట్టినప్పటి నుండి, ట్రంప్ తన "అమెరికా గ్రేట్ ఎగైన్" సిద్ధాంతాన్ని మొదటి పదవీకాలం కంటే ఎక్కువ ఉత్సాహంతో పునరుద్ధాటించడంలో సమయం వృథా చేయలేదు. ఇరాన్ అణు కార్యక్రమం పురోగతి సాధిస్తున్న నేపథ్యంలో ఆయన దానిపై మాటల దాడులు మొదలు పెట్టారు. మార్చి 19, 2025న ది న్యూయార్క్ టైమ్స్ నివేదించిన టెలివిజన్ ప్రసంగంలో, ట్రంప్ "ఇరాన్ అణు ఒప్పందానికి అంగీకరించకపోతే టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపిస్తాం" అని ప్రకటించారు. ఈ నిర్మొహమాటమైన హెచ్చరిక, దౌత్యపరమైన సున్నితత్వం లేకుండా, ఆయన మొదటి పదవీకాలంలో చేసిన బెదిరింపులను ప్రతిధ్వని స్తుంది, కానీ ఇరాన్ యురేనియం సంవర్ధనంలో సాధించిన పురోగ తి కారణంగా ఇప్పుడు మరింత ఘాటుగా ఎదురు తిరిగి మాటకు–మాట ఎదురు జవాబు చెబుతుంది. మార్చి 22న వాషింగ్టన్ పోస్ట్ నివేదించిన ప్రకారం, టెహ్రాన్ సుప్రీం లీడర్ అలీ ఖొమెనీ ఈ ప్రతిపాదనను తిరస్కరించారు, "దౌర్జన్య ప్రభుత్వాలతో చర్చలు జరపము" అని పేర్కొన్నారు, దీనితో ఇరాన్ అమెరికాతో ఒక ప్రమాదకరమైన ఎదురెదురుగా తలపడే పరిస్థితి ఏర్పడింది.అదే సమయంలో, ఉక్రెయిన్‌లో రష్యాతో సంఘర్షణ నడుస్తున్న నేపథ్యంలో ట్రంప్ రష్యాపై దృష్టి సారించారు. మార్చి 30న టైమ్స్ నౌ నివేదించిక ప్రకారం, ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం వెంటనే అమలు చేయకపోతే రష్యా చమురుపై 50 శాతం సుంకాలు విధిస్తామని, ఆ చమురును కొనే దేశాలపై కూడా ఆంక్షలు విధిస్తామని ట్రంప్ వ్లాదిమిర్ పుతిన్‌ను హెచ్చరించారు. ఉక్రెయిన్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పుతిన్ చేసిన పిలుపును ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ తిరస్కరించ డంతో ఈ హెచ్చరిక వెలువడింది. ఫిబ్రవరి 28న రాయిటర్స్ మరియు వాషింగ్టన్ పోస్ట్ నివేదించిన ఓవల్ ఆఫీస్‌లో జరిగిన వివాదాస్పద సమావేశం తర్వాత, యు.ఎస్.–ఉక్రెయిన్ ఖనిజ ఒప్పందంపై జెలెన్స్కీ పునరాలోచన చేయడం ట్రంప్ ఆగ్రహాన్ని రేకెత్తించింది. మార్చి 4న బిబిసి న్యూస్ ఉటంకించిన ప్రకారం, "నా పర్యవేక్షణలో జెలెన్స్కీ ఎప్పటికీ నాటో సభ్యుడు కాలేడు" అని ట్రంప్ వ్యాఖ్యానించారుఈ ప్రకటన వాషింగ్టన్ మరియు కీవ్ మధ్య అగాధాన్ని మరింత లోతు ను పెంచింది.ఈ సంక్షోభ కేంద్రాలకు అతీతంగా, ట్రంప్ ప్రకటనలు మొండి ధైర్యంతో మొరటుగా భూభాగపరమైన ఆశయాల వైపు విస్తరించాయి. రష్యాను ఎదుర్కోవడంలో నాటో యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యత, చైనాకు ప్రతిబంధకంగా భారత్ యొక్క పాత్రను దృష్టిలో ఉంచుకుంటే ఈ చర్య విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. Xలోని పోస్టులు ఈ విషయంపై అవిశ్వాసం మరియు ఆందోళనలను ప్రతిబింబిస్తున్నా యి. వినియోగదారులు "రష్యాతో సరిహద్దు కారణంగా పోలాండ్‌ను లేదా చైనాతో సరిహద్దు కారణంగా భారత్‌ను అమెరికా స్వాధీనం చేసుకుంటుందా?" అని ప్రశ్నిస్తున్నారు. ఈ అభిప్రాయాలు ఊహాజనితమైనప్పటికీ, ట్రంప్ యొక్క లావాదేవీ దృక్పథం పట్ల పెరుగుతున్న అసౌకర్యాన్ని సూచిస్తున్నాయి.ట్రంప్ ఎప్పుడు ఏం మాట్లాడతాడో, ఏం చేస్తాడో ఊహకు అందకుండా ఉంది. ఈ ఆందోళన 2025లో ఆయన విధానాలు వెల్లడవుతున్న కొద్దీ మరింత తీవ్రమైంది. రష్యా, చైనా, వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్య దేశాలు, ట్రంప్ చర్యలు పాశ్చాత్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నప్పుడు ఆయనను ఖండించడానికి అవి తమ శక్తిని చూపించలేని దీనస్థితికి అవి చేరుకున్నాయి.

మాస్కో ఉక్రెయిన్‌కు యు.ఎస్. సహాయాన్ని నిలిపివేయడాన్ని "శాంతి వైపు ఒక అడుగు"గా మార్చి 4న "ది గార్డియన్" లో ప్రశంసించింది. ట్రంప్ నాయకత్వంలో యు.ఎస్., మరొక వీటో శక్తి కలిగిన సభ్య దేశం, స్వీయ–నియంత్రణ చేసుకునే అవకాశం లేదు. ఫ్రాన్స్ మరియు యు.కె.లను నాటోలో అమెరికా సైనిక సహాయంపై ఆధారపడే ఏకైక శాశ్వత సభ్య దేశాలుగా వదిలివే సింది.ఈ స్తబ్దత విమర్శలను రేకెత్తించింది. మార్చి 2న "ది కన్వర్సే షన్" పేర్కొన్న ప్రకారం, ట్రంప్ ప్రవర్తన UNSC ఐక్య రాజ్య సమితియొక్కసెక్యూరిటీ కౌన్సిల్ యొక్క విశ్వసనీయతను అమెరికా క్షీణింపజేస్తోంది. ముఖ్యంగా సార్వభౌమత్వ దేశాలపై ట్రంప్ బెదిరింపులతో అంతర్జాతీయ నిబంధనల ఉల్లంఘనలను పరిష్కరిం చడంలో యూఎన్ఓ విఫలమవుతోంది.

చైనా, భారత్, రష్యా, కెనడా, యూరోపియన్ దేశాలు, ఇరాన్, లెబనాన్, ఉత్తర కొరియా వంటి దేశాలు అమెరికాను ఒంటరిగా చేసి హాని చేయగలవా అనే ప్రశ్న ఆకర్షణీయమైనది? మరియు సంక్లిష్టమైనది? కూడా! ఈ దేశాలు సమిష్టిగా గణనీయమైన ఆర్థిక, సైనిక, మరియు దౌత్యపరమైన శక్తిని కలిగి ఉన్నాయి. డిసెంబర్ 5, 2024న ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే పేర్కొన్న ప్రకారం, చైనా మరియు రష్యా మధ్య పెరుగుతున్న స్నేహ, సమన్వయం, ఇరాన్ మరియు ఉత్తర కొరియా తో బలపడి, ఒక శక్తివంతమైన బ్లాక్‌ను ఏర్పర్చే అవకాశం ఉంది. చైనాతో ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత్ సంప్రదాయేతర సంఘీభావ చరిత్రను కలిగి ఉంది. సుంకాల ఒత్తిడితో యు.ఎస్. నుండి దూరమవవచ్చు. ట్రంప్ బెదిరింపులతో కలవరపడిన యూరోపి యన్ (నాటో) దేశాలు, మార్చి 4న ది గార్డియన్ ప్రకారం, ఇయు కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ ఆ800 బిలియన్ రక్షణ బడ్జెట్‌ను ప్రతిపాదించడంతో స్వాతంత్ర్యం వైపు అడుగులు వేస్తున్నాయి.అయినప్పటికీ, ఐక్యత సాధ్యం కావడం కష్టంగా ఉంది. మార్చి 3న "టైమ్" సూచించిన ప్రకారం, యు.ఎస్.తో సన్నిహిత పొరుగు మరియు ఆర్థిక భాగస్వామిగా ఉన్న కెనడా వ్యాపార స్థిరత్వాన్ని ప్రాధాన్యతగా చేసుకుని వ్యతిరేకతకు నాయకత్వం వహించే అవకాశం లేదు. లెబనాన్, అంతర్గత సంఘర్షణలలో చిక్కుకుని, అమెరికాను సమర్థవంతంగా సవాలు చేసే సామర్థ్యం లేకుండా ఉంది. ట్రంప్ వ్యూహం, భయం మరియు ఆర్థిక ఒత్తిడి ద్వారా ప్రపంచాన్ని తన ఇష్టానికి లొంగమని వత్తిడి చేయగలదనే నమ్మకంతో అమెరికా ఉంది. ఇరాన్‌పై బాంబు దాడులు, రష్యాపై సుంకాలు, స్నేహిత దేశాలను బెదిరించడం వంటివి అమెరికా లాభం ఇతరులకు నష్టంగా ఉండాలనే శూన్య–సమీకరణ దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అయితే, ఈ విధానం విఫలమయ్యే ప్రమాదం కూడా ఉంది. ఫిబ్రవరి 28న రెస్పాన్సిబుల్ స్టేట్‌క్రాఫ్ట్ ఉక్రెయిన్ మరియు యూరప్‌ను దూరం చేయడం రష్యాకు వ్యతిరేకంగా యు.ఎస్. స్థానాన్ని బలహీనపరుస్తుందని హెచ్చరించి ంది. అదే సమయంలో మార్చి 1న న్యూస్‌వీక్ మాజీ యు.ఎస్. రాయబారి జాన్ బోల్టన్ ట్రంప్ పుతిన్‌తో సమన్వయాన్ని "సిగ్గుచేటు"గా విమర్శించారు. మార్చి 3న వాషింగ్టన్ పోస్ట్ సుంకాల ఆర్థిక పరిణామాలను హైలైట్ చేసింది.యు.ఎస్. ఆర్థిక మాంద్యం గురించి భయాలను సూచిస్తూ, మార్చి 9 "టైమ్" ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ బలహీనతను తోసిపుచ్చినప్పటికీ, అది ఆయన ప్రభా వాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది.అంతేకాక, జెలెన్స్కీని "సర్వాధి కారి" అని పిలవడం (ఫోర్బ్స్, ఫిబ్రవరి 21) లేదా యూరోపియన్ నాయకులను అవమానించడం వంటి ట్రంప్ అవమానాలు అమెరికా ఎప్పటినుంచో ఆధారపడిన సాఫ్ట్ పవర్‌ను క్షీణింపజే స్తాయి. మార్చి 2న ది కన్వర్సేషన్ హెచ్చరించిన ప్రకారం, ఇది జపాన్ మరియు దక్షిణ కొరియా వంటి స్నేహిత దేశాలకు యు.ఎస్. హామీలు నమ్మదగినవి కావని సంకేతాన్ని ఇస్తుంది. ఆసియాలో అణు వ్యాప్తిని ప్రేరేపించే అవకాశం ఉంది. అమెరికాను నమ్మకమైన భాగస్వామిగా కాకుండా లావాదేవీ దౌర్జన్యకర్తగా దేశాలు గ్రహిస్తే, అవి రష్యా–చైనా అక్షంను బలోపేతం చేస్తూ ప్రత్యామ్నాయ సమన్వయాలను వెతకవచ్చు.ఇక్కడ ఈ వ్యాసం దృకోణం స్పష్టంగా ఉంది: నిశ్శబ్దంగా ఉండడం ఒక ఎంపిక కాదు. అమెరికాతో సైనిక ఘర్షణ అసంభవమైనది, అవాంఛనీయమైన ప్పటికీ, దేశాలు ట్రంప్ బెదిరింపులను సమన్వయ దౌత్యం మరియు ఆర్థిక ప్రతిచర్యల ద్వారా ఎదుర్కోవాలి. కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, మరియు ఇయు వంటి మధ్యస్థ శక్తుల సమాహారం ఉద్రిక్తతను నివారిస్తూ, సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పే సమతుల్య ప్రతిస్పందనను రూపొందించవచ్చు. దీనికి విరుద్ధంగా, నిశ్శబ్దం ట్రంప్‌ను మరింత ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహిస్తుంది, ఒక విరామ బిందువు వచ్చే వరకు పరిమితులను పరీక్షిస్తుంది. అమెరికా శత్రువులు పెరుగుతూ, స్నేహిత దేశాలు సందిగ్ధంలో ఉండగా, ప్రపంచం విభజనలోనూ అనుసంధానంలోనూ ఉంది. ఈ రెచ్చగొట్టే వ్యక్తిని ఎదుర్కోవడానికి దేశాలు ఐక్యమవుతాయా లేక ఉద్రిక్తత తగ్గుతుందనే ఆశతో ఆయన ఆడంబరాన్ని సహిస్తాయా అనేది అనిశ్చితంగా ఉంది. అయితే, ఒక విషయం స్పష్టంగా ఉంది: ప్రమాదాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే క్షీణిస్తున్న ప్రపంచ క్రమం, ట్రంప్ యొక్క ఈ ఆటను మరో నాలుగు సంవత్సరాలు నష్టం లేకుండా తట్టుకోలే దు. ఇప్పుడు సమంజస మైన, దృఢమైన ప్రతిస్పందన అవసరంప్రకటనలు వినాశనంగా మారకముందే చర్యలు చేపట్టడం అవసరం.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

## తహశీల్దార్, ఎస్సై కనుసనల్లోనే ఇసుక అక్రమ రవాణా



- ప్రజా సంఘాల నాయకుల ఆరోపణ

**బొంరాస్‌పేట, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు,అంబేద్కర్ యువజన సంఘం,ఎంఆర్పిఎస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం, ఎల్.హెచ్.పి. ఎస్, మైనార్టీ హక్కుల పోరాట సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలో అక్రమ ఇసుక మైనింగ్ వ్యాపారం ఇచ్చెలవిడిగా కొనసాగుతుందని,తహశీల్దార్, ఎస్సై కనుసన్నల్లోనే నడుస్తుందని ఆరోపించారు. కొడంగల్ నియోజకవర్గం కేంద్రంలో అభివృద్ధి పనుల పేరుతో కలెక్టర్ అనుమతి ఉందని, రెండు ట్రాక్టర్లకు అనుమతి తీసుకుని 100 ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలించి వ్యాపారం చేస్తున్న ఎస్ఐ,తహసిల్దార్ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం దుర్మార్గమన్నారు. ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భజలాలు అంతరించిపోవడం, వరదలురావటం, సారవంతమైన నేలలు పాడవడం పర్యావరణం దెబ్బతినడం వంటి అనర్థాలు జరుగుతున్న వాటిని కాపాడవలసిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ చొరవ తీసుకొని బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య,కొత్తూరు చంద్రయ్య, యు.రమేష్ బాబు,సూర్య నాయక్, సలాం,సుభాష్, నర్సింలు, అనిల్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిందితులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు

- అత్యాచార బాధితురాలికి అండగా ఉంటాం
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**ఉర్కొండ, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ఊరుకొండ మండలంలోని ఉరుకొండ పేటలో అత్యాచార బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలియజేశారు.ఈ సంఘటన లో నిందితులు ఎవరైనాప్పటికీ వారిని కఠినంగా శిక్షించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఒక వివాహిత మహిళపై సామూహిక అత్యాచార సంఘటన జరిగిన నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి స్థానిక ఆలయ అధికారులు పోలీస్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండ పేట ప్రాంతం నుంచి మొదటిసారి జెడ్పిటిసి సభ్యుడిగా గెలిచారని ఆ తరువాత ఆయన ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపించారని తెలిపారు. తాను కూడా ఎమ్మెల్యే ఎన్నికలలో తన బీఫామ్ ను ఆంజనేయస్వామి పాదాల వద్ద పెట్టి పూజించిన తర్వాతనే నామినేషన్ దాఖలు చేశానని చెప్పారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ ఆలయ సమీపంలో జరిగిన ఈ సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా పరిగణిస్తున్నారని, ఈ విషయం గా తనతో సీఎం ఫోన్లో మాట్లాడారని అనిరుద్ రెడ్డి వివరించారు.జరిగిన సంఘటనలో 8 మంది నిందితులు ఉన్నారని ఏ పార్టీ నాయకులైన ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డ వారిని ఏ పార్టీ చెందిన వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాలని అన్ని పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని,ఇప్పుడు రాజకీయాలు ముఖ్యం కాదని బాధితురాలికి న్యాయం చేయడం, అండగా ఉండడమే ప్రధానమని పేర్కొన్నారు. కొంతమంది ఈ అత్యాచార సంఘటన ఆంజనేయ స్వామి ఆలయానికి సమీపంలోనే జరిగిందని దుష్ప్రచారం చేస్తున్నారని వాస్తవానికి ఈ సంఘటన జరిగిన ప్రాంతానికి ఆలయం చాలా దూరంగా ఉందని సంఘటన జరిగిన ప్రదేశం కూడా ఆలయానికి చెందిన భూమి కాదని అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. అయితే ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయానికి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తుంటారని ఆలయం వెనుక వైపున పెద్ద గుట్టలు అటవీ ప్రాంతం ఉన్న కారణంగా ఆలయ పరిసరాలలో రక్షణ చర్యలు మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఆలయ పరిసరాల్లో లైటింగ్ వసతులను మెరుగుపర్చడంతో పాటు ఆలయ ప్రాంతానికి చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. ఈ ఆలయానికి భక్తులు ఎక్కువగా వచ్చే శనివారం రోజున మాత్రమే పోలీస్ పికెటింగ్ ఉంటుందని అయితే ఇలా కాకుండా ప్రతిరోజు కూడా ఒక పోలీస్ ఆలయం వద్ద రక్షణ గా ఉండే విధంగా తాను పోలీస్ అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. జరిగిన సంఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో మాట్లాడానని పోలీసులు ఈ సంఘటనకు సంబంధించిన నిందితుల విషయంలో స్వేచ్ఛగా చర్యలు తీసుకోవాలని వారికి మద్దతుగా ఎవరి నుంచి ఎలాంటి వత్తిళ్లు రాకుండా తాను చూసుకుంటానని హామీ ఇచ్చానని తెలిపారు. ఈ సందర్భంగానే విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన బదులిస్తూ సామూహిక అత్యాచార సంఘటనకు సంబంధించిన పలు వివరాలు తనకు తెలిసినప్పటికీ బాధితురాలి సంక్షేమం దృశ్య మానవత దృక్పథంతో ఆ వివరాలను వెల్లడించలేకపోతున్నానని స్పష్టం చేశారు. ఇటువంటి సంఘటనలు గతంలో కూడా జరిగాయని అయితే వాటిపై ఫిర్యాదు చేయడానికి కూడా బాధితులు ముందుకు రాలేదని తనతో కొందరు స్థానికులు చెప్పారని ఈ విషయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారని అనిరుద్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యంగా గంజాయి, మాదక ద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాల కారణంగా యువత ఫెడద్రోవ పడుతుందని ఊర్కొండ పేట సంఘటనలో నిందితులు కూడా పాతికేళ్ల లోపు వయసు ఉన్నవారేనని చెప్పారు. తమ ప్రభుత్వం గంజాయి, మాదకద్రవ్యాల లాంటి వాటిని ఉక్కుపాదంతో అణచివేయడానికి కృతనిశ్చయంలో ఉందన్నారు. వీటి గురించి తెలిసిన ప్రజలు ప్రభుత్వానికి సమాచారం ఇస్తేనే చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని, తెలిసినా కూడా చెప్పకపోతే వాటిని కట్టడి చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జరిగిన సంఘటన లో అధికారుల ప్రమేయం ఉందని తేలితే వారు కూడా జైలుకు పోవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ సంఘటన లో కీలక పాత్ర పోషించినట్లు చెప్పబడుతున్న ఆలయ తాత్కాలిక ఉద్యోగిని ఇప్పటికే ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆలయ ఈవో వచ్చిన తర్వాతనే అవినీతి తగ్గిందని ఆలయానికి నూతనంగా నియమించిన పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తర్వాతనే ఆలయ పరిసరాలలో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. బాధితురాలికి న్యాయం చేస్తానని ఆమె కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఈవో సత్య చంద్రారెడ్డి, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మహనీయుల జీవితాలను స్ఫూర్తి పొందాలి

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
- కడ్తాల్ ఎస్సై ఎస్.ఎస్.వరప్రసాద్



**కడ్తాల్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో యువత ముందుకు వెళ్లాలని ఎస్సై వరప్రసాద్ అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా మండల కేంద్రములో నిర్వహించిన రంజాన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల విజేతలకు ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేసారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..యువత బెట్టింగ్,మద్యం సేవించడం,ఇతరత్రా చెడు దారులు పట్టకుండా మంచి భవిష్యత్ కు మార్గం వేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరికీ అవకాశాలు వస్తాయని,వాటిని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు.క్రీడలు యువకుల మధ్యన మంచి స్నేహభావాన్ని పెంపొందించి శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయన్నారు.క్రీడలలో గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు.ఈ సందర్భంగా మసీద్,క్రీడా నిర్వాహకులు ఆధ్వర్యంలో ఎస్సై లు వరప్రసాద్,శ్రీనివాస్,చంద్ర శేఖర్ లను ఘనగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.ఈ పోటీల్లో ప్రథమ విజేత షకీల్ టీమ్,ద్వితీయ విజేతగా అనీస్ టీమ్,లు నిలిచాయి.ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్ నాయకులు లాయక్ అలి, జహంగీర్ అలి, గౌస్, జహంగీర్ బాబా, ఇర్షాద్, లతీఫ్, ఇమ్రాన్ బాబా, షఫీ ,షాబుద్దీన్, రబ్బానీ, ఖలేద్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## కేవీపీస్ జిల్లా వర్క్‌షాప్‌ను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**తాండూరు, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఏప్రిల్ 3న జరుగే కేవీపీఎస్ జిల్లా వర్క్ సమావేశానికి కేవీపీస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు తాండూర్ కు రానున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలిపారు. మంగళవారం తాండూర్ పట్టణం లో కేవీపీఎస్ జిల్లా వర్క్ షాప్ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల వివక్ష అంటరానితనం కొనసాగడం మన దేశాన్నిది దీనస్థితికి నిదర్శనమన్నారు. కులవివక్షను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికీ కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ ప్రజలు అ నుభవిస్తున్న వివక్షను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.కుల వివక్షను రూపుమాపడానికి పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధమవు తుందన్నారు.ఈ పోరాటాలలో ప్రజలు పౌర సమాజం పాల్గొని కుల వివక్ష లేని అంతిమంగా కులం లేని సమాజం వైపు ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, తాండ్ర నరేష్, తాండ్ర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అంధ విద్యార్థులకు పండ్ల పంపిణీ




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ప్రముఖ సామాజిక సేవకుడు బజారు భిక్షపతి తన తండ్రి బజారు నరసింహా రెండవ వర్ధంతిని పురస్కరించుకుని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్‌లో అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ, తన తండ్రి నరసింహా సేవాభావానికి ప్రతీకగా జీవితాంతం ప్రజలకు సహాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. "ఆయన మాకు ఎప్పుడూ సహాయ నిరతిగా ఉండమని నేర్పారు. నేడు ఆయన జ్ఞాపకార్థం ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వంగా ఉంది," అని అన్నారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, సేవా సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు, వారి అవసరాలు తెలుసుకుని భవిష్యత్తులో మరిన్ని సహాయ చర్యలు చేపట్టాలని భిక్షపతి హామీ ఇచ్చారు.స్థానికులు భిక్షపతి ఈ సదుద్దేశ్య కార్యక్రమాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## అందని వేతనాలతో 75 గ్రామాలకు ఆగిన భగీరథ నీటి సరఫరా

**న్యాల్‌కల్, ఏప్రిల్ 01 (జనం సాక్షి) :** మిషన్ భగీరథ కార్మికుల నిరసనతో త్రాగునీటి సరఫరా నిలిచి పోయింది. మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని భగీరథ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న 25 గురు కార్మికులు మంగళవారం మధ్యాహ్నం విధులను బహిష్కరించడంతో సరఫరా నిలిచి పోయింది. అరకొర వేతనాలతో విధులు నిర్వహిస్తున్న 8 నెలలుగా గౌరవ వేతనాలు అందక నిత్యం నానా అవస్థలు పడాల్సి వస్తుందని భగీరథ కార్మికులు వాపోయారు. జిల్లా భగీరథ ఉన్నతాధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్లకు పలు మార్లు మొర పెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఉగాది, రంజాన్ పండగలలోపే వేతనాలు చెల్లిస్తామని అధికారులు హామీ ఇచ్చిన నేటికీ అమలుకు నోచు కోలేకపోయిందని వాపోయారు. విధులను బహిష్కరించడంతో న్యాల్ కల్, ఝరాసంగం మండలాల్లోని 75 గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సాధించి వెంటనే వేతనాలను అందించాలని కార్మికులు రాములు, బిచ్చప్ప, గోపాల్ రెడ్డి, రాకేష్, నర్సింలు, సురేష్, కృష్ణ, రాజు, శ్రీపాల్ రెడ్డి, తదితరులు విన్నవించారు.



## ఉప్పల్ స్టేడియంలో కొనసాగుతున్న విజిలెన్స్ అధికారుల విచారణ

**ఉప్పల్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ఉప్పల్ స్టేడియంలో కొనసాగుతున్న విజిలెన్స్ అధికారుల విచారణ. ఎస్ ఆర్ హెచ్, హెచ్‌సిఏ మధ్య జరిగిన ఈమెయిల్స్‌ని చెక్ చేస్తున్న అధికారులు. ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సిఏ మధ్య ఐపిఎల్ కు ముందు జరిగిన ఒప్పందాలకు సంబంధించి రికార్డ్స్ ను పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు. ఉప్పల్ స్టేడియం కు చేరుకున్న డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.అందుబాటులో ఉన్న ఆఫీస్ బేరర్లందరికీ స్టేడియం కి రావాలంటూ సమాచారం ఇచ్చిన విజిలెన్స్ అధికారులు. రేపు ఇరు వర్గాలతో ప్రభుత్వం సమావేశం.సమస్య ను పరిష్కారించుకుందాము అంటూ హెచ్‌సిఏకు ఎస్ఆర్‌హెచ్ మెయిల్ రేపు సాయంత్రం లోగా పూర్తి సమాచారం వచ్చే అవకాశం ఉంది.

## సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని పరిరక్షించాలి

**ఓయూ, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని పరిరక్షించాలని ఉస్మానియా యూనివర్సిటీలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హెచ్సీయుకు చెందిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు దానాదత్తం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థుల నిరసనతో ఓయూలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నిరసన వ్యక్తం చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.




## హెచ్‌సీయూ భూముల జోలికొస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు

- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్
- ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేసిన ఆర్.జి.ఐ పోలీస్‌లు




**శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజర్ ప్రభుత్వం నడుస్తుందని ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్ అన్నారు. ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి మంగళవారం ఆర్ జి ఐ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు నీరటి మల్లేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే వై ప్రణయ్ లు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో బుల్డోజు రులను పెట్టి మూగజీవుల ప్రాణాలు తీస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించి లాఠీచార్జిలు చేస్తూ అరెస్టులు చేస్తున్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది. విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థుల భూములు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనచేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సామెల్, పవన్ కుమార్, విజయ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీసీల మహా ధర్నాను విజయవంతం చేయాలి

- మంత్రి, టిపిసిసితో కలిసి ఢిల్లీ బయలుదేరిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** పార్లమెంట్ లో బిసి బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించి బీసీల రిజర్వేషన్లు పెంచే విధంగా కృషి చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, శ్రీహరి, ఇతర బిసి ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుండి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్లో నేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పెద్దఎత్తున్న పాల్గొని విజయశంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
02 ఏప్రిల్ 2025

# ఊర్కొండపేట ఘటన ఘోరం

- దోషులను ఉరి తీయాలి
- ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ

**వనపర్తి క్రైమ్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ పేట వద్ద గత శనివారం మహిళపై జరిగిన గ్యాంగ్ రేప్ ఘోరమని, దోషులను ఉరితీయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ) ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన స్నేహితుడితో కలిసి ఒక మహిళ ఉత్సవానికి వెళ్లి వస్తుండగా,ఊర్కొండ పేట వద్ద సుమారు 9 మంది యువకులు తాగి న మత్తులో ఆమె స్నేహితుడిని చెట్టుకు కట్టేసి, కళ్ల ఎదుటే 4 గంటలు హింసించి గ్యాంగ్ రేప్ చేశారని, దాహం అని అడిగితే నోట్లో మూత్రం పోసారని ఇది మనుషులు చేసే పనేనా అని ప్రశ్నించారు. ఘటనను ఖండించారు. 7గురు




నిందితులను పోలీసులు అరెస్టు చేశారని, 2 తప్పించుకు తిరుగుతున్నారని వారిని కూడా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి నిందితులకు వెంటనే ఉరిశిక్షలు పడేలా పోలీసులు చూడాలన్నారు. ఇలాంటి వారికి ఉరే సరైన శిక్ష అన్నారు. సమాజంలో బతకటానికి వీరు అనర్హులన్నారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకోవటానికి మద్యంపై ఆధారపడటం సరికాదన్నారు. గ్రామ గ్రామాన సందు సందుకు బెల్ట్ షాపులు నడుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సీఎం గతంలో బెల్ట్ షాపులను తొలగిస్తామని చెప్పారని ఇంతవరకు చర్యలు లేవన్నారు. మందు అందుబాటులో ఉండటంతో తాగి యువకులు, మైనరు పిల్లలు కూడా దారుణాలకు దిగబడుతున్నారన్నారు. వెంటనే బెల్టు షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, మహిళా సమాఖ్య పట్టణకు కన్వీనర్లు, శిరీష, భూమిక, నేతలు శ్రీదేవి, జ్యోతి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంగ్ రేప్ నిందితులను కఠినంగా శిక్షిస్తాం

- పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తాం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఐజి సత్యనారాయణ



**ఉర్కొండ, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షిస్తామని మల్టీజోన్ ఐజి సత్యనారాయణ పత్రిక ముఖంగా తెలియజేశారు.నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన స్థలాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తొ కలిసి మంగళవారం రోజు పరిశీలించడం జరిగింది.అత్యాచార ఘటనలో పాల్గొన్నా ఏడుగురి నిందితులని విచారిస్తున్నామని ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ తెలియజేశారు.వారికి ఇంతకుముందు ఏమైనా నేర చరిత్ర కలిగి ఉన్నదా అనే కోణంలో విచారణ చేస్తున్నామని, ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని తెలిపారు.ఇక్కడ ఇలాంటి సంఘటనలు జరగలేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. అత్యాచార ఘటనలో పాల్గొన్న వారికి కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేస్తామని , దేవాలయంలో శని మంగళవారాలలో భక్తుల రద్దీ దృశ పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునార పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కోరుకొండ పోలీస్ స్టేషన్ కు అదనపు సిబ్బందిని నియమిస్తామని, దేవాలయ ఆవరణలో ఎవరైనా అనుమానితులు కనబడితే స్థానిక పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున , ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శవరాజకీయాలకు పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యే



**కల్వేర్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** శవ రాజకీయాలకు పాల్పడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మానుకోవాలని కల్వేర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కొత్త చెరువు తాండకు చెందిన హరిసింగ్ అనే బిఆర్ఎస్ కార్యకర్త హత్యకు గురయిన విషయం తెలిసిందే అయితే ఈ హత్యను కాంగ్రెస్ పార్టి వారు చేయించినట్లు రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ పార్టి వారిపైన ఆరోపణలు చేశారు. చివరకు డీఎస్పీ వెంకటరెడ్డి రాజకీయ హత్య కాదని తెలిపినప్పటికీ అది తెలుసుకోకుండా లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పోలీసులు దర్యాప్తులో భూపాల్ రెడ్డి అనుచరుని బావను దోషిగా తేల్చారు. దీనితో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి శవరాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ఇతర పార్టీలపై బురదజల్లి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలన్నారు. ఏదైనా మాట్లాడే ముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. పోచయ్య, జిల్లా నాయకులు జి. దేవదాస్, మహిపాల్ రెడ్డి, ఫయ్యూమ్, నాగదర్ పోచయ్య, సాయిలు, సత్యగౌడ్, బాలయ్య, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషం

- టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. పట్టణంలోని 19వ వార్డ్ లోని 50వ నెంబర్ రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు మంగళవారం పట్టణంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని ఇశ్రాత బాద్, ఆరూరు గ్రామాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ దుకాణాల్లో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి, తాహసిల్దార్ సరస్వతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,మాజి కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం, పట్లూరి నాగరాజు గౌడ్,గుండు రవి,శంకర్ గౌడ్,నాయకులు పట్నం సుభాష్, చిరు,కోడూరి శరత్, బీట్ల ప్రేమ్, రైపాడ్ రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్,తుకారాం, విరాన్న,మాజి సర్పంచులు నాయికోటి మధు,మాజి ఎంపీటీసీలు,మండల నాయకులు బలరాం శ్రీనివాస్,ఒగ్గు శ్రీనివాస్, మైనారిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇద్దరు ఆర్టీసి ఉద్యోగుల కూతుళ్ళు డిప్యూటీ కలెక్టర్లు

- పేటకు గర్వకారణం





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** నారాయణపేట ఆర్టీసి దిపోలో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల కూతుళ్ళు టీజిపిఎస్సీ గ్రూప్ 1లో అసమాన ప్రతిభ కనబరిచి డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికయ్యారు. నారాయణపేట డిపోలో కండక్టర్ గా పనిచేస్తున్న ఎరుకలి శ్రీనివాస్ కూతురు కుమారి వీణ 484.5 మార్కులతో 118 వ ర్యాంకు సాధించింది. అలాగే డిపోలో ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండ్ గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహీమినా ఫైజ్ 126 వ ర్యాంక్ సాధించింది. వారిని డిపో మేనేజర్ లావణ్య డిపో సిబ్బంది,కార్మికులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కండక్టర్ శ్రీనివాస్ కూతురిని స్నేహ మిత్ర మండలి సభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# పేట జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఏప్రిల్ 30 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్య క్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వ హించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను,



మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమో దు చేయబడతాయని తెలి పారు. చట్టపరంగా జారీ చేసి న ఆదేశాలను ఎవరైనా ఉల్లం ఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవు తారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పని సరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమ తులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన సీపీఎం

- జిల్లా కమిటీ




**చేర్యాల, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** చేర్యాల మండల, టౌను సిపిఎం కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్టా రాజ్యాంగా వ్యవహరిస్తూ యూనివర్సిటీ భూములను అమ్ముకోవడం దుర్మార్గమని దీనిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాలు చేపట్టడంతో ముందస్తు అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకొని యూనివర్సిటీ భూములను అమ్మేసే కార్యక్రమాన్ని నిలిపివేయాలని అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని యూనివర్సిటీ భూములను అమ్ముకునే చర్యను మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాలను, ప్రజాసంఘాలను, వామపక్ష పార్టీలను కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగించి ప్రభుత్వం వెనకడుగేసే పరిస్థితులు రాష్ట్రంలో తెస్తామని యావత్ ప్రజలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను నిరసించాలని, యూనివర్సిటీ భూముల పరిరక్షణ పోరాటాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. అరెస్ట్ అయిన వారిలో చేర్యాల పట్టణ కార్యదర్శి రాల్లబండి నాగరాజు, పార్టీ కార్యకర్తలు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, రేపాక కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆసుపత్రికి వచ్చిన వారికి మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలను కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు . మనోహరాబాద్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక పర్యటన చేశారు. ఓపీ, ల్యాబ్ డెలివరీ రూమ్‌లను పరిశీలించారు. వార్డులో తిరిగి ప్రత్యక్షంగా రోగులతో మాట్లాడారూ.క్షయ రోగస్థులకు పోషణ కిట్ ఇస్తున్నారా లేదా తెలుసుకున్నారు.అనంతరం హాజరు పట్టికను పరిశీలించి మెరుగైన సేవలను కల్పించాలని ఆదేశించారు.వేసవిలో వృద్ధులకు గర్భిణులకు పాటించవలసిన జాగ్రత్తలు సూచనలని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయం

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** సన్న బియ్యం పంపిణీ పథకం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని బేడా బుడగ జంగాల 18వ వార్డులో గల చౌక ధరలు దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అందరి ఆహార భద్రత కోసం దేశంలోని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామన్నారు.



17263 చౌక దుకాణాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ లింగమూర్తి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, పిఏసి చైర్మన్ శివయ్య మాజీ కౌన్సిలర్ చిత్తరి పద్మ, భూక్య సరోజన, దండిలక్ష్మి, వల్లపు రాజు, పున్నరాజు, కోమటి స్వర్ణలత, నాయకులు బూరుగు కృష్ణస్వామి, వెన్న రాజు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూలే విగ్రహావిష్కరణకు కవి గాయకుడు గిద్దె రాంనర్సయ్యకు ఆహ్వానం



**బిజినపల్లి, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ఏప్రిల్ 9న మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో జరిగే అఖండ భారత దేశ సంఘ సంస్కర్త సామజిక పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు తెలంగాణ ప్రముఖ కవి, గాయకుడు గిద్దె రాంనర్సయ్యను హైదరాబాద్ లోని అమూల్య స్టూడియో లో మంగళవారం కలసి ఆహ్వానించినట్లు దళిత బహుజన సంఘాల రాష్ట్ర నాయకులు మంగి విజయ్ తెలిపారు. విగ్రహా ఆవిష్కరణలో ప్రముఖ సింగర్, రేలా రేలారే గంగ, వివిధ కళా బృందాలు కూడా పాల్గొంటాయని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణ భారీ బహిరంగ సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ మాదిగ, బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకుడు శాగది బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** నారాయణఖేడ్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం అని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల 4 వ వార్డు భూమయ్య కాలనీలో టియుఎఫ్ఐడిసి నిధులతోరూ. 40 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గత నెలలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ చుట్టూ లింకు రోడ్డులను కలుపుతు ఖేడ్ పట్టణం చుట్టూ బైపాస్ రోడ్డును ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని ఉద్దేశంతో ఈ రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పట్టణంలో రూ.20 కోట్ల నిధులతో ప్రతి ఒక్క కాలనీలో డ్రైనేజీ మురికి కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని



అన్నారు. ముందు ముందు కూడా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం గత బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యం వలన నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని పలు కాలనీల రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని కేవలం బిఆర్ఎస్ నాయకుల కాలనీలలో వారి ఇండ్ల ముందలనే రోడ్లు వేసుకున్నారన్నారు. కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ఏ కాలనీలో సమస్యలు ఉంటే రోడ్లతో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందో ముందుగా ఆ కాలనీలో డ్రైనేజీ కాలువలు, రోడ్లను వేస్తున్నామని అన్నారు. స్వయంగా నేనే నారాయణఖేడ్ పట్టణం లో ప్రతి గల్లి గల్లి తిరిగి అన్ని కాలనీలో తిరిగి తెలుసుకొని ఎక్కడ ఏ సమస్య ఉందో తెలుసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాలనివసూలు రోడ్డును, డ్రైనేజీ కాలువను ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే కు కాలనీవాసులు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, నర్సింలు, హనుమాండ్లు, రాజేష్ చౌహాన్, కౌన్సిలర్లు, వినోద్ పాటిల్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి పండరిరెడ్డి, కట్టకింది సంజీవ రెడ్డి,శివకాంత్, సంగమేశ్ పాటిల్, కాలనీ పెద్దలు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి,విప్,కలెక్టర్,ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వేను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆదికి మంత్రి పదవి.. అభివృద్ధికి ఊతం..!

**మంత్రివర్గ విస్తీర్ణలో చోటు**

**సిరిసిల్ల జిల్లాలో జోరందుకున్న చర్చ**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనంసాక్షి)



వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గ విస్తీర్ణంలో చోటు దక్కుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లాలో చర్చ జోరు అందుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విప్ గా ఆది శ్రీనివాస్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే విధంగా మాట్లాడటంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పుకొట్టడంలో ఆది తనదైన ముద్రవేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ అధినాయకత్వం దృష్టిలో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నీహితుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు.

**మంత్రివర్గంలో లేని మున్నూరు కాపు ప్రాతినిధ్యం**

మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు.మంత్రివర్గ విస్తరణ చేపడుతున్న క్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకునికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు.ఈ మేరకు సంఘం నాయకులు పార్టీ అధి నాయకత్వాన్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రికి సన్నిహితుడిగా పేరు తెచ్చుకున్న ఆది శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మంత్రివర్గంలో చోటు కల్పించడంతోపాటు ప్రాధాన్యత ఉన్న శాఖను కేటాయించనున్నట్లు చర్చ కొనసాగుతుంది.రాష్ట్రంలో మున్నూరు కాపుల ఓటు బ్యాంకు ఎక్కువ ఉండటం వల్ల ఆ కమ్యూనిటీ నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేగా ఆయనకు మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని జిల్లాలోని ప్రజలు నాయకులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ అభివృద్ధితో పాటు జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పటికే వేములవాడ ఆలయ విస్తరణ పనుల కోసం రూ.77 కోట్లతో పాటు రహదారుల వెడల్పు, పట్టణంలోని మురుగు నీరు గుడి చెరువు, మూలవాగులోకి చేరకుండా ఉండేందుకు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.రుద్రంగి మండల కేంద్రంలో ఏటిసి కేంద్రం,మేడిపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుతో పాటు ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో నిధులు సాధిస్తున్నారు.

# వాచ్ మెన్ కుమారుడు గ్రూప్ 1 ఆఫీసర్

**మామునూర్ లో మెరిసిన గ్రూప్ 1 ర్యాంకర్**

వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 1(జనంసాక్షి):



వరంగల్ నగరంలోని, ఖిలావరంగల్ మండలం, మామునూర్ కు చెందిన గాలి జయ-రవి కుమార్ దంపతుల చిన్న కుమారుడు రాహుల్ ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ లో 555వ ర్యాంక్ సాధించి, మల్టీ జోన్ 1 ఎస్సీ కేటగిరిలో 23వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. గాలి రాహుల్ 2023-2024 లో టీజీపీఎస్సీ నిర్వహించిన ఏవో, జేఏఓ ఎగ్జామ్ లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ (జేఏఓ) గా ఎంపికై ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ లో జేఏఓ గా విధులు నిర్వహిస్తున్నారు. రాహు ల్ తన స్వగ్రామమైన మాము నూర్ లో ఎస్ఎస్సి వరకు హరికృష్ణ హై స్కూల్ లో చదివి, వరంగల్ లోని సివి రామన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివ ర్సిటీలో ఎల్ఎల్ బి చదివారు. రాహుల్ మాట్లాడుతూ తన తండ్రి తమని చాలా కష్టపడి చదివించాడని, పెట్రోలు పంపులో పని చేశాడని, ఉస్మానియా యూనివర్సిటీలో వాచ్ మెన్ గా పని చేశాడని, నిజాం కాలేజీలో అటెండర్ గా పని చేసి తమని పోషించాడని చెప్పుకొ చ్చాడు. తన తండ్రి వాచ్ మెన్ గా పనిచేసిన అదే ఉస్మానియా యూనివర్సిటీలో తాను లా చదివి గ్రూప్ 1 ఉద్యోగం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన ప్రిపరేషన్ లో తన అన్న గాలి ఉదయ్ కిరణ్ ఎంతో సహాయం చేశాడని, ఆర్థికంగా గాని మోరల్ సపోర్ట్ గా గానీ, ఎమోషనల్ సపోర్ట్ గా గానీ తన అన్న ఎంతో ఇచ్చాడని రాహుల్ చెప్పారు. తల్లి జయ తనను ఎంతో ప్రోత్సహించిందని ఎప్పుడూ వెన్నంటే ఉండి ప్రిపరేషన్లో సహాయం చేసేదని రాహుల్ చెప్పుకొచ్చారు. తన పెద్దనాన్న లా ఫ్యాకల్టీ, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ డీన్ గా పనిచేసిన గాలి వినోద్ కుమార్ తనను సివిల్స్ ప్రిపేర్ అవమని ముందుగా చెప్పారని రాహుల్ చెప్పారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గత మూడు సంవత్సరాలుగా సివిల్స్ ప్రిపేర్ అయ్యానని, ఈ విజయం వెనక తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ పాత్ర ఎంతో ఉందని చెప్పుకొచ్చారు. తమ గ్రామం నుండి తమ కుమారుడు రాహుల్ మొట్టమొదటి గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపిక అవడం చాలా ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ యువత ఆర్థిక బలోపేతానికి తోడ్పాటు

మంచిర్యాల ప్రతినిధి , ఏప్రిల్ 01 (జనంసాక్షి)



: నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్రప్రభుత్వంప్రవేశ పెట్టిన రాజీవ్యువ వికాస పథకంఎంతో ఉపయోగపడుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మంచిర్యాల జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల నగరపాలకసంస్థ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం కౌంటర్లనుపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతంచేసేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ పథకం ద్వారా చేయూత అందించడం జరుగుతుందని ,అర్హులైన వారు ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 50 వేల రూపాయలలోపు రుణం 100 శాతం మాఫీ, 1 లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం రాయితీ, లక్ష నుంచిరూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి 4 లక్షల రూపాయల వరకు 70శాతం రాయితీ లభిస్తుందని, రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణాల ద్వారాఅందించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులుస్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు దరఖాస్తులుస్వీ కరిం చడం జరుగుతుందని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చనితెలిపారు. లే అవుట్ క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లింపుదారులకు అవగాహన కల్పించి, సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**మంచిర్యాల జిల్లాకలెక్టర్ కుమార్ దీపక్**

# ఆదివాసీ గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలు అద్భుతం

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి)




దివాసీ గిరిజనుల సంస్కృతీ సాంప్రదాయాలు అద్భుతమని, జిల్లాలో ఉన్న ఆదివాసీ గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం ఉట్నూర్ లో ఆదివాసీ గిరిజనులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసులకు సంబంధించిన తొమ్మిది తెగల నాయకులు, పెద్దలు, రాయి సెంటర్ నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన పోలీసు ఉన్నతాధికారులందరూ ఆదిలాబాద్ జిల్లా ప్రాముఖ్యతను, విశిష్టతను తెలియజేశారని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉన్నాయని, అవి తనకెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు కాపాడుకుంటూ ప్రజలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. తమ 9 తెగల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివాసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి జాబ్ మేళా నిర్వహిస్తామని ఉద్యోగాలు వచ్చిన యువత ఉద్యోగాలు చేసే విధంగా నాయకులు తల్లిదండ్రుల ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం వారితో కలిసి సామూహికంగా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకుడు గోడం గణేష్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్,మెస్రం మనోహర్, మెస్రం వెంకటరావు కెస్లాపూర్ ఆలయ పీఠాధిపతి ఆదివాసి సార్ మేడిలు, పటేల్, 9 తేగల నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ జి మొగిలి, జైనథ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు మనోహర్, సునీల్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరే కులస్తులను కేంద్రం ఓబిసి జాబితాలో చేర్చాలి

**రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ కు సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు వినతి**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 1( జనం సాక్షి) :



ఆరె కులస్తులను కేంద్ర ప్రభుత్వం ఓ బి సి జాబితాలో చేర్చాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు రాజ్యసభ పార్లమెంట్ సభ్యు డాక్టర్ లక్ష్మణ్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఎంపీ లక్ష్మణ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో అధిక సంఖ్యలో ఆరే కులస్తులు ఉన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ సర్వీసుల్లో ఓబిసి కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో వారు. ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని దీంతో వారికి నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో ఆరే కులస్తులకు ఓ బి సి కుల ధ్రువీ కరణ పత్రం ఇప్పించడంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తెలిపారు.

# ప్రజలను తప్పుదోవ పట్టిచ్చే ప్రయత్నం మానుకో గంగుల

**మానేర్ డ్యాంలో జూలై నెల వరకు సరిపోయేంత నీరు ఉంచుతాం**

కరీంనగర్ బ్యూరో, ఎప్రిల్ 01 (జనంసాక్షి)



గతంలో మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్ కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా ఉండి పట్టించుకోని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు. మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్ కు తరలిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని అన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు సంపాదించారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.

**చర్లభూత్కూరులో సన్న బియ్యం పంపిణీ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి, నరేష్ రెడ్డి, నారాయణ గౌడ్, ఆర్ఐ లు కనుకరాజ్, వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, డీలర్ అనిత పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దళారులకు విక్రయిస్తే కఠిన చర్యలు

నిర్మల్ బ్యూరో, ఏప్రిల్01, (జనంసాక్షి)



: మంగళవారం నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో జిల్లా కలెక్టర్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తహసిల్దార్ రాజు, నిర్మల్ ఏఎంసి చైర్మన్ సోమ్ భీం రెడ్డి, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):



యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐటిఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారం,

అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత

సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# సన్నబియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలచి పోవాలనే సంకల్పంతో ప్రారంభించడం జరిగిందని, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, ధనిక అనే తేడా లేకుండా, ఉండాలనే ఉద్దేశంతో, రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు పేర్లు నమోదు చేసినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. రూ 210 కోట్ల తో గంధమల్ల తో పాటు బస్వా పురం ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకోవడం జరగనుందని ప్రకటించారు. రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు , మహిళల కోసం ఐదు లక్షలతో ఇల్లు కట్టించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తమ ప్రభుత్వం ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ లను పేద ప్రజల జీవితాలకు అందిస్తుంది అని వివరించారు. మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం కోసం కల్పించిన ఘనత మా ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు



పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కూడా కట్టిస్తున్నామన్నారు. నీళ్లు ,నిధులు, నియామకాలు అనేదే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం లో బాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ గొప్ప కార్యక్రమమని, పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని , పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని, అదేవిధంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు ఎదగాలన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా ఈరోజు సన్న బియ్యం అందుకోబోతున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పం ప్రభుత్వ ఆశయం అని అందుకోసం మన జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా 2 లక్షల 16 వేల 904 రేషన్ కార్డుల ద్వారా 6లక్షల 76 వేల 188 మంది లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ అందించడం జరుగుతున్నది, దొడ్డు బియ్యం తినలేక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, ప్రభుత్వం పేద వారి కోసం ఆలోచించి ఈ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి 500 రూపాయలు బోనస్ ఇచ్చి అనేక రైతాంగాన్ని నుంచి కొనుగోలు చేసి ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క లభిధరులకు ఈ సన్న బియ్యం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో ధాన్యాన్ని కొనుగోలు చేయదని మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అనంతరం ఆలేరు నియోజకవర్గం లో స్వయం సహాయక సంఘాలు 4028 ఉన్నాయని బ్యాంక్ లింకేజి 249.92 కోట్ల రూపాయల చెక్‌ను మహిళా సంఘాల సభ్యులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనముంతల విమల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , డి సి ఎస్ ఓ వనజాత, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, సంబంధిత తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం



**కరీంనగర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగ దాదాపు 17,263 రేషన్ దుకాణలాలో 2 లక్షల 91 వేల రేషన్ కార్డు లకు దాదాపు లక్ష91 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికిని మంగళవారం అందరి సమక్షంలో ప్రారంభం చేసుకుంటునందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... దేశంలో, ఏ రాష్ట్రంలో లేని విధంగ సన్న బియ్యం పంపిణీ.. ప్రతి పేదవాడికి తినడానికీ సరిపోయే విధంగ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమానికి మంగళవారం రోజు ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. ఉగాది పండుగ పూట మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం ప్రారంభం చేశారు. మంగళవారం రోజు రాష్ట్రవ్యాప్తంగా 17,263 రేషన్ షాప్ లలో ప్రారంభం ఆయిందన్నారు. ఈ ప్రభుత్వానికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దన్యవాదాలు తెలుపుదామన్నారు. ఈరోజు పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, దాదాపు 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని, సన్న వడ్లు రైతులకు 500 బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని లేని రుణాలు చేశామన్నారు.

త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు...నూతన రేషన్ కార్డు ఇచ్చేకార్యక్రమం జరుగుతోంది. రాజీవ్ యువ వికాసం ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ మైనార్టీ ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు స్కీమ్స్ ఉపయోగించుకోండి అని 50 వేల వరకు ఫ్రీ 4 లక్షలకు 70 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని మీ అందరి ఆశీర్వాదం తో అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తామని, సన్న బియ్యం పంపిణీ అందరూ ఉపయోగించుకొని బాగుండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## సమాజ శ్రేయస్సు కోరేవారికి సమాజంలో అత్యుత్తమ స్థానం

- విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి
- శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి విఎన్ఆర్ ఫౌండేషన్ విరాళం రూ.1,01,116

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** సమాజ శ్రేయస్సు కోరేవారికి సమాజంలో అత్యుత్తమ స్థానం లభిస్తుందని సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తినిస్తుందని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీలక్ష్మీ ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడినటువంటి ప్రత్యేక సమావేశానికి అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవాలయాలు నిర్మించడం వలన సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా చరిత్ర గల దేవాలయాల పునర్నిర్మాణం కోసం చేయూతనందించిందని తెలుపుతూ ఈ సేవా భావం ప్రక్రియ కొనసాగింపులో భాగంగా



నేడు లక్ష్మీపూర్ లో శ్రీ లక్ష్మీ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,01,116 విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులను సూచిస్తూ సకాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర శరత్ బాబు, కోశాధికారి సిహెచ్. జితేందర్రావు, ప్రసాద్, కిరణ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి ని ఆత్మీయంగా సత్కరించారు.

## ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అనేక ప్రయోజనాలు

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** శివారం వద్ద గోదావరినదిపై రూ.300 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జితో మంథని నియోజక వర్గ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం మంథని గోదావరినది తీరంలో బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లా శివ్వారం నుంచి మంథని గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. అయితే గోదావరినదిపై నిర్మించే బ్రిడ్జితో ప్రజలు ఎలాంటి ఉపయోగం లేదని, కేవలం ఎమ్మెల్యే బంధువర్గం ప్రయోజనాల కోసమేనన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో ఎమ్మెల్యే బంధువైన వ్యక్తికి 50 ఎకరాల భూములు ఉన్నాయని, రియల్ ఎస్టేట్‌లో వాటి ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. మంథని గోదావరినది నుంచి కూచిరాజ్‌పల్లి వద్దనే రోడ్డు కలుస్తుందని, ఎక్కడా హైవేకు కనెక్ట్ లేదన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే శివ్వారం వెళ్లిన ప్రజలకు అక్కడి నుంచి చెన్నూర్ వెళ్లాలంటే సుమారు 20 కిలో మీటర్ల మేర వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిపురం వద్ద గోదావరనదిపై పెద్ద వంతెన నిర్మించారని, ప్రస్తుతం ఆ వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో మంథని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. కేవలం బంధు మిత్రులు తప్ప ఎలాంటి వ్యాపారలావాదేవీలు అటువైపు లేవన్నారు. వేలాలలో ఉన్న ఎమ్మెల్యే



బంధువులతో పాటు, రియల్ ఎస్టేట్ భూముల ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి అని విమర్శించారు. అయితే తాము ఈ ప్రాంత ప్రజల అవసరాలను గురించి ఆనాడే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనేక ఏండ్ల క్రితం అడవిసోమన్‌పల్లి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని నిర్మించిన బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థలో ఉందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జికి ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మంథని ప్రజల గురించి ఆలోచించి ఉంటే బోయిన్‌పేట, గొల్లగూడెం, కూచిరాజ్‌పల్లి వాసులకు మేలు జరిగేలా రింగ్‌రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే ఈ ప్రాంత ప్రజలపై చిత్త శుద్ధి ఉంటే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చేయాలన్నారు.

## ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయాలి



**ఉప్పల్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** ఉప్పల్–నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఉప్పల్ వర్తక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నత్త నడకన సాగుతున్న పనులకు వ్యతిరేకంగా ఈనెల 4వ తారీకు ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించాలని ఉప్పల్ గ్రామ పెద్దలు, వర్తక సంఘం, అన్ని పార్టీల నాయకులు నిర్ణయించారు. ఈ నిరసనతో ప్రభుత్వాలు స్పందిస్తాయని అన్నారు.

## రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునికి సన్మానం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** బీజేపీ రంగా రెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి ని రాజేంద్రనగర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రంగా రెడ్డి జిల్లా రూరల్ ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమ లో రంగా రెడ్డి జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు సీనియర్ నాయకులూ యాదగిరి , వై.గోపాల్ పాల్గొన్నారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని, స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ



స్త్రీలకు అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రూ.165 కోట్ల నిధులను అందుకున్న అంకుర ఆసుపత్రి

**ఖైరతాబాద్, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** మహిళలు, పిల్లల కోసం సూపర్–స్పెషాలిటీ టెరిషియరి, క్వాట ర్నరీ కేర్ సేవలలో ప్రత్యేకత కలిగిన ప్రముఖ ఆరో గ్య సంరక్షణ ప్రదాత అంకుర ఆసుపత్రి, ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) నుండి రూ.165 కోట్ల నిధులను విజయవంతంగా అందుకున్నట్లు అంకు ర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఎండీ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఉన్నం వెల్లడించారు. ఈ వ్యూహాత్మక పెట్టు బడి అంకుర యొక్క ప్రతిష్టాత్మక విస్తరణ ప్రణాళి కలకు మద్దతు ఇవ్వనుందన్నారు. భారతదేశం అంతటా దాని మార్కెట్ కార్యకలాపాలను బలోపే తం చేయడానికి, ఆరోగ్య సంరక్షణ అవకాశాలను



మెరుగు పరచడానికి దాని దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఆసియా అభివృ ద్ధి బ్యాంకు నుండి ఈ ముఖ్యమైన ఆర్థిక సహాయం అందుకోవడం భారత దేశంలో మహిళలు, పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే తమ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఇది మా పీడియాట్రిక్, ప్రసూ తి మరియు గైనకాలజీ సేవలను మెరుగుపరచ డానికి, మా సౌకర్యాలను విస్తరించడానికి, మరిన్ని కుటుంబాలను చేరుకోవడానికి, వారు అత్యున్నత ప్రమాణాలతో కూడిన సంరక్షణను పొందేలా చూ సుకోవడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. విస్తరణ వ్యూహంలో భాగంగా, అంకుర హాస్పిటల్స్ భార తదేశంలోని కీలక నగరాల్లో కొత్త అత్యాధునిక సౌక ర్యాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించిం ద న్నారు. ప్రసూతి గైనకాలజీలో ప్రపంచ స్థాయి సంర క్షణను అందించడంలో అంకుర హాస్పిటల్స్ ప్రత్యేక త కలిగి ఉంది, సాధారణ ప్రసవాలు, సిజేరియన్ విభాగాలు, సంతానోత్పత్తి చికిత్సలు, హై–రిస్క్ ప్రసూతి , సమగ్ర ప్రినేటల్, ప్రసవానంతర సంరక్షణ వంటి సేవలను అందిస్తుందన్నారు. ఈ ఆసుపత్రి లో లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు, వివిధ స్త్రీ జననేం ద్రియ పరిస్థితులకు చికిత్సతో సహా గైనకాలజీలో అధునాతన శస్త్రచికిత్స పరిష్కారాలు కూడా ఉ న్నాయన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- 4 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**కనగల్లు, ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** సన్నబియ్యం పథకం పేదలకు ఒక వరం లాంటిదని ఈ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనముల మరియు సినీమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని జీయ డవెల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి నుంచి నేటి వరకు దృఢ సంకల్పంతో పనిచేస్తుందని గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్రం తేవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడిందని అదే క్రమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావంలో కూడా కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రముఖ పాత్ర వహించి రాష్ట్ర విభజన ఏర్పాట్లు కీలక భూమిక పోషించిందని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు ఈయని హామీలను కూడా దశలవారీగా అమలు చేస్తూ పేదల పక్షాన నిలబడుతుందని తెలియజేశారు. ప్రధాన ప్రత్యక్ష పార్టీలు బి ఆర్ఎస్, బిజెపి పార్టీలు పనిగట్టుకున అధికార పార్టీ నీ విమర్శిస్తున్నాయని వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ,2 లక్షల రైతు రుణమాఫీ, ఎకరానికి 6 వేల రైతు భరోసా పథకం అమలు, రాజీవ్ యువ వికాసం పథక్ కింద నాలుగు లక్షల రూపాయల లోపు అరత ఉన్న నిరుద్యోగ కుటుంబానికి ఉపాధి కల్పన, రాజకీయ పార్టీలకతీతంగా భారత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అందజేయాలని సంకల్పంతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సహచర మంత్రుల మందరం కలిసికట్టుగా పనిచేస్తూ అప్పులతో కూడుకున్న తెలంగాణని అభివృద్ధిలో నడపడానికి సమన్వయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని తెలియజేశారు. నా నియోజకవర్గంలో జి ఎడవల్లి గ్రామం అంటే నాకు ఎంతో అభిమానం అని నేను ఎప్పుడు వచ్చిన ప్రజలు నాకు బ్రహ్మరథం పడతారని వారి ఆశయాలకు అనుగుణంగానే ఈ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరస్థానని ఎన్ని నిధులు ఇచ్చైనా ప్రతి గల్లీని సుందరవందంగా తీర్చిదిద్దానని ఆ ప్రజలకు హామీ ఇచ్చారు. పొనుగోడు, నర్సింగ్ బట్ల, కంచనపల్లి, బక్కదాయకట చెరువులకు ఎంఆర్పి ప్రధాన కాలువ ద్వారా లిఫ్టు పనులను ఈనెల 7న పనులను ప్రారంభించినట్లు మంత్రి తెలియజేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం పేదలకు వరం లాంటిదని, జిల్లాలో 84 4 గ్రామ పంచాయతీలలో సరఫరా చేయాలంటే ప్రస్తుతం పండించే సన్నధాన్యం బియ్యం సరఫరా సరిపోదని ప్రతి ఒక్కరు దొడ్డు రకం ధాన్యాన్ని తగ్గించి సన్న రకం ధాన్యాన్ని పండించడంలో త్వర చూపాలని దీనికి మహిళలు ప్రత్యేకంగా పొరచూపాలని వారిని విజ్ఞప్తి చేశారు. సభ కార్యక్రమాని కంటే ముందు 4 నాలుకోట్ల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన, జి అడవులు వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు తెలుపు రేషన్ కార్డు దరులకు సన్న బియ్యం కిట్లను. ఈ సభలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్



శ్రీనివాస్, డి సి ఓ ఛాయాదేవి, పత్య నాయక్ డిఆర్డిఓ వై శేఖర్ రెడ్డి, ఆర్డిఓ అశోక్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో పద్మ, ఎంపీడీవో సిటి జయరాం, ఆర్ ఐ లు సునీత, మర్రి యాదగిరి, ఏపీఎం హరి,ఆర్టిఏ జిల్లా సభ్యుడు కే రాజారెడ్డి మాజీ జెడ్పిటిసిలు నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మందడి రామచంద్రారెడ్డి, భారత వెంకటేశం ప్రభుత్వ న్యాయవాది నాంపల్లి నరసింహమాజీ సర్పంచులు గోలి జగాల్ రెడ్డి, నర్సింగ్ కృష్ణయ్య గౌడ్, మెరుగు శివయ్య, బోగరి రాంబాబు, డీ నరేందర్ రెడ్డి, డి వెంకట్ రెడ్డి, బిక్షం యాదవ్, జి నరసింహ యాదవ్, ఓర్సు పెంటయ్య, పర్సనబోయిన రాజీవ్, గోలి నర్సిరెడ్డి, అడ్వకేట్ వెంక రెడ్డి, జి అనుపు రెడ్డికొప్పుల యాదగిరి రెడ్డి . దిలీప్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కోరి శంకర్, దొంతర బోయిన శివకుమార్, పోలే విజయ్ కుమార్, పంచాయతి రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు. మహిళా సంఘాల సీసీలు, వి బి కే ల వివిధ హోదాలో ఉన్న ప్రజా పతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విపణి



## కొత్త ఆర్థిక సంవత్సరం..

# 1,160 పాయింట్లు పడిన సెన్సెక్స్

కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి రోజు స్టాక్ మార్కెట్ సూచీలు భారీగా పతనమ వుతున్నాయి. బీఎస్ఈకి చెందిన సెన్సెక్స్ ఏకంగా 1160 పాయింట్లు పడిపోయి 76,261కు చేరింది.ఎన్ఎస్ఈ ఆధ్వర్యంలోని నిఫ్టీ 280 పాయింట్లు పడిపోయి 23,243 మార్కు వద్ద కదలాడుతుంది. దాంతో ఈరోజు మార్కెట్ సెషన్‌లో ప్రస్తుత సమయం వరకు మదుపర్ల సంపద దాదాపు రూ.4 లక్షల కోట్లు ఆవిరైంది. భారీగా మార్కెట్ సూచీల పతనానికిగల కారణాలను మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. 2025 ఏప్రిల్ 2న అమెరికా సుంకాల విధింపు నిర్ణయాలపై స్పష్టత ఇవ్వనున్నట్లు యూ ఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. టారిఫ్ విధానాలపై అనిశ్చితి నెలకొనడం వాణిజ్య యుద్ధ భయాలను రేకెత్తిస్తుంది. దాంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహ రిస్తున్నారు. అమెరికా భారత్‌ను నేరుగా టార్గెట్ చేయనప్పటికీ, ప్రపంచ మార్కెట్ సెంటిమెంట్ ప్రభావం భారత మార్కెట్లపై కనిపిస్తుంది. ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించడంతో సూచీలు పతనమవుతున్నాయి. ఎఫ్ఎంసీజీ, ఆయిల్ అండ్ గ్యాస్ మినహా చాలా రంగాల సూచీలు నష్టాల్లో కదలాడుతున్నాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా భారీగానే క్షీణించాయి. ఇటీవల మార్కెట్లు పడి క్రమంగా పుంజుకున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు పూనుకుంటున్నారు. అంతర్జా తీయ వాణిజ్య ఉద్రిక్తతలతో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ తగ్గుతుంది. దాంతో దేశీయ దిగుమతులకు అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది.

## రెనో గూటికి నిస్సాన్..

న్యూఢిల్లీ: దేశంలోని జపనీస్ కంపెనీ నిస్సాన్ వాటాను ఫ్రెంచ్ ఆటో రంగ దిగ్గజం రెనో కొనుగోలు చేయనుంది. దాంతో దేశీ భాగస్వామ్య కంపెనీ(జేవీ) రెనో నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్(ఆర్ఎన్ఏఐపీఎల్)ను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ జేవీలో నిస్సాన్‌కుగల 51 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు రెనో తాజాగా పేర్కొంది. తద్వారా జేవీలో 100 శాతం వాటా పొందనున్నట్లు, కొనుగోలు ఒప్పందం(ఎస్‌పీఏ) కుదిరినట్లు తెలియజేసింది. అయితే వాటా విలువను వెల్లడించలేదు. ఈ లావాదేవీ తదుపరి రెనో నిస్సాన్ జేవీలో రెనో గ్రూప్ వాటా 100 శాతానికి చేరనుంది.

# శ్రుతి మించుతోన్న జిబ్లీ



ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్, వాట్సాప్.. ఇలా ఏ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఓపెన్ చేసినా ఫీడ్ మొత్తం జిబ్లీ ఫొటోలతో నిండి పోతోంది.సామాన్యులు, సినీ తారలు, రాజకీయ నాయకులు, క్రీడా ప్రముఖులు, వ్యాపారవేత్తలు.. ఇలా అంతా కార్టూన్ తరహా ఫొటోలను పంచుకుంటూ మురిసిపోతున్నారు. ఎడాపెడా ఫొటోలు అప్‌లోడ్ చేస్తుండడంతో.. నెట్టింట ఈ నయా ట్రెండ్ ఊపేస్తోంది. అయితే అలా అప్‌లోడ్ చేసే ముందు ఇది ఎంతవ రకు సురక్షితం అనే ఆలోచన మీలో ఎంతమంది చేస్తున్నారు?..ఏఐ బేస్డ్ చాట్‌బాట్ యూజర్లను ఆకర్షించేందుకు ఆయా కంపెనీలు కొత్త ఫీచర్లను తీసుకొస్తున్నాయి. ఇందులో భాగంగానే.. ఓపెన్ ఏఐ సంస్థ ఇటీవల చాట్‌జీపీటీలో జిబ్లీ స్టూడియోను ప్రవేశపెట్టింది. తమకు కావాల్సిన ఫొటోను ఎంచుకుని.. ఫలానా స్టైల్‌లో కావాలని కోరితే చాలూ.. ఆకర్షనీయమైన యానిమేషన్ తరహా ఫొటోలను సృష్టించుకోవచ్చు. ఈ ట్రెండ్ విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావడంతో ఇతర ఏఐ ప్లాట్‌ఫామ్‌లు సైతం ఇవే సదుపాయాన్ని అందిస్తున్నాయి. అయితే ఆ వాడకం పరిధి దాటి శ్రుతిమించి



పోతోంది.ఏదైనా మనం ఉపయోగించినదాన్ని బట్టే ఉంటుంది. అది సాంకేతిక విషయంలో అయినా సరేనని నిపుణులు తరచూ చెబుతుంటారు. అలాగే జిబ్లీ స్టైల్ ఏఐ ఇమేజ్ జనరేటర్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలంటు న్నారు. సృజనాత్మకత మరీ ఎక్కువైపోయినా.. భద్రతా పరమైన సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. మరోవైపు వ్యక్తిగతమైన ఫొటోలను ఏఐ వ్యవస్థల్లోకి అడ్డగోలుగా అప్‌లోడ్ చేస్తే.. అవి ఫేషియల్ డాటాను సేకరించే ప్రమాదమూ లేకపోలేదని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఇలాగే కొన్ని కంపెనీలు వ్యక్తిగత డాటాను తమ అల్గారిథమ్‌లలో ఉపయోగించుకుంటున్న పరిస్థితులను నిపుణులు ఉదాహరిస్తున్నారు.వ్యక్తిగత ఫొటోలను అప్‌లోడ్ చేసేటప్పుడు.. ఆ జనరేటర్‌ను క్షుణ్ణంగా పరిశీలించండి. ప్రైవసీ పాలసీల విషయంలో నమ్మదగిందేనా? కాదా? అనే విషయాన్ని నిర్ధారించుకోండి. అందుకోసం సదరు జనరేటర్ గురించి నెట్‌లో క్షుణ్ణంగా తెలుసుకోవాలి. దానికి యూజర్లు ఇచ్చే రివ్యూలను చదవాలి. అన్నికంటే ముఖ్యమైన విషయం.. సున్నితమైన అంశాల జోలికి పోకపోవడం. చిన్నపిల్లల ఫొటోలను ప్రయత్నించకపోవడమే మంచిది. మరీ ముఖ్యమంగా ప్రముఖుల ఫొటోలను ప్రయత్నించకపోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. భవిష్యత్తులో ఇది చట్టపరమైన చర్యలకు అవకాశం కూడా ఇచ్చే ప్రమాదం ఉందంటున్నారు.ప్రస్తుతానికి.. ఛాట్‌జీపీటీ, గూగుల్ జెమినీ, ఎక్స్ గ్రోక్, డీప్ఏఐ, ప్లేగ్రౌండ్ఏఐలు.. పరిమితిలో ఉచితంగా,అలాగే పెయిడ్ వెర్షన్‌లలోనూ రకరకాల ఎఫెక్ట్‌లతో ఈ తరహా ఎఫెక్ట్‌లను యూజర్లకు అందిస్తున్నాయి. వీటితో పాటు జిబ్లీ ఏఐ కూడా స్టూడియో జిబ్లీస్టైల్ ఆర్ట్ వర్క్‌తో ఫొటోలను చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పర్సనల్ డాటా తస్కరణ.. సైబర్ నేరాలు పెరిగిపోతున్న రోజుల్లో ఏ టెక్నాలజీని అయినా.. అదీ సరదా కోణంలో అయినా ఆచితూచి.. అందునా పరిమితంగా వాడుకోవడం మంచిదనేది సైబర్ నిపుణుల సూచన.

## 60 నిమిషాలు.. 10 లక్షల మంది యూజర్లు

ఓపెన్ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జీపీటీ కేవలం ఒకే గంటలో పది లక్షల మంది యూజర్లను సంపాదిం చినట్లు కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. కంపెనీ ఇటీవల ప్రారంభించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆర్ట్ స్టూడియో జీబ్లీకి ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఇలా చాట్‌జీపీటీకి వినియోగదారులు పెరుగుతున్నట్లు చెప్పారు.ఈమేరకు ఆల్ట్‌మన్ తన ఎక్స్(గతంలో ట్విట్టర్) ఖాతాలో ఈ విషయాన్ని పంచుకున్నారు.26 నెలల క్రితం చాట్‌జీపీటీ ప్రారంభించిన సమయంలో అత్యంత క్రేజ్‌తో క్షణాల్లో ఈ ప్లాట్‌ఫామ్ వైరల్ అయి ఐదు రోజుల్లో 10 లక్షల మంది యూజర్లను సంపాదిం చుకున్నట్లు ఆల్ట్‌మన్ చెప్పారు. కానీ కొత్తగా ప్రవేశపెట్టిన బీబ్లీ స్టూడియో ద్వారా చాట్‌జీపీటీ గతంలో కంటే మరింత వైరల్ అయి కేవలం గంటలోనే 10 లక్షల మంది యూజర్ల బేస్‌ను సంపాదించిందని వివరించారు. ప్రస్తుతానికి కంపెనీ మొత్తం వినియోగదారుల సంఖ్యను విడుదల చేయలేదు. ఈ కొత్త ఫీచర్‌ను ఓపెన్ఏఐ గత వారం జీపీటీ-4ఓలో ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఎలాంటి ఎక్స్‌టర్నల్ టూల్స్ అవసరం లేకుండా నేరుగా చాట్‌జీపీటీలోనే టెక్స్ట్, యూజర్ ఫొటోలు అప్‌లోడ్ చేసి బీబ్లీ ఇమేజ్‌లను పొందవచ్చు.ఇప్పటికే చాలామంది యూజర్లు తమ సెల్ఫీలు, పెంపుడు జంతువులు, కుటుంబ చిత్రాలు.. చాట్‌జీపీటీలో అప్‌లోడ్ చేసి జీబ్లీ ఫొటోలను పొందుతున్నారు. వాటిని తమకు చెందిన వివిధ సామాజిక మాధ్యమ ఖాతాల్లో షేర్ చేస్తున్నారు.

## గుడ్ల ధరలు

హైదరాబాద్ ₹

వరంగల్ ₹

**బంగారం ధరలు (10 గ్రాములు)**

హైదరాబాద్

₹ (22 క్యారెట్లు)

₹ (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**

హైదరాబాద్

₹

# అమల్లోకి కొత్త ఆర్థిక మార్పులు

నూతన ఆర్థిక సంవత్సరంలో కొన్ని కీలక ఆర్థిక మార్పులు చోటుచేసుకున్నాయి. ఆదాయపన్ను దగ్గర్నుంచి క్రెడిట్ కార్డు రివార్డులు, టీడీఎస్ వరకు జరిగే ఈ మార్పుల ప్రభావం.. వ్యక్తిగత బడ్జెట్, ఆర్థిక ప్రణాళికలపై కచ్చితంగా ఉంటుంది. వీటిపై ఓసారి దృష్టి సారిద్దాం.2025-26 బడ్జెట్‌లో కొత్త ఆదాయపన్ను విధానంలో కల్పించిన పన్ను ప్రయోజనాలు 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేశాయి. నూతన విధానంలో రూ.12 లక్షలకు మించకుండా ఆదాయం ఉన్న వారు పన్ను చెల్లించక్కర్లేదు. వేతన జీవులు అయితే స్టాండర్డ్ డిడక్షన్ రూ.75వేలతో కలుపుకుని రూ.12.75 లక్షలకు మించని ఆదాయంపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉపశమనం కల్పించారు.వేతన జీవులు, పెన్షనర్లకు ఇంతకుముందు వరకు నూతన పన్ను విధానంలో రూ.50 వేలుగానే ఉన్న స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనం రూ.75 వేలకు పెరిగింది.60 ఏళ్లు నిండిన వృద్ధులకు (సీనియర్ సిటిజన్స్) బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లపై వడ్డీ ఆదాయం ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50వేలు మించితే టీడీఎస్ అమలు చేసేవారు. ఇప్పుడు ఈ పరిమితి రూ.లక్షకు పెంచారు. దీంతో వృద్ధులకు పెద్ద ఉపశమనం దక్కింది. 60 ఏళ్లలోపు ఉన్న డిపాజిట్లకు వడ్డీ ఆదాయం రూ.40వేలు మించితే టీడీఎస్ అమలు చేస్తుండగా, ఈ పరిమితి రూ.50వేలకు పెరిగింది.ఇన్సూరెన్స్ బ్రోకర్లకు వచ్చే కమీషన్ ఆదాయం ఏడాదిలో రూ.15,000 మించితే టీడీఎస్ అమలు చేస్తుండగా, ఈ పరిమితి రూ.20,000కు పెరిగింది.యాక్టివ్‌గా లేని (కార్యకలాపాల్లేని) ఖాతాలకు అనుసంధానమైన యూపీఐ ఐడీలు ఇక పనిచేయవు. భద్రత దృష్ట్యా వీటిని డీయాక్టివేట్ చేయనున్నారు. తమ ఖాతాలను యాక్టివ్‌గా మార్చుకుని తిరిగి యూపీఐ ఐడీ క్రియేట్ చేసుకోవచ్చు.సెబీ ఆదేశాల ప్రకారం మ్యూచువల్ ఫండ్స్ కొత్త పథకాల (ఎన్ఎఫ్ఓలు) రూపంలో ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసిన నిధులను, ఇష్యూ ముగిసిన తర్వాత 30 పనిదినాల్లో ఇన్వెస్ట్ చేయడం తప్పనిసరి.స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (సిఫ్) పేరుతో సెబీ ప్రకటించిన కొత్త తరహా పెట్టుబడుల విభాగం ఆచరణలోకి రానుంది. ఇన్వెస్టర్లు కనీసం రూ.10 లక్షలతో ఇందులో పెట్టుబడులు పెట్టుకోవచ్చు. ఇన్వెస్టర్లు తమ డీమ్యాట్ అకౌంట్ స్టేట్‌మెంట్‌లు, కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్లను నేరుగా డిజీలాకర్‌లోకి వెళ్లేలా చేసుకోవచ్చు. తద్వారా ఇన్వెస్టర్లు, వారి నామినీలు ఈక్విటీ పెట్టుబడుల వివరాలను కోరుకున్నప్పుడు సులభంగా పొందేందుకు వీలుంటుంది.ఎస్‌బీఐ తన క్రెడిట్ కార్డుల్లో కొన్ని రకాలపై రివార్డు పాయింట్ల పరంగా చేసిన మార్పులు అమల్లోకి వచ్చేశాయి. దీంతో సింప్లీ క్లిక్ ఎస్‌బీఐ కార్డు దారులు స్విగ్గీ షాపింగ్‌పై ప్రస్తుతం పొందుతున్న పది రెట్ల రివార్డు పాయింట్లు కాస్తా ఐదు రెట్లకు తగ్గిపోయాయి.అమెరికా డిమాండ్ల మేరకు ఆ దేశం నుంచి దిగుమతయ్యే కొన్ని రకాల ఉత్పత్తులపై భారత్ టారిఫ్‌లు తగ్గించాలనుకుంటోంది. దీని ఫలితంగా అమెరికా నుంచి వచ్చే యాపిల్స్, బాదం, ఆటో ఉత్పత్తుల ధరలు దిగిరావొచ్చు.




# సొరంగాల స్వర్గం..



## ప్రభుత్వ కృషి అమోఘం

మనం ఏదైనా రైలులో లేదా బస్సులో ప్రయాణించిన ప్పుడు ఆ దారిలో మనకు సొరంగాలు ఎదురైనప్పుడు అద్భుతమైన అనుభూతికి లోనవుతుంటాం. అలాంటి సందర్భాల్లో మళ్లీమళ్లీ అలాంటి సొరంగాల గుండా వెళ్లాలని అనిపిస్తుంటుంది.ఇక చిన్నపిల్లలైతే సొరంగ మార్గం గుండా వెళ్లినప్పుడు ఒక్కసారిగా చీకటి ప్రదేశంలోకి వెళ్లడం, తరువాత వెలుతురులోకి రావడాన్ని చూసినప్పుడు కేరింతలు కొడుతూ, భలేగా ఎంజాయ్ చేస్తుంటారు. మరి ఇలాంటి అనేక సొరంగ మార్గాలు కలిగిన దేశమేదో తెలుసా? స్విట్జర్లాండ్‌విస్తృతమైన సొరంగమార్గాలకు ప్రసిద్ది చెందింది. దేశంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానించడంలో ఈ సొరంగాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. ఇవి అటు రైలు మార్గంలోనూ ఇటు, రోడ్డు మార్గంలోనూ కనిపిస్తాయి. ఈ సొరంగ మార్గాల నిర్మాణానికి స్విట్జ ర్లాండ్ ప్రభుతం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. అటు రైలు, ఇటు రోడ్డు మార్గాల్లో విరివిగా సొరంగాలను నిర్మిస్తూ ప్రయాణాలను వేగవంతం చేస్తోంది. ఈ సొరంగమార్గాలు దేశ ప్రజలనే కాకుండా పర్యాటకులను కూడా అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఇటువంటి సొరంగమార్గాల్లో పలు విశేషాలు కలిగినవాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైల్వే టన్నెల్.. గోథార్డ్ బేస్ టన్నెల్ దీని నిర్మాణానికి 20 ఏళ్లు పట్టింది. భూమి ఉపరితలానికి ఎనిమిదివేల అడుగుల లోతున ఈ రైలు సొరంగాన్ని నిర్మించారు. నీట్ గోథార్డ్ బేస్ టన్నెల్ అని దీనిని పిలుస్తున్నారు. 57 కిలో మీటర్ల పొడవైన ఈ రైల్వే టన్నెల్ ప్రపంచంలోనే అతి పొడవైన రైలు సొరంగంగా గుర్తింపు పొందింది. జురిచ్ నుంచి మిలాన్ నగరాన్ని కలిపేందుకు ఈ రైలు మార్గం ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో రైలు గంటకు 240 కిలో మీటర్ల వేగంతో నడుస్తుంది. ఈ రైల్వే టన్నెల్ నిర్మాణానికి స్విస్ ప్రభుత్వం రూ. 65 వేల కోట్లు ఖర్చు చేసింది.స్విట్జర్లాండలోని గోథార్డ్ రోడ్డు టన్నెల్ దేశంలోని గోస్చెనెన్ దగ్గర మొదలైన దక్షిణాన టిసినోలోని ఐరోలో వరకు కొనసాగుతుంది. ఇది ఆల్ప్స్ ప్రధాన మార్గమైన సెయింట్ గోథార్డ్ పాస్ వద్ద 16.9 కిలోమీటర్లు (10.5 మైళ్ళు) పొడవున నిర్మితమయ్యింది. 1980 నాటికి ఇది ప్రపంచంలోనే అతి పొడవైన రోడ్డు సొరంగంగా ఇది పేరొందింది. బాసెల్ నుంచి చియాస్సో వరకు వెళుతుంది. దీనిలో రెండు లేన్‌లు ఉన్నాయి. దీనిలో ఒక మార్గాన్ని ద్విచక్రవాహనాల కోసం కేటాయించారు. ఈ సొరంగం గరిష్టంగా 1,175 మీటర్లు (3,855 అడుగులు) ఎత్తు కలిగివుంది. ఉత్తర పోర్టల్ నుండి ఈ మార్గం 10.3 కిలోమీటర్లు (6.4 మైళ్ళు) పొడవు కలిగివుంది.లోట్స్‌బర్గ్ బేస్ టన్నెల్ (ఎల్‌బీటీ) లోట్స్‌బర్గ్ లైన్‌లోని 34.57 కిమీ (21.48 మైళ్ళు) రైల్వే బేస్ టన్నెల్. ఇది స్విట్జర్లాండ్‌లోని బెర్నీస్ ఆల్ప్స్ గుండా పాత లోట్స్‌బర్గ్ టన్నెల్ వరకూ సాగుతుంది . ఇది ఫ్రూటిజెన్ , బెర్న్, రారాన్ , వాలాయిస్ మధ్య నడుస్తుంది. ఆల్ప్స్ పర్వతాల గుండా ఈ లోట్స్‌బర్గ్ బేస్ టన్నెల్‌ను నిర్మించారు. ఎల్‌బీటీ నిర్మాణం 1999లో ప్రారంభమై, 2007లో పూర్తయింది. మొదటి రైలు కార్యకలాపాలు 2007 డిసెంబర్‌లో ప్రారంభమయ్యాయి. అయితే 2020లో ఈ మార్గంలోకి నీరు, ఇసుక ప్రవేశించడంతో తాత్కాలికంగా ఈ సొరంగాన్ని మూసివేశారు. అనంతరం సొరంగం లోపల అవసరమైన మరమ్మతులు చేశారు. 2020 చివరిలో రవాణా కోసం ఈ సొరంగాన్ని తిరిగి సిద్ధం చేశారు. దీంతో అదే ఏడాది ఏప్రిల్ 27న ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి

## జాతీయం అంతర్జాతీయం

## రెండేళ్లలో తొలిసారి

# ధరలు పెంపు

దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజవాయువు ధరలను భారత్ రెండేళ్లలో తొలిసారిగా పెంచింది. ఏప్రిల్ 1 నుంచి ఏపీఎం(అడ్మినిస్ట్రేటెడ్ ప్రైసింగ్ మెకానిజం) గ్యాస్ ధరను 10 లక్షల థర్మల్ యూనిట్లకు 6.50 డాలర్ల నుంచి 6.75 డాలర్లకు పెంచినట్లు పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖకు చెందిన పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలిసిస్ విభాగం నోటిఫికేషన్‌లో పేర్కొంది.ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్(ఓఎన్‌జీసీ), ఆయిల్ ఇండియా లిమిటెడ్‌లు నామినేషన్ ప్రాతిపదికన కేటాయించిన క్షేత్రాల నుంచి ఉత్పత్తి చేసే సహజ వాయువును ఏపీఎం గ్యాస్ అంటారు. ఈ గ్యాస్‌ను 'అడ్మినిస్ట్రేటెడ్ ప్రైసింగ్ మెకానిజం' వద్ద వినియోగదారులకు విక్రయిస్తారు.ఇంట్లో వంట అవసరాలకు పైపుల ద్వారా సహజ వాయువుగా ఈ గ్యాస్‌ను సరఫరా చేస్తారు. ఆటోమొబైల్స్ అవసరాల కోసం కంప్రెస్డ్ నేచరల్ గ్యాస్‌గా మారుస్తారు. ప్రభుత్వం రూపొందించిన రోడ్ మ్యాప్‌కు అనుగుణంగా రెండేళ్లలో తొలిసారి ధరల పెంపును అమలు చేశారు. 2023 ఏప్రిల్‌లో దేశీయంగా ఉత్పత్తి అయిన సహజ వాయువు ధరలను మిలియన్ థర్మల్ యూనిట్లకు 4 డాలర్లు నుంచి గరిష్టంగా 6.5 డాలర్లుగా పరిమితిని విధించారు. ధరల పెంపుకు సంబంధించి నిపుణుల కమిటీ నివేదికను గతంలో కేంద్ర కేబినెట్ ఆమోదించింది. 2027 వరకు 0.5 డాలర్లు పెంచాలని సూచించింది. 2023 నుంచి రెండేళ్లపాటు ఎలాంటి పెంపు తీసుకోలేదు. ఈ గడువు ముగియడంతో తాజాగా 0.25 డాలర్ల పెంపు అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చే రెండేళ్ల పాటు రేట్లు మారవని, ఆ తర్వాత మరో 0.25 డాలర్లు పెంచాలని కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయించింది.కంప్రెస్డ్ నేచరల్ గ్యాస్ (సీఎన్‌జీ) అనేది అధిక పీడనం వద్ద నిల్వ చేసి ఉపయోగించేందుకు వీలైన గ్యాస్. దీన్ని ప్రధానంగా మీథేన్, గ్యాసోలిన్, డీజిల్ లేదా బొగ్గు వంటి సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా వినియోగాస్తున్నారు. కార్లు, బస్సులు, ట్రక్కులు, ఆటోరిక్షాలు సహా ఆటోమొబైల్స్‌కు ప్రత్యామ్నాయ ఇంధనంగా సీఎన్‌జీని విస్తృతంగా వాడుతున్నారు. గ్యాసోలిన్ లేదా డీజిల్, పెట్రోల్‌తో పోలిస్తే తక్కువ ఉద్గారాలు విడుదల చేస్తుంది.




# అమెరికాలోనే చనిపోతా

## ఎలాన్ మస్క్

**విస్కాన్సిన్(జనంసాక్షి):** టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ అమెరికా పట్ల తన తిరుగులేని నిబద్ధతను ప్రకటించారు. 'నేను ఎక్కడికీ వెళ్లను. అమెరికాలోనే ఉంటా.ఇక్కడే చచ్చిపోతా. అంగారక గ్రహం మీదికి నేను వెళ్లినా అది కూడా అమెరికాలో భాగంగానే ఉండిపోతుంది'అంటూ ఆదివారం విస్కాన్సిన్ టౌన్‌హాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా మస్క్ ఇద్దరు విస్కాన్సిన్ ఓటర్లకు పది లక్షల విలువైన చెక్కులను అందజేశారు. తన రాజకీయ గ్రూపునకు వీరిద్దరినీ ప్రతినిధులుగా ప్రకటించారు. త్వరలో జరగనున్న విస్కాన్సిన్ సుప్రీంకోర్టు ఎన్నికలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అజెండాకు, నాగరికత భవిష్యత్తుకు కీలకమైనవని పేర్కొన్నార



## వారి పంతాలు,పట్టింపులు,విద్వేషాలతో

# ప్రజలను చంపేస్తున్నారు

### పుతిన్, జెలెన్‌స్కీ మధ్య అంతులేని విద్వేషం

### శాంతి యత్నాలను ముందుకు సాగనివ్వడం లేదు

### అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం

వాషింగ్టన్: రష్యా, ఉక్రెయిన్ అధినేతలు పుతిన్, జెలెన్‌స్కీలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి రుసరుసలాడారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని నివారించి, శాంతిని నెలకొల్పడానికి తాను చేస్తున్న ప్రయత్నాలను వారు ముందుకు సాగనివ్వడం లేదని మండిపడ్డారు. ఆ ఇద్దరు నాయకుల మధ్య అంతులేని విద్వేషం కనిపిస్తోందని చెప్పారు. అయినప్పటికీ యుద్ధాన్ని ముగించే విషయంలో ఇప్పటికే ఎంతో పురోగతి సాధించానని అన్నారు. ఆదివారం ఫ్లోరిడాలోని తన ప్రైవేట్ క్లబ్ 'మర్-అ-లాగో'లో 'ఎన్‌బీసీ న్యూస్'వార్తా సంస్థకు ట్రంప్ ఇంటర్వ్యూ ఇచ్చారు.జెలెన్‌స్కీ విశ్వసనీయతను పుతిన్ ప్రశ్నించడం తనకు నచ్చలేదని చెప్పారు. శాంతి ఒప్పందంపై సంతకం చేసే హక్కు జెలెన్‌స్కీకి లేదని, ఉక్రెయిన్‌కు బాహ్య పరిపాలన అవసరమని పుతిన్ చేసిన వ్యాఖ్యల పట్ల ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే రష్యాపై మరిన్ని ఆంక్షలు విధిస్తామని పరోక్షంగా సంకేతాలిచ్చారు. రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత పుతిన్ పట్ల సానుకూల ధోరణితో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు హఠాత్తుగా స్వరం మార్చేయడం చర్చనీయాంశంగా మారింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం విషయంలో తాను అనుకున్నది అనుకున్నట్లుగా జరగకపోవడం పట్ల ఆయన ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని నిలిపివేస్తానంటూ పుతిన్ తనకు హామీ ఇచ్చారని, ఈ విషయంలో ఆయన వెనక్కి తగ్గబోరని భావిస్తున్నట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. పుతిన్ తనకు ఎన్నో ఏళ్లుగా తెలుసని, తాము కలిసి పనిచేస్తామని అన్నారు. కాల్పుల విరమణకు పుతిన్ ఎప్పుడు అంగీకరిస్తారో చెప్పలేనని, దానిపై సైకలాజికల్ డెడ్‌లైన్ ఉందని వెల్లడించారు. ఉక్రెయిన్‌కు ఇన్నాళ్లూ అందించిన ఆర్థిక, సైనిక సాయానికి బదులుగా అరుదైన ఖనిజాల తవ్వకానికి అమెరికాకు అనుమతి ఇవ్వడానికి జెలెన్‌స్కీ అంగీకరించిన సంగతి తెలిసిందే. అయితే, విషయంలో జెలెన్‌స్కీ మోసం చేసే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం అందని ట్రంప్ చెప్పారు.క్రిటికల్ మినరల్స్ మైనింగ్ విషయంలో మాట తప్పితే చాలాచాలా పెద్ద సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని జెలెన్‌స్కీని ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ఉక్రెయిన్ భద్రతకు స్పష్టమై హామీని ఇవ్వాలంటూ మిత్రదేశాలతో ఒప్పందం కుదుర్చుకోవాలన్న ఆలోచనలో జెలెన్‌స్కీ ఉన్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌కు 'నాటో'సభ్యత్వం లభించే అవకాశమే లేదని, ఆ విషయం జెలెన్‌స్కీకి కూడా తెలుసని తే ల్చిచెప్పారు. సాధ్యమైనంత త్వరగా కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని ట్రంప్ ప్రభుత్వం చెబుతుండగా పుతిన్ ప్రభుత్వం అంగీకరించడంలేదు. కనీసం 30 రోజులపాటు దాడులు ఆపేయాలని కోరినా లెక్కచేయడం లేదు. పైగా ఉక్రెయిన్‌పై వైమానిక, క్షిపణి దాడులను మరింత ఉధృతం చేస్తుండడం గమనార్హం.



# భూ కబ్జా కేసులో నలుగురి రిమాండ్

## విచారణలో విస్తుపోయే నిజాలు

ఖమ్మం రూరల్, (జనం సాక్షి) :

భూ కబ్జా కేసులో నలుగురిని ఖమ్మంరూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్‌కు చెందిన మెట్టు అరుణకు ఏదులాపురం రెవెన్యూ పరిధిలోని బైపాస్ రోడ్ పక్కన ప్లాటు ఉంది. ఆ ప్లాటును ఏదులాపురం గ్రామానికి చెందిన ఏపూరి శ్రీహరి, శివ అలియాస్ ప్రతాప్, వడ్లకుంట భుజంగరావు, ఇనుపనూరి చంద్రశేఖర్‌లు కబ్జాకు యత్నించారు. అంతేకాకుండా దౌర్జన్యంకు పాల్పడ్డారు. దీంతో వారిపై బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు విచారణ చేపట్టి 308(5), 329(3), 324(4), 296(బి), 351(2), ఆర్‌డబ్ల్యు 3(5) ఆఫ్ బీఎన్ఎస్ యాక్ట్, 2023 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నలుగురినీ రిమాండ్‌కు తరలించారు.

**విచారణలో విస్తుపోయే నిజాలు...**

మెట్టు అరుణకు ఏదులాపురం రెవెన్యూ సర్వే నెంబర్ 215లో బైపాస్ రోడ్డు పక్కనే 363 గజాల ప్లాటు ఉంది. ఈ ప్లాటుపై అక్రమార్కుల కన్ను పడింది. ఎలాగైనా ఈ ప్లాటును కొట్టేయాలనే కుట్రకు తెరలేపారు. 217లో ఏదులాపురం గ్రామానికి చెందిన ఏపూరి రాములుకి ఎకరం మూడు కుంటల భూమి ఉంది. ఈ భూమిలో 2000 సంవత్సరంలో బైపాస్ రోడ్డు కింద మూడు కుంటలు పోగా ప్రభుత్వం నుండి పరిహారం కూడా పొందాడు. మిగతా ఎకరం భూమిని అంగోతు భీముడికి అమ్మాడు. ఇక వారికి అక్కడ ఎలాంటి భూమీ లేదు. 215 సర్వే నెంబర్‌లో ఉన్న ప్లాటును కొట్టేసేందుకు 25 ఏండ్ల తర్వాత రెవెన్యూ సిబ్బందిని ఏమార్చి రోడ్డు కింద పోయి ప్రభుత్వం నుండి పరిహారం పొందిన 217లో మూడు కుంటలకు మళ్లీ పాస్ బుక్‌ను రాములు కుమారుడు ఏపూరి శ్రీహరి పొందాడు. వెంటనే కన్వర్షన్ పొంది ఆ కాగితాలను అడ్డుపెట్టుకొని 215లో ఉన్న ప్లాటును కాజేసి కుట్రకు పాల్పడ్డారు. ఈ వివాదం, పోలీసుల విచారణ నేపథ్యంలో రెవెన్యూ సిబ్బంది వచ్చి సర్వే చేసి ఆ ప్లాటు 215లోనే ఉందని 217 కాదని సర్వే రిపోర్టు ఇచ్చారు. అసలు 217లో కూడా ఏపూరి శ్రీహరికి ఎలాంటి భూమీ లేదని పోలీసులకు రిపోర్టు చేశారు. దీంతో నిందితులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. భూ కబ్జాకు పాల్పడడమే కాకుండా ఇలా పోలీసులను, రెవెన్యూ వాళ్లను పక్కదోవ పట్టించడానికి ప్రయత్నించి చివరకు అబాసుపాలయ్యారు.

# అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## కరీంనగర్ త్రీ టౌన్ , మానకొండూరు పోలీసుస్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 01 (జనంసాక్షి)



: కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని త్రీ టౌన్ , మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకుని అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలని రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల సూర్యుల కష్టం ఫలించింది



మన బొగ్గు గని కార్మికుల చెమట చుక్కలు మెరిసాయి. మంచి ఫలితాలు వచ్చాయి. మన కష్టం ఫలించింది. సిఎండి బలరాం చేయూత, ప్లానింగ్ విజయం సాధించింది. నల్ల నేల, మన సింగరేణి బొగ్గు బావుల కార్మికుల కష్టం ఫలించింది. 2024-25ఆర్థిక సంవత్సరం లో ఏడాది ఉత్పత్తి లక్ష్యం లో 96 శాతం అంటే 69.01మిలయన్ టన్నుల ఉత్పత్తి ని సింగరేణి సాధించింది. 65.27మిలియన్ టన్నులు అంటే 91 శాతం రవాణా లక్ష్యాన్ని సాధించడం జరిగింది. ఉత్పత్తి కి అంతే లెక్కన వినియోగదారులకు బొగ్గు సరఫరా కూడ చేయడం గొప్ప విషయం గా పేర్కొనవచ్చు. 2023-24 లో మూడు వేల కోట్ల రూపాయలు నికర లాభాలు సాధించడం ఆల్ టైం సింగరేణి రికార్డు కాగా, సంస్థ టర్న్ ఓవర్ 37 వేల కోట్ల రూపాయలకు చేరే పరిస్థితి వచ్చింది! 135 సంవత్సరాల సింగరేణి చరిత్ర లో 2023-24 ఆర్థిక సంవత్సరం ఒక చారిత్రకమైన రికార్డు ను నమోదు చేసిన సంవత్సరంగా లిఖించ బడింది, అంటే అతిషయోక్తి కాదు. సింగరేణి దేశంలోనే మొట్ట మొదటి ప్రభుత్వ రంగ సంస్థ గా ఉన్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లకు ప్రతీ ఏడాది ఏడు వేల కోట్లకు పైగా పన్నులు, రాయల్టీ, డివిడెంట్లు, ఇతర సెస్ లు చెల్లించడమే కాదు, బొగ్గు గనులు ఉన్న జిల్లా లకు డిఎంఎఫ్టి నిధులు వేల కోట్లలో చెల్లించడం, ఆ నిధుల తోనే అభివృద్ధి పనులు జరుగడం చూస్తున్నాము.

**రెండుసార్లు బిఐఆర్ఎఫ్ లోకి..**

1990 దశకం లో సింగరేణి రెండు సార్లు బిఐఎఫ్ఆర్ లోనికి వెళ్లి, ఖాయిలా మార్క్ నుంచి తప్పించుకుని బయట పడిన మొట్ట మొదటి సంస్థగా పేర్కొనవచ్చు!అప్పుడున్న కేంద్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుగా సింగరేణి కి వెయ్యి కోట్లకు పైగా సహాయం అందచేసింది. అప్పటి కేంద్ర మంత్రి కాకా గడ్డం వెంకటస్వామి ఇందుకోసం, కార్మిక సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు కృషి చేశారు. సంస్థ అప్పు మీద పది ఏండ్ల మారిటోరియం అనంతరం 663 కోట్ల వడ్డీని కూడ దఫాల వారిగా సింగరేణి చెల్లించింది. 1998 అనంతరం 2000-2001 లో మొదటి సారి భారీ నష్టాల నుంచి సింగరేణి లాభాల్లోకి వచ్చింది.

**కార్మికులకు వాటా బోనస్**

కార్మికులకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సింగరేణిలో సమ్మె జరుగుతున్న నేపథ్యంలో నిర్మల్ కు వచ్చారు. ఆ సభలు సీఎం సింగరేణి కార్మికులు సమ్మె విరమణ చేయాలని కోరుతూ, ఏదో యాదలాపంగా సంస్థకు నష్టం వస్తే కార్మికుల వేతనాల నుంచి కోత విధిస్తామని, లాభాలు వస్తే వాటా పంచి ఇస్తామని ప్రకటన చేశారు. ఇదే నేపథ్యంలో సింగరేణి కి లాభాలు వచ్చాయి. మొట్ట మొదటి సారి సింగరేణి లోని అప్పటి గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కేఎల్. మహేంద్ర సీఎం ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఒత్తిడి చేశారు. దీనితో సంస్థ మొదటి సారి లాభాల నుంచి 10 శాతం వాటా బోనస్ కార్మికులకు, అధికారులకు ఇచ్చారు. అదే ఇప్పటి దాకా లాభాలను బట్టి వాటా పెంచుకుంటూ,ప్రతీ ఏడు ఇస్తూ వస్తున్నారు. నిజానికి దేశంలో ఎక్కడ కూడ ప్రభుత్వ రంగ సంస్థలో, చివరికి కోల్ ఇండియా లోనూ లాభాల్లో వాటా ఇచ్చే విధానం లేదు! ఒక సింగరేణి లోనే ఉన్నది. ఎవరు అవునన్నా కాదన్నా ఈ క్రెడిట్ చంద్రబాబు నాయుడు దే అని పేర్కొనక తప్పదు. సింగరేణి కి రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎండీ గా ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాంను నియమించారు. సంస్థ మీద సీఎం సహా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నారు. బొగ్గు సరఫరా బకాయిల్లో 1200 కోట్ల దాకా సింగరేణికి ఇచ్చారు. కొత్త బొగ్గు బ్లాక్ ల కోసం సీఎండీ, డిప్యూటీ సీఎం లు ఢిల్లీ దాకా వెళ్లి వచ్చారు. ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల మీద, నిరుద్యోగుల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం కృషి చేస్తున్నారు. సింగరేణి లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు ఏర్పాటు చేసి మంచి కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యం కోసం సీఎండీ కృషి చేస్తున్నారు.



**మరో 150 ఏండ్లకు సరిపడా నిక్షేపాలు**

తవ్వి తీసిన దానికన్నా, తీయాల్సిన బొగ్గు 10 వేల మిలయన్ టన్నుల దాకా ఉన్నది. ఇంకో 150 ఏండ్లు తవ్వి తీసినా తరగని రాక్షసి బొగ్గు నిక్షేపాలు గోదావరి తీరంలో ఉన్నాయి. కొత్త బొగ్గు బ్లాక్ ల కేటాయింపు, తద్వారా బొగ్గు అవసరాలు, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచడం కోసం సీఎండీ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పుడు మంచిర్యాల జిల్లాలోని జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఆవరణలోనే మరో 800 మేఘవాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభించనున్నారు. సోలార్ ప్లాంట్ లను కూడ విస్తరించే పని, ఐరన్ ఓర్ తదితర రంగం లోనూ సింగరేణి ప్రవేశం కోసం యోచిస్తున్నది. తెలంగాణ కు కొంగు బంగారం లాంటి సింగరేణి, ఈ ప్రాంతం ప్రజల, గుండె కాయ, నిరుద్యోగుల ఊపిరి లాంటిది. సంస్థను నాలుగు కాలాల పాటు కాపాడుకోవాలి. ఉపాధికి అవకాశాలు పెంచాలి.

**సీఎండీ బలరాం మీదే ఆశలు**

సింగరేణి సాధించిన 2024- 2025 ఆర్థిక సంవత్సరవం విజయాలు ఎలాంటి ఆటంకం లేకుండా భవిష్యత్తు లోనూ సీఎండీ బలరాం లీడర్ షిప్ లో కొనసాగాలని, అందుకు బలరాం తోటి డైరెక్టర్ లు, ఏరియాల జిఎంలో, హెడ్ లు, అన్నింటికీ మించి కార్మికులు, కార్మిక సంఘాల నేతలు కలిసి ఈ ప్రాంతం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతారని ఆశిద్దాం!నూతన బొగ్గు బ్లాక్ లు వస్తే తప్ప 2030 తర్వాత సింగరేణి భవిష్యత్తు ఇబ్బంది కరంగానే ఉంటుంది. అందుకే ఇప్పటి నుంచే కొత్త బొగ్గు బ్లాక్ ల మీద శ్రద్ద వహించాలి.

**లక్ష్యం76 మిలియన్ టన్నులు**

2025-26 ఆర్థికసంవత్సరంలో సింగరేణి 76 మిలియన్ టన్నుల లక్ష్యం ను ప్రకటించింది. కొత్తగా ఒడిశా లోని నయిని బొగ్గు బ్లాక్ నుంచి , ఇక్కడ తెలంగాణ లో కొన్ని కొత్త ఓసి ల నుంచి బొగ్గు రానున్నది. అందుకు సిఎండి బలరాం కృషి చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో లాభాలు గణనీయంగా ఉండే అవకాశాలు ఉన్నాయి.



ఎండి. మునీర్
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషకులు,9951865223

# సన్నబియ్యం పంపిణీలో డీలర్లు మోసాలకు పాల్పడవద్దు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)



నిరుపేదలు సైతం సన్నబియ్యం అన్నం తినాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని రేషన్ డీలర్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం నాడు జైపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టరు పర్యటించారు. రాజీవ్ యువ వికాసం కేంద్రాల పరిశీలించారు. జైపూర్ మండల కేంద్రంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని, మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి లబ్ధిదారుడు తప్పకుండా సన్న బియ్యం తీసుకోవాలని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ ఎటువంటి మోసాలకు పాల్పడద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన చేరే విధంగా అధికారులు నాయకులు ప్రజలు అవగాహన కల్పించాలని సూచించారు. తదనంతరం మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలు త్వరితగతిన గ్రామాల వారిగా ఆన్లైన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జైపూర్, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఏపీవో బాలయ్య, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# జనావాసాల్లోకి చుక్కల దుప్పి

ఖానాపూర్ ఏప్రిల్ 01 (జనం సాక్షి)



అడవిలో సంచరించాల్సిన చుక్కల దుప్పి వేసవి తాపానికి దాహార్తిని తీర్చుకునేందుకు నియోజకవర్గ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోని జనావాసాల్లోకి వచ్చింది. పరిసరాల్లోని ప్రజలు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు పట్టుకునే క్రమంలో కోతులు ఒకేసారి దుప్పిపై దాడికి దిగడంతో దుప్పి బీభత్సం సృష్టించి జనావాసాల్లోకి పరుగులు తీయడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యారు. వెంటనే స్థానికులు స్పందించి దుప్పిని అతి కష్టం మీద అటవీ శాఖ అధికారులతో కలిసి బంధించి వారికి అప్పజెప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే ప్రథమ చికిత్స నిర్వహించి చుక్కల దుప్పిని అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టినట్లు అటవీ క్షేత్ర అధికారి కిరణ్ తెలిపారు.

# పేద ప్రజల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్దపీట



శంషాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి)

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మంగళవారం ప్రారంభించి సన్న బియ్యం రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో ఉగాది పండుగ చరిత్ర పుటలో నిలిచిపోతుందన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్, మురళి, తాజ్ బాబా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 4 నుంచి ది ఎర్త్ సెంటర్‌లో విత్తన పండుగ



హైదరబాద్ (జనంసాక్షి)

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ ఆధ్వర్యంలో భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సహకారంతో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు కడ్తాల్ మండలం, అన్మాస్పల్లి గ్రామంలోని ది ఎర్త్ సెంటర్‌లో విత్తన పండుగ పేరుతో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ సీనియర్ సలహాదారులు ఆర్. దిలీప్ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సహజ సమృద్ధి వ్యవస్థాపకులు కృష్ణ ప్రసాద్, ప్రజా విధాన నిపుణుడు ప్రొఫెసర్ దొంతి నర్సింహా రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్మా రెడ్డితో కలిసి వివరాల వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి సారిగా నిర్వహిస్తున్న ఈ విత్తన పండుగలో 50 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సేంద్రియ విత్తనాలను, వంగడాలను ప్రదర్శిస్తామని తెలిపారు.

# డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

హైదరబాద్ (జనం సాక్షి)



తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 2 నుంచి జరిగే డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఎంజీయూ చాప్టర్ అధ్యక్షుడు, నీలగిరి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని నీలగిరి డిగ్రీ అండ్ పీజీ కళాశాలల ఎదుట మంగళవారం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ నుంచి దశలవారీగా తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ ఆందోళన చేస్తున్నట్లు చెప్పారు. గత నెల 16న ఎంజీయూ వీసీకి, 23న నల్లగొండ ఆర్డీఓకు వేర్వేరుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, లేనిపక్షంలో త్వరలో జరగబోయే ప్రాక్టికల్ థియరీ పరీక్షలను బహిష్కరిస్తామని వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో రానున్న ఐదు రోజులు వర్షాలు

హైదరబాద్ (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్రంలో రాగల ఐదురోజులపాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. భూమి ఉపరితలం వేడెక్కడంతోపాటు ద్రోణి ప్రభావంవల్ల తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. అదేవిధంగా బుధవారం నుంచి రెండు రోజులపాటు ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురుస్తుందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. వర్షాల కారణంగా రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది.




## సద్దుమణిగిన వివాదం

హైదరాబాద్: ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్ల వివాదంపై హెచ్సీఎ, సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ప్రతినిధులు మంగళవారం భేటీ అయ్యారు. ఒప్పందం ప్రకారం పదిశాతం టికెట్లు ఇస్తామని ఎస్ఆర్హెచ్ స్పష్టం చేసింది. గతంలోలా అన్ని కేటగిరిల్లో పాసులు కేటాయించాలని హెచ్సీఏ కోరింది. దీనిపై ఎస్ఆర్హెచ్ సీఈవో షణ్ముగంతో ఇరు వర్గాల ప్రతినిధులు ఫోన్లో మాట్లాడారు. హెచ్సీఏకు కేటాయించే టికెట్లు యథావిధిగా కొనసాగుతాయని షణ్ముగం వెల్లడించారు. ఈ భేటీలో టికెట్లపై వివాదం సద్దుమణిగినట్లు తెలుస్తోంది.

ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ తొలి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్ చేతిలో పరాజయం పొందిన తర్వాత ఆదివారం సొంతగడ్డ ముంబై పై తొలి మ్యాచ్ ఆడిన ముంబై.. కోల్కతా నైట్రైడర్స్పై ఎనిమిది వికెట్లతో ఘన విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో పది నుంచి ఆరో స్థానానికి ఎగబాకింది.

# బిగ్‌బాష్ లీగ్‌లో ఆడనున్న కోహ్లీ




### సిడ్నీ సిక్సర్ ఫ్రాంఛైజీ అధికారిక ప్రకటన

క్రికెట్ డొమెస్టిక్ లీగ్ల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రేజ్ వేరు. ఈ లీగ్లో ఆడేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లు ఆసక్తి కనబరుస్తారు. వేలంలో తమ పేరును నమోదు చేసుకుంటారు. అయితే మన ఆటగాళ్లు మాత్రం ఇతర దేశాల డొమెస్టిక్ లీగ్ల్లో ఆడడం చాలా అరుదు. కానీ, టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బిగ్బాష్ లీగ్లో ఆడనున్నట్లు ఓ ఫ్రాంచైజీ అఫీషియల్గా పోస్ట్ షేర్ చేసింది. క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా దేశవాళీ టోర్నీ బిగ్బాష్ లీగ్లో ఆడనున్నాడు. ఈ టోర్నీలో సిడ్నీ సిక్సర్స్ జట్టుకు రెండేళ్ల పాటు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఏంటీ విరాట్ బిగ్బాష్లో ఆడుతున్నాడా.. నమ్మశక్యంగా లేదా అవును ఈ విషయాన్ని స్వయంగా సిడ్నీ సిక్సర్ ఫ్రాంచైజీనే అధికారికంగా ప్రకటించింది. తమ సోషల్ మీడియాలో 'వెల్కమ్ కింగ్ కోహ్లీ' అంటూ పోస్ట్ షేర్ చేసింది. దీంతో విరాట్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 'వెల్కమ్ విరాట్' అంటూ అక్కడి అభిమానులు సైతం కామెంట్ చేస్తున్నారు. ఇక ఐపీఎల్లోనే కాకుండా బిగ్బాష్ లీగ్లోనూ విరాట్ బ్యాటింగ్ చూడవచ్చని సంబర పడిపోతున్నారు. కానీ, ఇది నిజం కాదు. ఏప్రిల్ 1 సందర్భంగా సదరు ఫ్రాంచైజీ అభిమానులను ప్రాంక్ చేసింది. 'ఏప్రిల్ ఫూల్స్' చేసినట్లు అసలు విషయం చెప్పింది. అయితే సిడ్నీ సిక్సర్స్ మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఈ పోస్ట్ పెట్టింది. ఇది సోషల్ మీడియాలో వైరల్గా మారి ట్రెండింగ్లోకి దూసుకొచ్చింది. నెటిజన్లు, అభిమానులు విరాట్కు ఆ ఫ్రాంచైజీతో అగ్రిమెంట్ ఎప్పుడు జరిగిందోనని ఇంటర్నెట్లో తెగ వెతికేశారు. కానీ, ఈ పోస్ట్ చేసిన దాదాపు ఐదు గంటల తర్వాత ఆ ఫ్రాంచైజీయే 'ఏప్రిల్ ఫూల్స్' చేశామంటూ అసలు మేటర్ రివీల్ చేసింది.

## పవర్ ప్లేలో అశ్విన్‌తో బౌలింగ్ చేయించకండి: మాజీ క్రికెటర్

గతేడాది అంతర్జాతీయ క్రికెటుకు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్.. 4 2 ఆడుతున్నాడు. అశ్విన్ దాదాపు 12 ఏళ్ల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకున్నాడు. ఒకప్పుడు తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు చుక్కలు చూపించిన యాష్.. ఇప్పు డు పెద్దగా రాణించట్లేదు. భారీగా పరుగు లు ఇవ్వడంతోపాటు వికెట్లూ తీయడం లేదు. మూడు మ్యాచ్ ల్లో కలిపి 10 ఓవర్లు వేసిన అతను 9.90 ఎకానమీతో మూడు వికెట్లు తీశాడు. మరోవైపు, తొలి మ్యాచ్లో ముంబయి పై గెలిచిన చెన్నై.. తర్వాత రెండు మ్యాచ్లో ఓడింది. ఈ నేపథ్యంలో సీఎస్కేకు భారత మా జీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ పలు సూచనలు చేశాడు. పవర్ ప్లేలో అశ్విన్తో బౌలిం గ్ చేయించొద్దని సూచించాడు. జట్టులో కొన్ని మార్పులు చేస్తే జట్టు తిరిగి గాడిలో పడుతుందన్నాడు. 'అశ్విన్ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించొద్దు. కానీ, పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ చేయించడం ఆపండి. రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ కలిసి 7-18 ఓవర్ల మధ్య అశ్విన్ ప్రభావం చూపించగలడు. రాహుల్ త్రిపాఠిని తప్పించి అన్షుల్ కాంబోజ్కు అవకాశం ఇవ్వాలి. ఒవర్టన్ స్థానంలో డేవాన్ కాన్వేను తుది జట్టులోకి తీసుకోవాలి. శివమ్ దూబె ప్లేయింగ్ ఎలెవన్లో ఉండాలి. ఆండ్రీ సిద్ధార్థ ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడించాలి. పేసర్ ముకేశ్ చౌదరి కూడా మంచి ఆప్షన్. అతను గతంలో సీఎస్కే తరపున బాగా బౌలింగ్ చేశాడు' అని కృష్ణమాచారి శ్రీకాంత్ వివరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది. ఏప్రిల్ 5న చెపాక్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.


## 12 ఏళ్ల తర్వాత తిరిగి సొంత గూటికి




గతేడాది అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ చెన్నైకు ఆడుతున్నాడు. అశ్విన్ దాదాపు 12 ఏళ్ల తర్వాత తిరిగి సొంత గూటికి చేరుకున్నాడు. ఒకప్పుడు తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లకు చుక్కలు చూపించిన యాష్.. ఇప్పుడు పెద్దగా రాణించట్లేదు. భారీగా పరుగులు ఇవ్వడంతోపాటు వికెట్లూ తీయడం లేదు. మూడు మ్యాచ్ల్లో కలిపి 10 ఓవర్లు వేసిన అతను 9.90 ఎకానమీతో మూడు వికెట్లు తీశాడు. మరోవైపు, తొలి మ్యాచ్లో ముంబయిపై గెలిచిన చెన్నై.. తర్వాత రెండు మ్యాచ్లో ఓడింది. ఈ నేపథ్యంలో సీఎస్కేకు భారత మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ పలు సూచనలు చేశాడు. పవర్ ప్లేలో అశ్విన్తో బౌలింగ్ చేయించొద్దని సూచించాడు. జట్టులో కొన్ని మార్పులు చేస్తే జట్టు తిరిగి గాడిలో పడుతుందన్నాడు.

'అశ్విన్ను ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించొద్దు. కానీ, పవర్ ప్లేలో అతడితో బౌలింగ్ చేయించడం ఆపండి, రవీంద్ర జడేజా, నూర్ అహ్మద్ కలిసి 7-18 ఓవర్ల మధ్య అశ్విన్ ప్రభావం చూపించగలడు. రాహుల్ త్రిపాఠిని తప్పించి అన్షుల్ కాంబోజ్కు అవకాశం ఇవ్వాలి. ఒవర్టన్ స్థానంలో దేవాన్ కాన్వేను తుది జట్టులోకి తీసుకోవాలి. శివమ్ దూబె ప్లేయింగ్ ఎలెవన్లో ఉండాలి. ఆండ్రీ సిద్ధార్థ్ను ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడించాలి. పేసర్ ముకేశ్ చౌదరి కూడా మంచి ఆప్షన్. అతను గతంలో సీఎస్కే తరపున బాగా బౌలింగ్ చేశాడు' అని కృష్ణమాచారి శ్రీకాంత్ వివరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనుంది. ఏప్రిల్ 5న చెపాక్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.

## విరాట్, రోహిత్ A+లోనే
# కొనసాగే అవకాశం!






: టీమ్ఇండియా దిగ్గజాలైన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టీ20 వరల్డ్ కప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలో ప్రకటించనున్న బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో వారు A+ నుంచి A గ్రేడ్కు వస్తారని క్రీడా వర్గాలు ఊహిస్తున్నాయి. టెస్టు, వన్డే, టీ20 (120) ఈ మూడు పార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తూ రాణిస్తున్న వారికే బీసీసీఐ నుంచి ాాం కాంట్రాక్టు దక్కే అవకాశముంది. కానీ మేటి క్రికెటరైన రోహిత్, కోహ్లికి అదే గ్రేడ్ కొనసాగించి బీసీసీఐ గౌరవించనున్నట్లు తెలుస్తోంది! గతంలో దేశవాళీ క్రికెట్లో ఆడని కారణంగా శ్రేయస్ అయ్యర్ బీసీసీఐ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో సెంట్రల్ కాంట్రాక్టు జాబితా నుంచి తన స్థానం కోల్పోయాడు. ఈ సీజన్లో ముంబై తరఫున రంజీల్లో శ్రేయస్ సత్తా చాటాడు. అయిదు మ్యాచుల్లో 68.57 యావరేజ్, 90.22 స్ట్రైక్ రేట్తో 480 పరుగులు చేశాడు. అలాగే సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచుల్లో 345 పరుగులు రాబట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో అయిదు మ్యాచుల్లో 325 రన్స్ చేసి రాణించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ 243 పరుగులతో భారత జట్టు తరఫున టాప్ స్కోరర్గా నిలిచాడు. టీమ్ ఇండియా టోర్నీ సాధించ డంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో అతడికి కూడా జాబితాలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం. 'రోహిత్, విరాట్ కోహ్లి A+ గ్రేడ్లోనే కొనసాగుతారు. వారు 7 ఏడుకోట్ల రూపాయల వార్షిక ప్యాకేజీని పొందుతారు. వారు టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయినా సరే వారి గ్రేడ్ తగ్గదు. వారు టీమ్ ఇండియా కోసం ఎంతో కృషి చేశారు. ఎన్నో విజయాలందించారు. కాంట్రాక్టులో అదే గ్రేడ్ కొనసాగించి క్రికెట్ బోర్డు వారిని గౌరవించాలనుకుంటోంది. శ్రేయస్ అయ్యర్ కూడా తిరిగి సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రానున్నాడు' అని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

# ఆర్సీబీ టాప్ ప్లేస్ కొన్నాళ్లే..

### భారత మాజీ విధ్వంసక ఓపెనర్ సెహ్వాగ్

ఈ సీజన్లో మూడుసార్లు ఫైనలిస్టు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు హవా నడుస్తోంది. వంద శాతం సక్సెస్ రేట్తో విజయాలు సాధించింది. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్ ల్లోనూ గెలిచింది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రెండో మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పై అలవోక విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో టాప్ లో నిలిచింది. అయితే తాజాగా ఆర్సీబీని ట్రోల్ చేస్తూ, భారత మాజీ విధ్వంసక ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కామెంట్లు చేశాడు. ఆర్సీబీ ఒక పేద జట్టని, కొంత కాలంగా టాప్ ప్లేస్ ను ఎంజాయ్ చేస్తోందని, అది ఎంత కాలం ఉంటుందో తెలియదని, అప్పటి వరకు అస్వాదించమ న్నట్లుగా పేర్కొన్నాడు. ఐపీఎల్ ప్రారంభమైన 17 సీజన్ల నుంచి ఆర్సీబీ ఆడుతోంది. అయితే ఇప్పటవరకు ఒక్కసారి కూడా కప్పు కొట్టలేదు. మూడుసార్లు ఫైనల్ కు వెళ్లినా, డెక్కన్ ఛార్జర్స్ (ఇప్పుడు మనుగడలో లేదు), చెన్నై, సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో కప్పులేని పేద జట్టు అని సెహ్వాగ్ ట్రోల్ చేశాడు. ఇక ఐపీఎల్లో ఆడుతున్న పది జట్లలో ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ కప్పు



సాధించలేదు. ఇక 2022 నుంచి ఆడుతున్న లక్నో సూపర్ జెయింట్స్ ఖాతాలో కప్పు లేదు. ఆ జట్టు కనీసం ఫైనల్ కూడా చేరలేదు. ఈ నేపథ్యంలో ఈ నాలుగు జట్లు కప్పు లేని పేద జట్లని సెహ్వాగ్ చమత్కరించాడు. ఐపీఎల్ లోని అన్ని జట్లు చాలా రిచ్ అని, ఏడాది, ఐదారు వందల కోట్లను సంపాదిస్తాయని పేర్కొన్నాడు. మరోవైపు ఆర్సీబీని పేద జట్టు అని ట్రోల్ చేసిన సెహ్వాగ్ ను కొంతమంది ఆర్సీబీ అభిమానులు కూడా ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆడిన ఆటగాళ్లలో సెహ్వాగ్ ప్రాతినిధ్యం వహించిన జట్లు టైటిల్ గెలవలని, ఈ రకంగా చూస్తే సెహ్వాగ్ కూడా పేదోడేనని పలువురు ట్రోల్ చేస్తున్నారు. ఐపీఎల్ ఆరంభంలో సొంత నగరానికి చెందిన ఢిల్లీ డేర్ డేవిల్స్కు ఆడిన సెహ్వాగ్, ఆ తర్వాత పంజాబ్ కింగ్స్కు ఆడాడు. ఆ తర్వాత కొంతకాలనికి రిటైర్ అయ్యాడు. ఈ రెండు జట్లు కూడా ఐపీఎల్ టైటిల్ సాధించలేదని గుర్తు చేస్తున్నాడు. ఇక ఈసారి ఐపీఎల్ ఆసక్తికరంగా సాగుతోంది. లీగ్ లో ఒక పంజాబ్ మినహా మెజారిటీ జట్లు మూడేసి మ్యాచ్ లను పూర్తి చేశాయి. ఆర్సీబీ పాయింట్ల పట్టికలో నెం.1 స్థానంలో కొనసాగుతుండగా, డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ అట్టడుగున పదో స్థానంలో నిలిచింది. బుధవారం పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. ఇరుజట్లు తమ చివరి మ్యాచ్ లో గెలిచి మంచి జోరుమీదున్నాయి.





# హెచ్‌సీయూలో అర్ధరాత్రి
# ప్రకృతి విధ్వంసం
## పశుపక్షాదుల భీకర హాహాకారాలు

### విద్యార్థుల నిరసనకు సంఘీభావాన్ని ప్రకటించిన వామపక్ష నేతల అరెస్టు, బిజెపి నేతల గృహ నిర్బంధం
### అవసరమైతే ప్రాణాలు అర్పించిన హెచ్సీయూను కాపాడుకుంటాం : విద్యార్థి సంఘాల స్పష్టీకరణ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :**

*హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ... విద్యారంగంగా ఎంతయితే పేరును ఘడించిందో... ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు వ్యవహరిస్తున్న తీరు జాతీయ స్థాయిలోనే అత్యంత వివాదాస్పద సంఘటనగా అంతకుమించిన పేరును అంతర్జాతీయ స్థాయిలో మూటగట్టుకోవడం ఈ యూనివర్సిటీకే చెల్లింది. వేలాదిమంది విద్యావంతులు, మేధావులు, ఆర్థికవేత్తలు, శాస్త్ర సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నేడు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో ఓవైపు గత వైభవాన్ని కోల్పోతుండగా మరోవైపు కాంగ్రెస్ పార్టీ అంటేనే జాతీయస్థాయిలో చీదరించుకునే స్థాయికి దిగజారి పోతుందని విశ్లేషకులు ఘోషిస్తున్నారు.*

దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడలమధ్య నిర్మితమవుతుందని ఆనాడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ పటంపై ఇనుమడింపజేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వినాశనానికి పూనుకోవడం దుర్మార్గమని రాజకీయ విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.

**హెచ్సియుపై కాంగ్రెస్ ప్రభుత్వ ఉక్కుపాదం : ప్రజా సంఘాలు**

తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ధనిక ప్రాంతంగా భాసిల్లుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ భూమిపై ప్రస్తుత కాంగ్రెస్ నేతలు అభివృద్ధి మూసుకు కప్పి వాటిని దోచుకోవడానికి కంకణం కట్టుకున్నారని, ఇందుకోసం ఎంతటి అరాచకాలకైనా దిగడానికి సిద్ధంగా ఉన్నారని శేరిలింగంపల్లి నియోజక వర్గ స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తుమ్మెత్తి పోస్తున్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీ అయినందున ఎస్సీయు భూములను అమ్మి సొమ్ము చేసుకుంటామని సిగ్గు లేకుండా మాట్లాడుతున్న ప్రభుత్వ పెద్దలు... చేతనైతే గత ప్రభుత్వంలో దోపిడి దొంగలను గుర్తించి వారు దోచుకున్న సొమ్మును రాబట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగించాల్సిందిపోయి అత్యంత విలువ కలిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అప్పనంగా దోచుకోవడానికి బరితెగించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ పుట్టి ముంచడానికి రేవంత్ రెడ్డి పూనుకున్నాడని, రాష్ట్రం ఏమైపోయినా పరవాలేదు తన జేబుల నిండితే చాలని ప్రస్తుత కాంగ్రెస్ టీమును ఓ బందిపోటు ముఠాలా మార్చివేశారని వారు దుయ్యబట్టారు. అప్పట్లో భారత ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ ని విధించిన విధంగా ప్రస్తుత రేవంత్ సర్కారు హైదరాబాద్ ఎమర్జెన్సీని విధించి ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని నాశనం చేసైనా సరే 400 ఎకరాల అత్యంత విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను హస్తగతం చేసుకుంటామని సిద్ధపడి పోలీసులను బందోబస్తుగా పెట్టి ఇష్టానుసారంగా యూనివర్సిటీని నాశనం చేస్తుండడం కాంగ్రెస్ పోయే కాలానికి నిలువెత్తు నిదర్శనమని వారు చెబుతున్నారు.

**జాతీయస్థాయికి హెచ్‌సీయూ ఉద్యమం...**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆవరణలో 400 ఎకరాల భూముల స్వాధీనం పేరుతో గత మూడు రోజులుగా ప్రకృతి విధ్వంసం



జరుగుతుందని, వేల సంఖ్యలో చెట్లను, అడవి మూగ జీవాలను, నెమళ్లు, జింకలు, ఇతర పశుపక్ష్యాదులను జెసిబి లు, బుల్డోజర్ల కింద వేసి చంపేస్తున్నారని, ఇది అన్యాయమని గొంతెత్తిన ప్రతి విద్యార్థి పై దాడులకు దిగుతూ అరెస్టుల ముసుగులో ఇష్టానుసారంగా కొడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారం చూస్తుంటే ఎంతమంది అడ్డొచ్చినా తొలగించుకొని అనుకున్నది సాధిస్తాం అన్న ఉన్మాద ధోరణి కనిపిస్తుందని పలువురు విద్యార్థి సంఘ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము శాంతియుత ధోరణిలోనే నిరసనను చేపడుతుండగా పోలీసులే అత్యుత్సాహం చూపించి అనవసరమైన దాడులకు దిగుతూ విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, తాము ఈ చిల్లర ఉచ్చులో పడకుండా జాతీయస్థాయి ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని భారతదేశం నుండి కాంగ్రెస్ పార్టీ రాజకీయ భూస్థాపితాన్నే తాము కోరుకుంటున్నామని పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే జాతీయ స్థాయి పర్యావరణ వేత్తలు, సామాజికవేత్తలు, విద్యావంతులు, మేధావులు యూనివర్సిటీ ఆవరణలో తాము చేపట్టిన నిరసనకు పూర్తి సంఘీభావం ప్రకటించారని, త్వరలోనే దేశంలోని యువత, విద్యార్థి లోకం, సామాజికవేత్తలు ఉప్పెనల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి తరలి వస్తారని వారు భరోసాను వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారని, ప్రస్తుత రాహుల్ గాంధీ హెచ్సీయూలు ఎన్నో వేదికలపై మెచ్చుకోవడం జరిగిందని, తమ సెంట్రల్ యూనివర్సిటీ పరిరక్షణకు ఆయన ముందు ఉండాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘ నేతలు కోరుతున్నారు. ఇక తమ ఉద్యమం రాష్ట్ర ప్రభుత్వం పైననే అని, రేవంత్ రెడ్డి అండ్ కంపెనీని తెలంగాణ రాష్ట్రం నుండి తరిమి కొట్టి తీరుతామని యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలు స్పష్టం చేస్తున్నారు. రేవంత్ రేవంత్ రెడ్డికి భవిష్యత్ రాజకీయాలపై ఆశ ఉంటే దేశరతుగా తమకు క్షమాపణ చెప్పి హెచ్ యు దుర్మార్గాన్ని నిలిపివేయాలని, లేనిపక్షంలో పరిస్థితులు ఏ స్థాయికి వెళ్ళినా పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని వారు హెచ్చరికలు జారీ చేశారు.

## విపక్షాలపై దుందుడుకు చర్యలా..

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గత మూడు రోజులుగా రేవంత్ రెడ్డి అండ్ కంపెనీ... భూముల స్వాధీనం పేరుతో కొనసాగిస్తున్న దాష్టీకాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలో తాము ప్రశ్నించడం తప్పేమీ కాదని, అమాయకులైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను విచక్షణారహితంగా కొడుతూ, కాంగ్రెసోళ్లు, పోలీసులు కలిసి స్వాధీనం చేసుకుంటున్న భూమి పరిధిలోని మూగజీవాలను, పశుపక్ష్యాదులను, జాతీయ పక్షి అయిన నెమళ్లు, జింకలను బుల్లోజర్ల కింద వేసి తొక్కిస్తూ ధమన కాండను కొనసాగిస్తున్న తీరును అదేమని ప్రశ్నించడమే పాపమైందని, అమాయకులైన విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటించడం తప్పా అని సిపిఎం, సిపిఐ, టిడిపి, భాజపా నేతలు దుయ్యబడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గూండా గిరి చేస్తే తప్పులేదు కానీ, తాము ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘీభావం ప్రకటిస్తే వచ్చిన ఇబ్బంది ఏంటని, యూనివర్సిటీ రాకముందే ఎక్కడికక్కడ తమను నిర్బంధించి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో వైపు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే పూర్తిగా ప్రజాధరణ కోల్పోయిన కాంగ్రెస్ అహంకారంతో విర్రవీగిపోతుందని, త్వరలోనే కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు తెలంగాణ నుంచి తరిమికొడతారనే వాస్తవాన్ని వారు గుర్తుంచుకోవాలని విపక్షాల నాయకులు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు నగరంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి వివిధ స్థాయి నాయకుల ఇళ్ల వద్ద భారీ సంఖ్యలో పోలీసులు నిలబడి వారిని ఇళ్లలోంచి బయటకు రాకుండా గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను వంటగలిపే పరిణామమని శేర్లింగంపల్లి నియోజకవర్గం భాజపా నేతలు ఆరోపించారు. విద్యార్థులు, రాజకీయ విపక్షాలు తలుచుకుంటే ఏ కాంగ్రెస్ లీడర్, ఏ పోలీసు తమను అడ్డుకోగలడో ఆలోచించుకోవాలని, తమ సంస్కారాన్ని, సహనాన్ని అలుసుగా తీసుకుంటే జరిగే పరిణామాలకు కాంగ్రెస్ బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

# పంజాబ్ విక్టరీ
### లఖ్‌నవూపై సునాయాస విజయం




పంజాబ్ కింగ్స్ ఐపీఎల్లో తన హవా కొనసాగిస్తోంది. తొలి మ్యాచ్లో గుజరాత్ టైటాన్స్పై విజయం సాధించిన పంజాబ్ కింగ్స్ తాజా మ్యాచ్లో లఖ్నవూ సూపర్ జెయింట్స్పై సునాయాస విజయం సాధించింది. ప్రభ్సిమ్రన్ సింగ్ (69) మెరుపు అర్ధశతకం సాధించడంతో వార్ వన్సైడ్గా మారిపోయింది. వరుసగా రెండో మ్యాచ్లో కూడా శ్రేయస్ అయ్యర్ (52 నాటౌట్) అర్ధశతకం సాధించాడు. నేహాల్ వధేరా (43 నాటౌట్) కూడా సమయోచితంగా రాణించడంతో ఈ సీజన్లో పంజాబ్ వరుసగా రెండో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రేయస్ అయ్యర్ నమ్మకాన్ని నిలబెడుతూ పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. నికోలస్ పూరన్ (44), ఆయుష్ బదోనీ (41) చెప్పుకోదగ్గ స్కోరు సాధించారు. మార్క్రమ్ (28), అబ్దుల్ సమద్ (27) విలువైన పరుగులు చేశారు. దీంతో లఖ్నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. కెప్టెన్ రిషభ్ పంత్ (2) మరోసారి విఫలమయ్యాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్ మూడు వికెట్లు తీశాడు. ఫెర్గూసన్, మ్యాక్స్వెల్, జాన్సన్, ఛాహల్ ఒక్కో వికెట్ తీశారు.అనంతరం 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ ఆరంభంలోనే ప్రియాంశ్ ఆర్య (8) వికెట్ కోల్పోయింది. అయితే ప్రభ్సిమ్రన్ సింగ్, శ్రేయస్ అయ్యర్ అద్భుత హాఫ్ సెంచరీలతో పంజాబ్ను విజయతీరాలకు చేర్చారు. చివర్లో నేహల్ వధేరా వేగంగా ఆడాడు. దీంతో పంజాబ్ 16.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దిగ్వేశ్ సింగ్ రెండు వికెట్లు తీశాడు.

**బాటింగ్‌లో కష్టాలు:**

లక్నో జట్టు మొదటి వికెట్ కోల్పోయి ప్రారంభించినప్పటికీ, తరువాత పరిస్థితి అంత సులభంగా కనిపించలేదు. మిచెల్ మార్ష్ మొదటి ఓవర్లోనే అవుట్ కావడం, జట్టును కొంత ఇబ్బంది పెట్టింది. ఆ క్రమంలో 3 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి, లక్నో స్కోరు 20 పరుగుల వద్ద నిలిచింది. ఇక, ఐడెన్ మార్క్రమ్ 18 బంతుల్లో 28 పరుగులు చేసి ఔట్ అవ్వడంతో, మరోసారి లక్నోకు ఎదురుదెబ్బ తగిలింది. రిషబ్ పంత్ కూడా 5 బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి అవుట్ అవడం, లక్నో జట్టుకు మరో షాక్ ఇచ్చింది.

**హెల్ప్‌ఫుల్ ఇన్నింగ్స్**

అయినా నికోలస్ పూరన్ తన అద్భుత బ్యాటింగ్‌తో జట్టును నిలబెట్టాడు. 30 బంతుల్లో 44 పరుగులతో, పూరన్ ఆకట్టుకున్నప్పటికీ, నికోలస్ పూరన్ 4వ వికెట్గా ఔట్ అయ్యాడు. లక్నో స్కోరు 91/4గా నిలిచింది. ఈ క్రమంలో 15 ఓవర్లకు ముగిసే సమయానికి, లక్నో జట్టు 4 వికెట్ల నష్టంతో 116 పరుగులు చేసింది. అదే క్రమంలో లక్నోకు ఐదవ దెబ్బ తగిలింది. డేవిడ్ మిల్లర్ 19 పరుగులు చేసిన తర్వాత మార్కో జెన్సన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు.

# కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక పంపండి

- అటవీ శాఖ అధికారులకు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశం
- కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ, పర్యావరణ మంత్రిని కలిసిన తెలంగాణ ఎంపీలు
- రిపోర్ట్ వచ్చాక తగిన చర్యలు తీసుకుంటామని హామీ



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** హైదరాబాద్ కంచె గచ్చిబౌలి (హెచ్ సీయూ) భూములపై తక్షణమే నివేదికను పంపాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. కొద్దిసేపటి క్రితం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు బండి సంజయ్ కుమార్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జి.నగేశ్, రఘునందన్ రావు తదితరులు కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల పర్యావరణ, హెరిటేజ్ భూములని పేర్కొన్నారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరమని ఈ సందర్భంగా వారు భూపేంద్ర యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. అనేక రకాల ఔషధ మొక్కలు, వివిధ పక్షి జాతులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందన్నారు. ఇంతటి విలువైన భూములను రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. హెచ్ సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని ఆ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ కంచె గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక ఇవ్వాలని అటవీ, పర్యావరణ శాఖ అధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పేదల ఆత్మగౌరవం పెంచేలా సన్నబియ్యం పంపిణీ

- మోడీ ఫోటోలు పెట్టాలన్న బండి వ్యాఖ్యలకు కౌంటర్
- ఆదాయం సమకూరుస్తున్న సిఎంల ఫోటోలు చాలా పెట్టాలి
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్య



**నల్లగొండ,ఏప్రిల్1 (జనంసాక్షి) :** పేద ప్రజల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు సన్న బియ్యం పంపిణీ సాహసోపేత నిర్ణయమని తెలంగాణ మునిసిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ పథకం వల్ల పేదల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించిందని ఆయన వివరించారు. గత ప్రభుత్వాలు రేషన్ కార్డుల పంపిణీ విషయంలో పూర్తిగా విఫలమయ్యాయి. రేషన్ షాపులను నిర్వీర్యం చేయడంతోపాటు–, పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంలో విఫలమయ్యాయని వ్యాఖ్యానించారు. తెలం గాణ ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు లబ్ధి చేకూర్చే గొప్ప అడుగు అని తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేత బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో రేషన్ బస్తాలపై ఉండాలన్న బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన ఆయన, 'ఈ దేశానికి ఆదాయ వనరు రాష్ట్రాలే. రాష్ట్రాల ఆదాయమే కేంద్రానికి ఆదాయం. ఆర్థిక వ్యవస్థ రాష్ట్రాల పన్నుల మీద ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఫోటోలు పెట్టాల్సి వస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రుల ఫోటోలు చాలా చోట్ల పెట్టాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీని విజయవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన ఆహారం అందించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. సామాన్య ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతి విషయంలో అంకితభావంతో పనిచేస్తోంది. పేదల హక్కులను కాపాడేందుకు, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచేందుకు ప్రభుత్వ చర్యలు కొనసాగుతాయని మంత్రి హామీ ఇచ్చారు.

## అత్యాచారం కేసులో మతబోధకుడికి జీవితఖైదు

- దోషిగా తేల్చి శిక్ష విధించిన మొహాలీ కోర్టు



**చండీగఢ్, ఏప్రిల్1 (జనంసాక్షి) :** అత్యాచారం కేసులో పంజాబ్‌కు చెందిన ప్రముఖ మతబోధకుడు, సోషల్‌మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు పడింది. అత్యారం తరవాత తప్పించుకున్నాడని అంటున్నారు. చివరు పోలీసులకు చిక్కాడు. 2018లో ఓ యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినందుకు గానూ ఇటీవల అతడిని మొహాలీ కోర్టు దోషిగా తేల్చింది. తాజాగా శిక్ష ఖరారు చేస్తూ..బాజిందర్ సింగ్‌కు జీవితఖైదు విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ఐదుగురిని న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. అప్పట్లో ఈ కేసు సంచలనం రేపింది. బాజిందర్ సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని జిరాక్‌పుర్‌కు చెందిన ఓ మహిళ 2018లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. విదేశాలకు తీసుకెళ్తానని ఆశపెట్టి అతడు తనను ఇంటికి ఆహ్వానించాడని బాధితురాలు తెలిపింది. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడి.. ఆ దృశ్యాలను రికార్డ్ చేశాడని ఆరోపించింది. అతడి డిమాండ్లకు అంగీకరించకపోతే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తానని బెదిరించినట్లు తెలిపింది. ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇటీవల దిల్లీ ఎయిర్‌పోర్టులో అతడిని అరెస్టు చేశారు. అనంతరం విచారణ జరిపిన కోర్టు.. అతడిని దోషిగా తేల్చి జీవితఖైదు విధించింది. హరియాణాకు చెందిన బాజిందర్ సింగ్ 2012లో మతబోధకుడిగా మారాడు. జలంధర్, మొహాలిలలో ప్రార్థనా మందిరాలు ఏర్పాటు చేశాడు. అనతికాలంలోనే పాపులర్ అయిన సింగ్‌కు సోషల్ మీడియాలోనూ లక్షలాది ఫాలోవర్లు ఏర్పడ్డారు. అయితే, ఇతడిపై గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమార్తెకు నయం చేస్తానని డబ్బులు తీసుకున్నట్లు దిల్లీకి చెందిన దంపతులు 2022లో కేసు పెట్టారు. 2023లో సింగ్‌పై ఆదాయపు పన్ను సోదాలు కూడా చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో కపుర్తలాకు చెందిన మరో యువతి అతడిపై లైంగిక వేధింపుల ఆరోపణలు చేస్తూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో అతడిపై పలు కేసులు నమోదయ్యాయి. మొత్తానికి పోలీసులు అరెస్ట్ చేసి, కేసులు రుజువు చేయడంతో జీవితఖైదు పడింది.

## ఢిల్లీ ఝుండేవాలన్ ప్రాంతంలో అగ్నిప్రమాదం



**న్యూఢిల్లీ, ఏప్రిల్1 (జనంసాక్షి) :** ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నగరంలోని ఝుండేవాలన్ ప్రాంతంలో ఉన్న అనార్కలి భవనంలో మంగళవారం ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. 15 అగ్నిమాపక యంత్రాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. అపార్ట్ మెంట్ బ్లాక్ 3లోని అనార్కలి కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం 2.35 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం జరిగినట్లు– తమకు సమాచారం అందిందని అగ్నిమాపక అధికారి ఒకరు తెలిపారు. మంటలు సమీపంలోని డిడిఎ షాపింగ్ కాంప్లెక్స్‌కు వ్యాపించాయని డిసిపి ఎం హర్ష వర్ధన్ తెలిపారు. మంటలు భారీగా ఎగిసి పడటంతో సమీపంలో పార్క్ చేసిన పలు కార్లు దగ్ధమయ్యాయని, మంటలు సమీపంలోని బ్యాంకుకు కూడా వ్యాపించాయని పోలీసులు తెలిపారు. అయితే, ఎటు–వంటి ప్రాణనష్టం జరగలేదని ఆయన అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

## వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు



**విజయవాడ, ఏప్రిల్1 (జనంసాక్షి) :** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు– ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,

## నా మీద ఎలాంటి ఆంక్షలు లేవు

- కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై మరోసారి కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విరుచుకుపడ్డారు. పార్టీలో దశాబ్దాల తరబడి పని చేస్తున్న వారిని కాదని, నిన్న గాక మొన్న వేరే పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఆయన మండిపడ్డారు. ఇకపై ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీ మారిన వారితోనే ప్రచారం చేయించుకోవాలని, వారే నియోజకవర్గ బరువు బాధ్యతలు మోయాలని ఎద్దేవా చేశారు. తాను ఎవ్వరికీ తలొగ్గను అని, తనపై ఎలాంటి ఆంక్షలు లేవని స్పష్టం చేశారు. తాను పార్టీ కోసం ఎంతో త్యాగం చేశానని, ఎంతో కష్టపడ్డాను అని.. సొంత కష్టంపై ఇంతదాకా వచ్చిన వాడిని అన్నారు. అలాంటి తాను ఎన్నటికీ ఇంకొకరికి భయ పడేది లేదని తేల్చి చెప్పారు. ఏది తప్పో ఒప్పో బహిరం గంగా చెప్పే హక్కు తనకు ఉందని, తన భావాలను వ్యక్తీకరించే స్వేచ్ఛ ఎప్పటికీ ఉంటుం దని, తన గొంతు నొక్కేయాలని చూడటం ఎవ్వరితరం కాదన్నారు. కాగా బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీవన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నో దశాబ్దాలుగా నియోజక వర్గాన్ని కాపాడుతుంటే.. వేరే పార్టీ నుంచి వచ్చిన వారికి ఆ బాధ్య తలు అప్పగించాలని చూడటం పట్ల ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పలుమార్లు బహిరంగానే రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపండి

- రాజాసింగ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలపాలని రాజాసింగ్ విజ్ఞప్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీశ్ కుమార్ లకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు ద్వారా దేవాలయ భూములు, రైతుల భూములు, పేదల భూములు అన్యాక్రహణం అవుతున్నాయంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లు దీనికి అడ్డుకట్ట వేయగలదని రాజాసింగ్ అభిప్రాయపడ్డారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న ఈ నిర్ణయం దేశ ప్రయోజనాలను కాపాడుతుందని రాజాసింగ్ అన్నారు. గతంలో వక్ఫ్ బోర్డు నోటీసుల ద్వారా అనేక భూములు కబ్జా చేసిన ఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. వక్ఫ్ బోర్డు చట్టంపై సమగ్ర పరిశీలన చేయాలని దీనిని పునః సమీక్షించి అన్యాయాలను అరికట్టాలని కోరారు.ఇక మరోవైపు శ్రీరామ నవమి శోభాయాత్ర అంశంపై కూడా రాజాసింగ్ స్పందించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాస్తూ, ఏప్రిల్ 6న నిర్వహించనున్న శోభాయాత్రకు పూర్తిస్థాయిలో అనుమతి ఇవ్వాలని కోరారు.2010 నుంచి తాను శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు లేఖలో వివరించారు. 15 ఏళ్లుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. లక్షలాది భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొనే ఈ యాత్ర కు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం సహకరించాలన్నారు.ఈ యాత్ర ఆకాశ్‌పురి హనుమాన్ దేవాలయం నుంచి సుల్తాన్ బజార్ వరకు కొనసాగుతుందని వివరించారు. భక్తులు క్రమశిక్షణతో పాల్గొంటారని స్పష్టం చేశారు. అందువల్ల ఏ అవరోధాలు లేకుండా అనుమతి మంజూరు చేయాలని సీఎంకు రాసిన లేఖలో రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు.

## ఊర్కొండపేట గ్యాంగ్ రేప్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం

- మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ



**హైదరాబాద్, ఏప్రిల్ 1 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఊర్కొండపేట కు దైవదర్శనం కోసం వచ్చిన మహిళను మూడు గంటలపాటు హింసించి, సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో అత్యాచార ఘటనాస్థలిని మల్టీజోన్–2 ఐజీ సత్యనారాయణ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కేసుకు సంబంధించిన పలు విషయాలను వెల్లడించారు. మహిళను మూడు గంటలపాటు హింసించి సామూహిక అత్యాచారానికి పాల్పడటం అమానుషమని ఐజీ అన్నారు. ఈ కేసులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. మహిళ ఒంటరిగా రావడాన్ని నిందితులు అదునుగా తీసుకున్నారని, వారికి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని ఐజీ అన్నారు. అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణ జరిపిస్తామని ఐజీ చెప్పారు. నిందితులపై గతంలో కూడా బెదిరించి దోపిడీలకు పాల్పడినట్లు కేసులున్నాయని తెలిపారు. పార్కులకు వచ్చే మైనర్లను బెదిరించి డబ్బులు లాక్కునేవారని దర్యాప్తులో తెలిసిందని అన్నారు. ఎవరెవరి వద్ద నుంచి నిందితులు డబ్బులు లాక్కున్నారనే వివరాలను కూడా సేకరిస్తామని చెప్పారు. జాతరలు జరిగే ఆలయాల వద్ద గస్తీ పెంచుతామని ఐజీ తెలిపారు.

## 25 ఎకరాలు వారికి కట్టబెట్టినప్పుడు గుర్తులేదా?

- కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫైర్



**హైదరాబాద్, ఏప్రిల్ (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని మై హెూం విహంగ వద్ద విద్యార్థి నాయకులతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీపై బీఆర్ఎస్, బీజేపీ నేతలు లేని ప్రేమ ఉన్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి(%+ఝఎ్పఅఎశీఝశ్రీఱ%)లోని సర్వే 25లో 2004 లో 534 ఎకరాలు ప్రభుత్వానికి ఇస్తున్నట్టు %ఎజఖ% రిజిస్ట్రార్ సంతకం చేశారని గుర్తుచేశారు. ఇందుకు బదులుగా ప్రభుత్వం తిరిగి 397 ఎకరాలు ఇస్తున్నట్లు సంతకం చేసిందని అన్నారు. 534 ఎకరాల్లో 400 ఎకరాలు %×వీ+% భారత్‌కు, 120 ఎకరాలు ఉద్యోగ సంఘాలకు కేటాయించారని అన్నారు. %×వీ+% భారత్ ఒప్పందం ప్రకారం వ్యవహరించలేదు.. దీంతో ఆ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళకుండా ప్రభుత్వం న్యాయ పోరాటం చేసింది. 400 ఎకరాలు ప్రభుత్వ భూమిగా కోర్టుల్లో కోట్లాది ప్రభుత్వం సాధించిందని అన్నారు.

ఈ భూములు ప్రైవేట్ వ్యక్తులకు చెందాలని కొందరు భావించారు.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మై హెూం విహంగకు 25 ఎకరాలు కట్టబెట్టారు.. ఇక్కడ పెద్ద భవనాలు నిర్మించారు.. రెండు భవనాలకే వంద ఫీట్ల రోడ్డు వేశారు.. ఉద్యోగ సంఘాలకు కేటాయించిన భూమిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తప్పుడు పేర్లతో 20 ఎకరాలు ఆక్రమించే ప్రయత్నం చేశారని బల్మూరి వెంకట్ ఆరోపించారు. ఆ 20 ఎకరాలు తిరిగి ప్రభుత్వం లాక్కుంటుందనే భయంతోనే శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై బురదజల్లేలా మాట్లాడుతన్నారని అన్నారు. పర్యావరణం దెబ్బతింటుందని.. మై హెూం విహంగాకు 25 ఎకరాలు ఇచ్చినప్పుడు కేటీఆర్‌కు కనిపించలేదా? ప్రశ్నించారు. లోపాయికారీ ఒప్పందాలు లేకపోతే మై హెూం నిర్మాణం చేస్తున్నప్పుడు ఎందుకు స్పందించలేదని అడిగారు. వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రభుత్వ భూమిని మై హెూంకు కట్టబెట్టారని అన్నారు.

## హెచ్‌సీయూ 400 ఎకరాలు ప్రభుత్వ భూమే

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ (జనంసాక్షి) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గచ్చిబౌలి భూముల వేలంపై విద్యార్థులు, ప్రభుత్వం మధ్య వార్ నడుస్తోంది. నగరానికి ఆక్సిజన్ అందించే 400 ఎకరాలు యూనివర్సిటీ భూములను వేలం వేయవద్దని.. ఆ భూమిలో వేలాది పక్షులతో పాటు, జింకలు, నెమల్లు ఉన్నాయని యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. వీరికి తోడుగా.. బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు ప్రతిపక్షపార్టీలు అన్ని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరెకిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించారు. హెచ్‌సీయూ వద్ద ఉన్న 400 ఎకరాలు ప్రభుత్వ భూమేనని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఐఎంజీ సంస్థకు కేటాయించారని గుర్తు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో పోరాడి ప్రభుత్వ భూమిని తిరిగి దక్కించుకున్నామని, 19 ఏళ్లుగా కోర్టు వివాదాలు ఉండటంతో అక్కడ చెట్లు పెరిగాయని, అలాంటి వాటిని.. అటవీ భూమిగా చిత్రీకరిస్తూ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అలాగే ఈ వ్యవహారంలో దూరి.. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నాయని విమర్శించారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ నిర్ణయంతో తెలంగాణలో ఉన్న అన్ని యూనివర్సిటీల విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తే.. సేవ్ హెచ్ సీయూ నినాదంతో సోషల్ మీడియాలో వార్ ప్రకటించారు. దీంతో అప్రమత్తమైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. కీలక మంత్రులతో కమాండ్ కంట్రోల్ ఆఫీసులో హెచ్‌సీయూ భూముల వేలంపై చర్చిస్తున్నారు. ఇదిలా ఉండగానే కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కోరుతూ.. వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని పటిషనర్ తరపు న్యాయవాది కోరగా.. రేపు విచారిస్తామని ధర్మాసనం పేర్కొందని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370